# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

27.8.2025 బుధవారం Wednesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 77 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



వినాయక చవితి శుభాకాంక్షలు



పాఠకులు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు వినాయక చవితి శుభాకాంక్షలు. పండుగ సందర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు. గురువారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం శుక్రవారం.

- చీఫ్ ఎడిటర్




# భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు

సవాళ్లకు సిద్ధంగా ఉన్నామన్న ఆర్‌బీఐ

## నేటి నుంచే అమల్లోకి రానున్న ట్రంప్ ఆదేశాలు

అమెరికాలోని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం భారతదేశం నుండి దిగుమతి చేసుకునే అనేక వస్తువులపై 50 శాతం కొత్త సుంకం విధిస్తూ అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ టారిఫ్ ఆగస్టు 27, 2025 అర్ధ రాత్రి 12:01 నుండి అమల్లోకి రానుందని యుఎస్ అధికారిక నోటీసు విడుదల చేసింది. కాగా రష్యా నుండి చమురు కొనుగోలు చేయడం ద్వారా భారత్ ఉక్రెయిన్ యుద్ధంలో మాస్కోకు పరోక్షంగా ఆర్థిక సహాయం అందిస్తున్నదని అమెరికా ఆరోపణలు గుప్పిస్తున్న సంగతి విదితమే. 2



# స్థానిక ఎన్నికలకు కసరత్తు

28లోపు ముసాయిదా జాబితా ప్రకటన

వచ్చే నెల 2న ఓటర్ల తుది జాబితా విడుదల

పోలింగ్ కేంద్రాలు, నిర్వహణపై ఆదేశాలు



**హైదరాబాద్, ఆగస్ట్ 26:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల

మిగతా 2 లో

# బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర

సీఎం రేవంత్, డిప్యూటీ భట్టి, మంత్రులు హాజరు



బీహార్‌లో ఓటర్ అధికార యాత్ర తిరిగి ప్రారంభమైంది. మంగళవారం బీహార్‌లోని సుపాల్‌లో సాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కలసి ప్రియాంకగాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు ఈ యాత్రలో పాల్గొన్నారు. 2

# అత్యాచార నిందితుడికి 51ఏళ్ల జైలు



- నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు
- బాధితురాలికి 7 లక్షల పరిహారానికి ఆదేశం
- బలమైన సాక్ష్యాధారాలు దాఖలు చేసిన పోలీసులు

2

# 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు



- కాళేశ్వరం కమిషన్‌పై చర్చించే అవకాశం
- 29వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- స్థానిక ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం

2

# గవర్నర్లకు విచక్షణాధికారం



ఆర్థిక బిల్లులును కూడా అడ్డుకోవచ్చు

ఇది సమస్యాత్మ అంశమని సుప్రీం అభిప్రాయం

గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ అంశం కొంత సమస్యాత్మక మనేనని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. 2

# నన్ను ఫుట్ బాల్ ఆడుకుంటున్నారు

బీజేపీ సంస్థాగత కార్యదర్శికి ఫుట్‌బాల్ ఇచ్చి ఎంపీ కొండా నిరసన 2



బీజేపీ ఆఫీసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి చంద్రశేఖర్ తివారికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఫుట్ బాల్ ను గిఫ్ట్ గా పంపి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. పార్టీలో తనను ఫుట్ బాల్ ఆడు కుంటున్నారని ఆవేదనన వ్యక్తం చేశారు.

# తిరుమల పవిత్రతలో రాజీలేదు



భూమన తీరుపై మండిపడ్డ టిటిడి ఛైర్మన్

తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నా మని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ముంతాజ్ హోటల్ వ్యవహారంపై ఆయన మాట్లాడారు. 3

# వర్షాలు.. విషాదాలు..

- క్లౌడ్‌బరస్ట్‌తో కశ్మీర్‌లో నలుగురు మృతి
- ఛత్తీస్‌గఢ్‌లో వరదల్లో కొట్టుకపోయిన నలుగురు
- కొండచరియలు విరిగిఐదుగురు దుర్మరణం

వివరాలు లోపలి పేజీల్లో

# మాది దేవుళ్ల పార్టీ

కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల



- ఇచ్చిన హామీలు నిలుపుకోలేక నానా తంటాలు
- ఓట్ చోరీ అంటూ ప్రజలను అవమానిస్తున్న కాంగ్రెస్
- ఓట్ చోరీ జరిగితే బిజెపి 16 సీట్లు గెలిచేది
- టీపీసీసీ చీఫ్ వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటర్

3



2

# వైష్ణోదేవి యాత్ర నిలిపివేత

కొండచరియలు విరిగి ఐదుగురు దుర్మరణం

వైష్ణోదేవి ఆలయానికి వెళ్లే మార్గంలో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా.. 14 మంది తీవ్రంగా గాయపడ్డారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# స్థానిక ఎన్నికలకు ఈసీ కసరత్తు

మొదటి పేజీ తరువాయి




వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణకు ఆదేశించింది. ఇదిలావుంటే తెలంగాణ కేబినెట్ సమావేశం ఆగస్టు 29న మధ్యాహ్నం 3:30గంటలకు జరగనుంది. సెక్రటేరియట్‌లో సీఎం రేవంత్ అధ్యక్షతన ఈ భేటీ జరగనుంది. బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీ సమావేశాల తేదీ ఖరారు, సర్పంచ్ ఎన్నికలు, కాళేశ్వరం నివేదికపై ప్రధానంగా ఈ భేటీ-లో చర్చించనున్నారు. ముఖ్యంగా అందరు ఎదురు చూస్తోన్న పంచాయతీ ఎన్నికల నిర్వాహణపై ఈ కేబినెట్ భేటీలో క్లారిటీ రానుంది. సెప్టెంబర్ 30 లోపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు, పంచాయతీ రాజ్ చట్ట సవరణ ఆర్డినెన్స్ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండటంతో రిజర్వేషన్లపై ఇప్పటికే న్యాయ నిపుణుల సలహా తీసుకుంది సబ్ కమిటీ. ఆగస్టు 28 లోపు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనుంది. సబ్ కమిటీ-ఇచ్చే నివేదికపై కేబినెట్ లో చర్చించి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనుంది.

# 30 నుంచి అసెంబ్లీ సమావేశాలు

## కాళేశ్వరం కమిషన్‌పై చర్చించే అవకాశం



**హైదరాబాద్, ఆగస్ట్ 26 :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అంతకు ముందు రోజు అంటే 29వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే బిసి రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై మరోమారు చర్చించే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాల్లో కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు-తెలుస్తోంది. ఈ సమావేశాల్లోనే సభ్యులందరికీ కమిషన్ రిపోర్ట్‌ను ప్రభుత్వం అందించనుంది. కాగా, అసెంబ్లీ సమావేశాలు 5 రోజుల పాటు- నిర్వహించే అవకాశం ఉన్నట్లు-తెలుస్తోంది. అయితే దీనిపై అధికార ప్రకటన వెలువడాల్సి ఉంది.

# అత్యాచార నిందితుడికి 51 ఏళ్ల జైలుశిక్ష

## పోక్సో కేసులో నల్లగొండ కోర్టు సంచలన తీర్పు

**నల్గొండ, ఆగస్ట్ 26:** బాలికపై అత్యాచారం కేసులో నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి 51 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి రోజారమణి తీర్పు వెలువరించారు. బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై 2021లో తిప్పర్తి పీఎస్‌లో మహ్మద్ ఖయ్యూమ్ అనే వ్యక్తిపై పోక్సో కేసు నమోదైంది. 2022 నుంచి జిల్లా కోర్టులో వాదనలు కొనసాగగా.. తాజాగా తీర్పు వెల్లడైంది. అంతేకాదు.. 85 వేలు జరిమానా విధిస్తూ బాధితురాలికి 7 లక్షల పరిహారం అందించాలని నల్గొండ జిల్లా కోర్టు ఆదేశించింది. నల్గొండ జిల్లా తిప్పర్తి మండలానికి చెందిన బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడు ఖయ్యూంకి ఈ కఠిన కారాగార శిక్షను కోర్టు విధించింది. తిప్పర్తి గ్రామం, మండలానికి చెందిన నిందితుడు ఖయ్యూంను ఎస్సీ ఎస్టీ కోర్ట్ జడ్జి రోజా రమణి దోషిగా తేల్చారు. నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో బలమైన సాక్ష్యాధారాలను తిప్పర్తి ఎస్ఐ శంకర్ దాఖలు చేశారు. జడ్జి రోజా రమణి ఈ తరహా తీర్పును వెలువరించడం ఈ నెలలో ఇది రెండోసారి. బాలికను అత్యాచారం చంపేసిన వ్యక్తికి నల్గొండ పోక్సో కోర్టు ఉరి శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 2013లో ఈ ఘటన జరిగింది. నల్గొండ హైదర్ఖాన్ గూడలోని ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న 11 ఏండ్ల బాలికపై మాన్యం చెల్కకు చెందిన మహ్మద్ ముక్రం అత్యాచారం చేశాడు. రేప్ చేసిన విషయం ఎక్కడ బయటపడుతుందో అన్న భయంతో బాలిక మెడకు చున్నీ బిగించి హత్య చేశాడు. తర్వాత డెడ్ బాడీని డ్రైనేజీలో పడేశాడు. ఈ ఘటన 2013, ఏప్రిల్ 28న జరిగింది. బాలిక కనిపించకపోవడంతో పేరెంట్స్ నల్గొండ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశాక విచారించిన పోలీసులు.. 2015లో చార్జిషీట్ దాఖలు చేశారు. పదేండ్ల పాటు సుదీర్ఘ వాదనలు, వాయిదాలు కొనసాగాయి. నిందితుడు ముక్రంను పోక్సో కోర్టు దోషిగా తేల్చింది. దీంతో నిందితుడు ముక్రంకు ఉరిశిక్ష విధిస్తూ పోక్సో కోర్టు ఇన్‌చార్జి జడ్జి జస్టిస్ రోజా రమణి తీర్పు వెలువరించారు. దీంతో పాటు రూ.1.10 లక్షల జరిమానా విధించారు. బాలిక ఫ్యామిలీకి 10 లక్షలు పరిహారం అందించాలని తీర్పులో పేర్కొన్నారు.

# గవర్నర్లకు విచక్షణాధికారం

## ఆర్థిక బిల్లులును కూడా అడ్డుకోవచ్చు

## ఇది సమస్యాత్మ అంశమని సుప్రీం అభిప్రాయం

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 26:** గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ అంశం కొంత సమస్యాత్మకమనేనని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీం ధర్మాసనం అభిప్రాయంతో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఏకీభవించారు. బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. బిల్లులను 3 నెలల గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించాలంటూ గతంలో జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై దుమారం రేగింది. దీంతో రాష్ట్రపతి దౌపది ముర్ము 12 సందేహాలను లేవనెత్తారు. రాజ్యాంగంలో లేని అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఇవ్వగలదని అపెక్స్ కోర్టుకు 12 ప్రశ్నలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సీజెఐ బీఆర్ గవాయ్, న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్‌నాథ్, పీఎస్ నరసింహా, ఏఎస్ చందూర్‌కర్‌తో కూడిన రాజ్యాంగ ధర్మసనం మంగళవారం నాడు విచారణ జరుపుతోంది.

# నన్ను ఫుట్ బాల్ ఆడుకుంటున్నారు

## బీజేపీ సంస్థాగత కార్యదర్శికి ఫుట్‌బాల్ ఇచ్చి ఎంపీ కొండా నిరసన



**హైదరాబాద్, ఆగస్ట్ 26:** తెలంగాణలో బీజేపీ వ్యవహారంపై ఆ పార్టీ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. తనను ఫుట్ బాల్ లా ఆడుకుంటున్నారని నిరసన తెలిపారు. ఇందుకు అనుగుణంగా బీజేపీ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీకి కానుకగా ఫుట్‌బాల్ ఇచ్చి నిరసన తెలిపారు. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో పార్టీ వ్యవహారంపై విశ్వేశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో తనను ఫుట్‌బాల్ ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రశేఖర్ తివారీని కలిస్తే.. రామచందర్ రావును కలవమంటున్నారు. రామచందర్‌రావును కలిస్తే.. అభయ్ పాటిల్‌ను కలవమంటున్నారు. ఒకరిని కలిస్తే మరొకరి పేరు చెబుతున్నారని మండిపడ్డారు. జిల్లా అధ్యక్షుల తీరు, పార్టీ కార్యక్రమాల్లో సమన్వయ లోపంపై తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.

# బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర

## సీఎం రేవంత్, డిప్యూటీ భట్టి, మంత్రులు హాజరు



**పాట్నా, ఆగస్ట్ 26:** బీహార్‌లో ఓటర్ అధికార యాత్ర తిరిగి ప్రారంభమైంది. మంగళవారం బీహార్‌లోని సుపాల్‌లో సాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కలసి ప్రియాంకగాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఆర్జేడీనేత తేజస్వి యాదవ్, ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులతో పాటు నేతలంతా కారు పైకప్పుపై కూర్చుని ప్రజలకు అభివాదం చేశారు. ఒకరోజు విరామం తీసుకున్న వోట్ అధికార్ యాత్ర మంగళవారం తిరిగి ప్రారంభమైంది. ఆదివారం అరారియాలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీమాట్లాడుతూ.. బీహార్‌లోని అన్ని భారత కూటమి నియోజకవర్గాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఐక్యంగా పనిచేస్తున్నాయన్నారు. మంచి ఫలితాలుంటాయని చెప్పారు. ప్రతిపక్ష కూటమిలోని అన్ని నియోజకవర్గాలు ఐక్యంగా పనిచేస్తున్నాయి. మేం సైద్ధాంతికంగా,రాజకీయంగా కలుపుకుపోతున్నామన్నారు. పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ పోతున్నామన్నారు. బీహార్ ఎన్నికల సందర్భంగా ఇండియా కూటమి త్వరలో మేనిఫెస్టోను విడుదల చేస్తుందని రాహుల్ అన్నారు.

# వైష్ణోదేవి యాత్ర నిలిపివేత

## కొండచరియలు విరిగి ఐదుగురు దుర్మరణం

**జమ్మూ, ఆగస్ట్ 26:** భారీ వర్షాలు మాతా వైష్ణోదేవి యాత్రకు ఆటంకంగా నిలిచాయి. సోమవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో వైష్ణోదేవి యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. తొలుత తీవ్రమైన వర్షపాతం కారణంగా హిమకోటి మార్గాన్ని మూసివేశారని, వాతావరణ పరిస్థితిలో మార్పులేకపోవడంతో కొద్ది గంటల సేపు యాత్రను సస్పెండ్ చేయాలని శ్రీమాతా వైష్ణోదేవి ఆలయ బోర్డు నిర్ణయించిందని అధికారులు తెలిపారు. జమ్ముకశ్మీర్ రాష్ట్రంపై వరుణుడు ప్రతాపం చూపిస్తున్నాడు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తీవ్రంగా కష్టాలు పడుతున్నారు. మంగళవారం కురిసిన వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడు తున్నాయి. ప్రసిద్ధ వైష్ణోదేవి ఆలయానికి వెళ్లే మార్గంలోనూ కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా.. 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. వైష్ణోదేవి ఆలయానికి వెళ్లే మార్గాన్ని మూసివేశారు. ఘటనస్థలిలో అధికారులు సహాయకచర్యలు చేపట్టారు. ఘటనలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



# జగన్ అక్రమాస్తుల కేసులో వాన్‌పిక్‌కు చుక్కెదురు

## ఛార్జిషీటులో పేరును తొలగించాలన్న పిటిషన్ కొట్టివేత

**హైదరాబాద్,ఆగస్ట్26(ఆర్ఎన్ఎ):** జగన్ అక్రమాస్తుల కేసులో సీబీఐ ఛార్జ్‌షీట్ నుంచి తమ సంస్థ పేరును తొలగించాలంటూ వాన్‌పిక్ దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. గతంలో వాన్‌పిక్ పేరును సీబీఐ తన ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. ప్రస్తుతం ఈ కేసు నాంపల్లి సీబీఐ కోర్టులో విచారణలో ఉంది. అయితే, 2022 జులైలో వాన్‌పిక్ ప్రాజెక్ట్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. తమ వాదనలను పరిగణనలోకి తీసుకోకుండా వాన్‌పిక్ ప్రాజెక్ట్ పిటిషన్‌ను అనుమతించారని వాదించింది. సీబీఐ వాదనలను పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం మరోసారి పిటిషన్‌ను విచారించాలని హైకోర్టును ఆదేశించింది. ఈ నేపథ్యంలో మరోసారి వాన్‌పిక్ ప్రాజెక్టుపై వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. పిటిషన్‌ను కొట్టివేసింది.

# బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం



**హైదరాబాద్, ఆగస్ట్ 26:** ఉపరితల ఆవర్తన ప్రభావంతో వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉపరితల ఆవర్తనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి ఉత్తర ఒడిశా దాని సమీపంలోని చత్తీస్‌గఢ్‌ల మీదుగా కదిలే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే రెండు రోజుల్లో అల్పపీడనం మరింత బలపడే అవకాశం ఉందని వివరించింది. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు కురువనున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, విశాఖ, అల్లూరి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురువనున్నాయి. కాకినాడ, పోలవరం, ఏలూరులో భారీ వర్షాలు, ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

# భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు

## నేటి నుంచే అమల్లోకిరానున్న ట్రంప్ ఆదేశాలు

## సవాళ్లకు సిద్ధంగా ఉన్నామన్న ఆర్‌బిఐ



**వాషింగ్టన్, ఆగస్ట్ 26:** భారతీయ ఎగుమతులపై 50 శాతం సుంకాలు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ సర్కార్.. రష్యా చమురు కొనుగోళ్లను సాకుగా చూపి భారత్‌పై మరో 25 శాతం టారీఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 6న ఈ ఎగ్జిటీవ్ ఆర్డర్‌పై 14329పై సంతకం చేసిన ట్రంప్..ఈ నెల 27 నుంచి 50 శాతం టారీఫ్‌లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. దీంతో తాజాగా 25 అదనపు సుంకాలపై అమెరికా అధికారికంగా బహిరంగ నోటీసులు జారీ చేసింది. భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై కొత్త సుంకాలు ఆగస్టు 27 తెల్లవారుజాము 12.01 గంటల నుంచే అమల్లోకి వస్తాయని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ద్వారా హోమ్‌లాండ్ ఆఫ్ సెక్యూరిటీ విడుదల చేసిన నోటీసుల్లో పేర్కొంది. ఇదిలావుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన అధిక సుంకాల్లో మొత్తం ఎగుమతిదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతుంటే.. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాత్రం టారిఫ్‌ల ప్రభావంపై మాట్లాడారు. యుఎస్ విధించిన 50 శాతం టారిఫ్‌లు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. యుఎస్ టారిఫ్‌లు దేశీయ ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తే ఆర్‌బిఐ తగిన విధాన చర్యలతో స్పందిస్తుందన్నారు. మేము బ్యాంకింగ్ రంగానికి తగినంత నగదు లభ్యతను అందించాము. ముఖ్యంగా ఎక్కువగా ప్రభావితమైన రంగాలకు మద్దతును ఇవ్వడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము. ఆర్‌బిఐ ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తూనే మరోవైపు ఆర్థిక వృద్ధిపై దృష్టి కోల్పోలేదని మల్హోత్ర అన్నారు.భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని మల్హోత్ర ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ వద్ద ఇప్పటికే 695 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు ఉన్నాయని.. ఇవి 11 నెలల విదేశీ వాణిజ్యానికి సరిపోతాయన్నారు. సుంకాల మొత్తం ప్రభావం తక్కువగా ఉంటు-ందని మల్హోత్ర తెలిపారు. అయితే.. రత్నాలు, ఆభరణాలు, -టె-క్స్-టైల్స్, దుస్తులు, ఎంఎస్ఎంఇ రంగాలపై కొంత ప్రభావం ఉండవచ్చన్నారు. ప్రభుత్వం ఉచిత వాణిజ్య ఒప్పందాలపై కూడా దృష్టి సారిస్తోందన్నారు. వృద్ధికి తమ వంతుగా ఇప్పటికే రెపోరేటు-ను 100 బేసిస్ పాయింట్లు- తగ్గించిందని గుర్తు చేశారు. అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న అంశాలను అధిగమించేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. బ్యాంక్ రుణాలను విస్తరించేందుకు అవసరమైన చర్యలను తాము పరిశీలిస్తున్నామన్నారు. పెట్టుబడుల సైకిల్‌ను సృష్టించేందుకు వీలుగా కార్పొరేట్‌లు, బ్యాంక్‌లు ఓ తాటిపైకి వచ్చి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే దేశాభివృద్ధి ముందు కెళ్తుందని మల్హోత్ర అన్నారు. ధరల స్థిరీకరణ, ఆర్థికవృద్దే లక్ష్యంగా ద్రవ్య పరపతి విధానం కొనసాగుతుం దన్నారు. స్థూలంగా భారత ఆర్థికవ్యవస్థ పునాదులు బలంగా ఉన్నాయన్నారు.

# మాది నిజంగానే దేవుళ్ల పార్టీ

- కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల
- హామీలు నిలుపుకోలేక నానా తంటాలు
- ప్రజలను అవమానిస్తున్న కాంగ్రెస్
- ఓట్ చోరీ జరిగితే బిజెపి 16 సీట్లు గెలిచేది
- టీపీసీసీ చీఫ్ వ్యాఖ్యలకు బండి కౌంటర్



**కరీంనగర్, ఆగస్ట్ 26 :** కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాగ్దానాలు అమలుకాలేదని, మోసపూరిత హామీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఆ పార్టీకి మళ్లీ అధికారం కలేనని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలని బండి సవాల్ చేశారు. మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఓట్ల చోరీ అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 30 ఏళ్లుగా తాను ప్రజాప్రతినిధిగా ఉన్నానని చెప్పారు. వార్డు మెంబర్ కానివాళ్లు కూడా విమర్శించడం సరికాదన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. దొంగ ఓట్లు అంటూ కాంగ్రెస్ నేతలు చేసే దుష్ప్రచారం ప్రజలను అవమానించడమేనని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీలకు ఒక్క పైసా అయినా ఇచ్చిందా? కేంద్రం నిధులు ఇస్తుందనే ఇప్పుడు స్థానిక ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు రాత్రిపూట యాత్రలు చేయడం ఏమిటో అర్థం కావడం లేదు. కరీంనగర్‌లో ప్రతి ఓటూ పరిశీలించి దొంగ ఓట్ల తీసేయాలి. రెండు చోట్ల ఓటు- వేయడం ఎవరికైనా సాధ్యమా?అవగాహన లేకుండా ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. పీసీసీ అధ్యక్షుడు ఓట్ల చోరీ గురించి కాకుండా సీట్ల చోరీ గురించి మాట్లాడాలి. రొహింగ్యాల విషయంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు. దేశం ముఖ్యమా? ఓటు- బ్యాంకు ముఖ్యమా? అప్పుడు భారత రాష్ట్ర సమితి.. ఇప్పుడు కాంగ్రెస్.. రెండూ అదే తరహా రాజకీయాలు చేస్తున్నాయని వి మర్శించారు. ప్రజలను కలవకుండా రాత్రి పూట యాత్రలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. టీపీసీసీ చీఫ్ ఒక గజినీ.. ఆయనను ఎవరైనా గుర్తు పడతారా అని ప్రశ్నించారు. మహేష్ గౌడ్ వార్డు మెంబర్‌గా కూడా గెలిచావా అని బండి సంజయ్ నిలదీశారు. తెలంగాణలో ఓటు చోరీ జరిగితే.. కాంగ్రెస్ ఎనిమిది ఎంపీ సీట్లు కూడా తామే గెలిచే వాళ్లమని చెప్పుకొచ్చారు. ప్రజల ఓట్లతో మహేష్ గౌడ్ ఒక్కసారైనా గెలవాలని ఛాలెంజ్ చేశారు. కర్ణాటక, తెలంగాణలో మీరెలా గెలిచారని ప్రశ్నించారు. టీపీసీసీ చీఫ్ బీఆర్ఎస్ మనిషి అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆయనకు సెక్యూరిటీ కావాలని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఓటు చోరీ జరిగిందని ప్రజలను మహేష్ గౌడ్ అవమానిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలే ఓట్ల బిచ్చగాళ్లు అని విమర్శించారు. టోపీలు పెట్టుకుని ఓట్ల కోసం వెళ్లేది కాంగ్రెస్ నేతలే అని ఆక్షేపించారు. రోహింగ్యాలు వచ్చింది కాంగ్రెస్ హయాంలోనేనని బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కేంద్రం నిధుల కోసమే ఇప్పుడు స్థానిక ఎన్నికలు జరుగుతాయని బండిసంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పంచాయితీలకు ఒక్క పైసా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. 6 గ్యారెంటీలపై ప్రజలు కొట్టేట్లు ఉన్నారని, కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. కరీంనగర్ లో ఒక్కో మైనార్టీ ఇంట్లో 200 ఓట్లున్నాయని పేర్కొన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్‌లో అధికారం ఎలా వచ్చిందని బండి ప్రశ్నించారు. ఎన్నికలున్నా.. లేకున్నా హిందూ ధర్మం కోసం నిలబెడతాం అని స్పష్టం చేశారు. భైంసాలో హిందువుల ఇళ్లు తగలబెట్టినప్పుడు వాళ్లెక్కడికి వెళ్లారని నిలదీశారు. తమది దేవుళ్ల పార్టీ అని మీది బిచ్చపు బతుకు అని ఎద్దేవా చేశారు. సనాతన ధర్మం కోసం బిజెపి నిలబడుతుందని, యుపిఎ హయాంలోనే రోహింగ్యాలు దేశంలోకి వచ్చారని తెలిపారు. కరీంనగర్ లో హిందూ ఓటు ద్వారానే గెలిచానని బండి సంజయ్ స్పష్టం చేశారు.

## ఓట్ చోరీపై ఎందుకు చర్చించలేదు

### ఆధారాలు చూపినా ఎందుకు తిరస్కరించారు
### కార్పొరేటర్ లాగా మాట్లాడుతున్న బండి సంజయ్
### మండిపడ్డ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,ఆగస్ట్26:** ఓ కార్పొరేటర్ లా బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఓటు చోరిపై పార్లమెంట్ లో చర్చకు పట్టుబట్టామని అన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై చామల కౌంటర్ ఇచ్చారు. ఓటు చోరీ జరగకపోతే చర్చ ఎందుకు జరపలేదని ప్రశ్నించారు. బిహార్ లో 65 లక్షల ఓట్లు తొలగించారని చెప్పారు. చర్చ జరిగితే ఎవరు దొంగ అనేది తెలుస్తుందని చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఓటు చోరీ గురించి టీ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడితే దానికి సంబంధం లేకుండా బండి సంజయ్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ ఓటు చోరీ మీద క్లియర్‌గా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని గుర్తు చేశారు. బెంగళూరులో దొంగ ఓట్ల గురించి కూడా చెప్పామని పేర్కొన్నారు. దీనిపైన పార్లమెంట్లో చర్చ చేయాలని పట్టుపట్టామని చెప్పుకొచ్చారు. నిజంగా ఓటు చోరీ జరగకపోతే చర్చ జరపాలి కదా.. ఎందుకు జరపలేదని ఆయన ప్రశ్నించారు. మీరు కూడా హౌస్‌లోనే ఉన్నారు కదా అంటూ బండి సంజయ్‌ని నిలదీశారు. ఒకవైపు చర్చ కోసం తాము పట్టుబడుతుంటే.. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ ద్వారా బిహార్లో 65 లక్షల ఓట్లు తొలగించారని చామల ఆగ్రహం వ్యక్తం చేశారు. బిహార్ రాష్ట్రంలో ఎలాంటి ప్రజా లెక్కలు నిర్వహించకుండా.. మైనారిటీ, క్రిస్టియన్ల ఓట్లని తొలగించారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. బీజేపీకి ఆ ఓట్లు పడవనే వాటిని తీసేశారని ధ్వజమెత్తారు. చర్చ చేస్తే దొంగలేవరో బయటపడుతుందని.. కనీసం చర్చ కూడా చేయకుండా ఇలాంటి మాటలు మాట్లాడుతారని మండిపడ్డారు. ఎలక్షన్ కమిషన్ ప్రెస్‌మీట్ పెట్టి కేవలం రాజకీయం మాట్లాడిందని ఆరోపించారు. జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఈసీ సమాధానం ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఓటు చోరీ గురించి చర్చ పెట్టకుండా కరీంనగర్ గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేవలం కాంగ్రెస్‌ని ఓడించాలని ఉద్దేశంతోనే న్యూట్రల్ బాడీని కేంద్రం ఆపరేట్ చేస్తోందని తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు తొలగించిన 65 లక్షల ఓటర్ల లిస్టుని వెబ్సైట్లో పెట్టాలని చామల డిమాండ్ చేశారు.

## 7న శ్రీవారి ఆలయం మూసివేత

**తిరుమల,ఆగస్ట్26:** చంద్ర గ్రహణం కారణంగా సెప్టెంబరు 7న దాదాపు 12 గంటల పాటు- శ్రీవారి ఆలయం మూసివేయనున్నట్టు- తితిదే ఒక ప్రకటనలో తెలిపింది. సెప్టెంబరు7న రాత్రి 9.50 గంటలకు చందగ్రహణం ప్రారంభమై.. అర్ధరాత్రి 1.31 గంటలకు ముగుస్తుంది. సాధారణంగా గ్రహణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. సెప్టెంబరు 8న ఉదయం 3 గంటలకు సుప్రభాతంతో ఆలయ తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యహవచనం నిర్వహిస్తారు. అనంతరం తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన సేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు. 8వ తేదీ ఉదయం 6 గంటల నుంచి శ్రీవారి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు. చందగ్రహణం కారణంగా వచ్చే నెల 7ఆదివారం ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను తితిదే రద్దు చేసింది. అదే రోజు సాయంత్రం 3 గంటల నుంచి తిరుమలలో అన్నప్రసాద వితరణ ఉండదు. సెప్టెంబరు 8న ఉదయం 8.30 గంటలకు అన్నప్రసాదాల పంపిణీ పునః ప్రారంభించనున్నట్టు- తితిదే తెలిపింది. భక్తుల సౌకర్యార్థం ముందస్తుగా తితిదే అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో 30వేల పులిహోర ప్యాకెట్లను సెప్టెంబరు 7న సాయంత్రం నుంచి పంపిణీ చేయన్నట్టు- అధికారులు తెలిపారు. శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న వైభోత్సవ మండపం, రామ్ భగీచా, పీఏసీ-1, సీఆర్వో, ఏఎన్సీ ప్రాంతాల్లోని ఫుడ్ కౌంటర్లు, శ్రీవారి సేవా సదన్ వద్ద భక్తులకు అన్నప్రసాదం ప్యాకెట్ల అందించనున్నట్టు- పేర్కొన్నారు.

## తిరుమల పవిత్రతలో రాజీలేదు

### భూమన తీరుపై మండిపడ్డ టిటిడి ఛైర్మన్

**తిరుపతి,ఆగస్ట్26:** తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి సందేహం అక్కర్లేదన్నారు. ముంతాజ్ హోటల్ వ్యవహారంపై పద్మావతి అతిథిగృహంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోట్లాది రూపాయల తితిదే నిధులు వైకాపా నేతలు మింగేశారని ధ్వజమెత్తారు. ఏడు కొండలను ఆనుకొని ఉన్న ప్రాంతాన్ని ముంతాజ్ హోటల్‌కు కేటాయించడం వైకాపా చేసిన తప్పు. పవిత్ర తిరుమలలో ముంతాజ్ హోటల్ నిర్మాణం సరికాదని చంద్రబాబు చెప్పారు. యాజమాన్యాన్ని ఒప్పించి మరోచోట 25 ఎకరాలు తీసుకునేందుకు



చంద్రబాబు ఒప్పించారు. తితిదే భూములను ప్రైవేటు సంస్థలకు ఇస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ అంశంలో సీబీఐ విచారణ జరిపించాలని వైకాపా నేతలు అడగటం హాస్యాస్పదం. వైకాపా నేతలు డబ్బు వెదజల్లి అందరినీ కొనేందుకు అలవాటుపడ్డారు. మేం బోర్డులోకి వచ్చాక అవినీతికి ఆస్కారం లేకుండా పనిచేస్తున్నాం. ముంతాజ్ హోటల్‌కు భూములు ఇచ్చేందుకు అజయ్ అనే వ్యక్తిని బెదిరించారు. సాక్షాత్తూ జగనే.. అజయ్‌కు పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో తుపాకి పెట్టి బెదిరించారు. తిరుపతిలో నివసించేందుకు భూమన కరుణాకర్‌రెడ్డి అనర్హుడు. అతన్ని తిరుపతి నుంచి తరిమికొట్టాలని బీఆర్ నాయుడు అన్నారు. తిరుమలపై భూమలన అదేపనిగా అసత్యాలుప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.



## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల పూజ

### సమాచారశాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక

**హైదరాబాద్, ఆగస్ట్ 26:** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక సూచించారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం ప్రాంగణంలోని మీడియా సెంటర్‌లో సుమారు 150 మట్టి వినాయక విగ్రహాలను జర్నలిస్టు సోదరులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణానికి నష్టం జరగకుండా మట్టి వినాయకులనే పూజించాలని, పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటూ ప్రజలకు వినాయక చవిత హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు సంచాలకులు డీఎస్ జగన్, జాయింట్ ÷ల్గ÷రెక్టర్ కె. వెంకటరమణ, సమాచారశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## క్లౌడ్ బరస్ట్‌తో నలుగురు మృతి

### కాశ్మీర్‌లో మరోమారు భారీ వర్షాలు

**శ్రీనగర్, ఆగస్ట్ 26:** జమ్మూకశ్మీర్‌ను భారీ వర్షాలు కుదిపేస్తున్నాయి. స్థానికంగా ఆకస్మిక వరదలు విరుచుకుపడుతున్నాయి. ఈ క్రమంలోనే డోడా జిల్లాలో క్లౌడ్‌బరస్ట్ కారణంగా నలుగురు మృతి చెందారు. కఠువా, కిశ్త్‌వాడ్‌లోనూ ఇటువంటి విపత్తులు సంభవించాయి. జమ్మూ రీజియన్‌లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. కఠువా, సాంబా, డోడా, జమ్మూ, రాంబన్, కిశ్త్‌వాడ్ జిల్లాల పౌరులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. విపత్కర వాతావరణ పరిస్థితుల కారణంగా విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. భారీ వర్షాలకుతోడు రాంబన్ జిల్లాలోని చందర్‌కోట్, కేలా మోర్, బ్యాటరీ చెష్మా వద్ద కొండచరియలు విరిగిపడటంతో.. ముందు జాగ్రత్త చర్యగా జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను నిలిపేశారు. వరదల ధాటికి కిశ్త్‌వాడ్, డొడా, రాజౌరీ జిల్లాల్లో పలు ఇళ్లు ధ్వంసమయ్యాయి. చీనాబ్, తావి, రావి తదితర నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. ఈ నెల 27వరకు క్లౌడ్ బరస్ట్‌లు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ముప్పు పొంచి ఉన్న ప్రాంతాల్లో సహాయక బృందాలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. జమ్మూకశ్మీర్ అంతటా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంగలు పొంగుతున్నాయి. తావి, రావి వంటి ప్రధాన నదులు ప్రమాదస్థాయికి మించి ప్రవహిస్తున్నాయి. దోడా జిల్లాలో మంగళవారం నాడు మెరుపు వరదల కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. పదికి పైగా ఇళ్లు దెబ్బతిన్నాయి. జమ్మూలోని కథువా, సాంబ, దోడా, జమ్మూ, రాంబాన్, కిష్త్వార్ జిల్లాలతో సహా పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. వాతావరణ ప్రతికూలత దృష్ట్యా జమ్మూ డివిజన్‌లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు- పాఠశాలలను మూసివేశారు. కొండచరియలు విరిగిపడుతుండటంతో ముందుజాగ్రత్త చర్యగా జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారి వెంబడి రాకపోకలను నిలిపివేశారు. దోదాలోని కీలకమైన రోడ్డు కొట్టుకుపోయింది. తావి నది పొంగి పొర్లుతోంది. పలు నదులు ఇప్పటికే ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తున్నట్టు అధికారులు తెలిపారు. జమ్మూ ప్రాంతంలో ఫ్లడ్ అలర్ట్ ప్రకటించారు. ప్రజలు నదీ ప్రవాహలు, కొండచరియలు విరిగిపడే ప్రదేశాలకు దూరంగా ఉండాలని సూచించారు.కాగా, కథువా జిల్లాలో గత 24 గంటల్లో అత్యధికంగా 155.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దోడాలోని బదెర్వాహ్ 99.9 మి.మీ., జమ్మూలో 81.5 మి.మీ., కాత్రాలో 68.9 మి.మీ. వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ తెలిపింది. ఎత్తైన ప్రాంతాల్లో క్రౌడ్‌బరస్ట్‌లు, మెరుపు వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. కశ్మీర్‌లోని సదరన్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతుండగా, జీలం నదిలో ప్రవాహం పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతానికి ఫ్లడ్ అలర్ట్ ప్రకటించలేదు. సెంట్రల్ కశ్మీర్‌లో చెదురుమదురు వర్షాలు పడుతుండగా, నార్త్ కశ్మీర్‌లో ఓ మోస్తరు వర్షాలు పడుతున్నాయి. ఈ క్రమంలో జమ్మూకశ్మీర్‌లో పలు నదుల్లో నీటిమట్టం పెరుగుతుండటంతో ప్రభుత్వ యంత్రాంగం పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. హెల్ప్‌లైన్ మెంబర్లను జారీ చేసింది.

## వరదల్లో కొట్టుకుపోయి నలుగురు మృతి



**రాయపూర్, ఆగస్ట్ 26:** ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో వరదల్లో కొట్టుకుపోయి నలుగురు మృతి చెందారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు, ఓ వ్యక్తి ఉన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. దాదాపు 40 మందితో కూడిన ఓ కుటుంబం స్థానికంగా ఓ ఆలయ సందర్శనకు వచ్చింది. తిరుగు ప్రయాణంలో వారు నడుచుకుంటూ వాగు దాటుతుండగా.. భారీ వర్షం కురిసింది. వాగులో అకస్మాత్తుగా వరద ప్రవాహం పెరగడంతో అందులోని నలుగురు కొట్టుకుపోయారు. సహాయక చర్యలు చేపట్టిన అధికారులు.. వారి మృతదేహాలను వెలికితీశారు.

## హిమాచల్‌లో మళ్లీ భారీ వర్షాలు

### ప్రమాదస్థాయిలో బియాస్ నది ప్రవాహం



**సిమ్లా, ఆగస్ట్ 26:** హిమాచల్ ప్రదేశ్ పై మళ్లీ ప్రకృతి తన ప్రకోపాన్ని చూపించింది. తీవ్ర స్థాయి వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడ్డాయి. భారీ వరదల వల్ల కిరాట్పూర్-మనాలీ జాతీయ హైవేపై నష్టం జరిగింది. దీంతో మండీ, మనాలీ లో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల .. బియాస్ నది ఉప్పొంగుతున్నది. దాని ఉప నదులు కూడా ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో అత్యవసర సహాయక చర్యలు చేపడుతున్నారు. జాతీయ రహదారి పలు ప్రదేశాల్లో బ్లాక్ అయ్యింది. మనాలీ సమీపంలో ఉన్న బిందు ధంక్ వద్ద బియాస్ నది వరద నీటికి జాతీయ హైవే కొట్టుకుపోయింది. దీంతో మనాలి పర్యాటక కేంద్రానికి రాకపోకలు తెగిపోయాయి. మనాలీలో నది సమీపంలో ఉన్న ఓ హోటల్.. ఆ వరదలో కొట్టుకుపోయింది. మండి, కులు ప్రాంతాల్లో డేంజర్ మార్క్ దాటి నది ప్రవాహిస్తున్నది. లోతట్టు- ప్రాంతాల్లో జీవిస్తున్న వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నది. బహంగ్, అలూ గ్రౌండ్ ప్రాంతాల నుంచి జనాలను తరలిస్తున్నారు. మరో 24 గంటల పాటు- నది సమీపానికి వెళ్లవద్దు అని పర్యాటకులకు అధికారులు హెచ్చరిక చేశారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...



# భక్తిశ్రద్ధలకు ప్రతీక వినాయక చవితి



## నవరాత్రి ఉత్సవాల పరమార్థమే వేరు

ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చతుర్ధి రోజు మనం వినాయకచవితి పండుగని జరుపుకుంటాము. గణపతిని పూజించకుండా ఎలాంటి శుభ కార్యమూ తలపెట్టం. ఎందుకంటే, ఆయన కృపాకటాక్షాలతో సకల కార్యాలు నిర్విఘ్నంగా నెరవేరుతాయని శాస్త్రవచనం. ఏ పండగ రోజు లేని భక్తి శ్రద్ధలు వినయక చవితి రోజు ప్రదర్శిస్తారు. వినాయకుడికి కోపం రావద్దన్న స్పృహ చిన్నతనం నుంచే మన పెద్దలు అలవాటు చేశారు. అందుకే వినాయకచతుర్ధి రోజు అందరూ ప్రాఃతకాలానే లేచి అభ్యంగన స్నానమాచరించి పట్టుబట్టలు లేదా శుభ్రమైన వస్త్రాలు ధరించి వినాయక పూజకు సిద్ధం అవుతారు. భాద్రపదమాసంలో వానలు పడుతూ, ఎక్కడికక్కడ చిత్తడిగా, బురదగా ఉంటుంది. గుంటల్లో నీళ్ళు నిలిచి సూక్ష్మక్రిములు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంది. ఇలాంటి సమయంలో వినాయకునికి ఔషధ గుణాలున్న పత్రితో పూజ చేయడంవల్ల ఇంట్లో వాతావరణం బాగుండి, సూక్ష్మ క్రిములను నశింపజేస్తుంది. గణపతి నవరాత్రి ఉత్సవాల పేరుతో తొమ్మిది రోజులు పూజ చేయడం ఆనవాయితీ. ఈ తొమ్మిది రోజులు యథావిధిగా వ్రతం చేసే ఆచారం ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో ఉంది. కొన్నిచోట్ల రానురాను మరుగున పడుతోంది. కొందరు పూజ ముగిసిన తర్వాత వినాయకుని విగ్రహాన్ని తొలగించినప్పటికీ పత్రిని మాత్రం కనీసం తొమ్మిది రోజులు ఇంట్లోనే ఉంచి తర్వాత నదిలో నిమజ్జనం చేస్తారు. అంటే, పదిరోజులపాటు మనం ఔషధ గుణాలున్న పత్రి నుండి వచ్చే గాలిని పీలుస్తాం. తొమ్మిది రోజుల తర్వాత సమీపంలోని నదిలోనో, చెరువులోనో నిమజ్జనం చేయడం వల్ల కూడా లాభమే చేకూరుతుంది. పత్రిలోని ఔషధ గుణాలలో కొన్నయినా ఆ నీటిలో చేరతాయి. ఆ రకంగా అవి నీటిలోని క్రిములను నశింపజేస్తాయి. ఆ నీటిని తాగినప్పుడు అనారోగ్యాలు కలగవు. తొమ్మిదిరోజులు జరిపే పూజ వల్ల ఆరోగ్యపరంగా సత్ఫలితం కలుగుతుందని నమ్మటం మూఢనమ్మకం కాదు! శాస్త్రీయంగా ఇది నిజమే. వినాయక వ్రతం ఆచారం వెనుక ఉన్న ఆయుర్వేద పరమైన కారణం ఇది. వినాయకుని ఆరాధనలో ఆధ్యాత్మిక రహస్యాలు ఎన్నో ఉన్నాయని చెప్పేందుకు ఓ గొప్ప ఉదాహరణ ఆయన అవతారాలు. ముద్గల పురాణం ప్రకారం వినాయకుడు ఎనిమిది అవతారాలను ధరించాడు. వక్రతుండుడు; ఏకదంతుడు; మహోదరుడు; లంబోదరుడు; గజాననుడు; . వికటుడు; విఘ్నరాజు;



. ధూమ్ర పర్ణుడు. ఈ పూజా సామాగ్రినంతా సిద్ధం చేసుకొని, మండపాన్ని ఏర్పరచి మట్టి వినాయకుడి విగ్రహాన్ని ఆవాహన చేసి, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తారు. స్వామికి ఇష్టమైన కుడుములు, అపూపములు, టెంకాయలు, పాలు, తేనె, అరటిపండ్లు, పాయసం, పానకం, వడపప్పు మొదలైన నైవేద్యాలు సమర్పించి, వ్రతకథను చదువుకొని, కథాక్షతలని శిరస్సున ధరించి, బ్రాహ్మణులను సత్కరించి, ఆనందంతో అందరు కలసి ప్రసాదాలని స్వీకరించి, గణేశ భజనలతో, కీర్తనలతో, పురాణశ్రవణంతో ఆయన మీదే మనసు లగ్నం చేసి, ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పండగను జరుపుకుంటాము. వినాయక చవితి సందర్భంగా ఈ పండుగ ప్రాధాన్యతను, వినాయకుని విశిష్టతను ఏటా ఆచరిస్తుంటాం.


# గణపతి సర్వశక్తులకు అధిపతి


## అందుకే ఆయనకు తొలిపూజ

కాణిపాకం : గణపతి సర్వవిద్యాధి దేవతగా, వేదకాలం నుండి ఆరాధనలందుకుంటున్న దైవం, వేదాలలో స్తుతించబడి, గణాలకు అధిపతియై, శబ్దాలకు రాజుగా, ప్రణవ స్వరూపుడై శబ్దబ్రహ్మగా జ్ఞానానికి ప్రతీకగా నిలిచాడు.సృష్టి ఆదిలో దేవతా గణాల ప్రారంభం కంటే ముందే గణనాథునితో సృష్టి ప్రారంభించినట్లు వినాయక పురాణం తదితర పురాణాలు మనకి సూచిస్తున్నాయి. సృష్టి ప్రారంభానికి ముందు ఒకప్పుడు అమ్మవారు రాక్షసులతో యుద్ధం చేస్తున్నది. ఇంకా మనుషులే పుట్టకముందు అన్నమాట. అమ్మవారు పరమేశ్వరుణ్ణి తలచుకొన్నది. ఆయన అక్కడ ఉన్నారు. వారి చూపులు కలసినవి. ఆ చూపుల కలయికకి విఘ్నేశ్వరుడు పుట్టాడు. అంతటి పూర్వుడాయన. ఆయన పేరు మహాగణపతి. ఆ మహాగణపతి అవతారాలనే ఇప్పుడు మనం ప్రతి కల్పంలోనూ పూజిస్తున్నాం. సమస్త మంత్రాలలోను శక్తికి కారణాలైన బీజాక్షరాలన్నింటిలోకి ముందుగా ఉచ్చరించేదే 'ఓంకారం' అందుచేత ఈ గణపతిని ఓంకార స్వరూపుడిగా వర్ణించారు. విఘ్ననిర్మూలనకై అవతరించి మంగళ స్వరూపుడై సకల మానవాళికి ఆరాధ్యమూర్తియై నిలిచాడు. మహాశక్తి అయిన పార్వతీదేవికి 'ద్వారపాలకుడుగా'గణపతిని పెట్టినట్టు మన పురాణగాథ, దీనిలో అంతరార్థం ఏమిటంటే? మూలాధారంలో కుండలినీశక్తి యోగనిద్రలో ఉంటుంది అని, ఈ కుండలిని శక్తియే మహాశక్తి .అ మూలాధారంలో కుండలిని శక్తిని మేల్కొలపడానికి ప్రవేశించే ద్వారం వద్దనే గణపతి కావలిగా ఉన్నాడు. అంటే గణపతి బీజాక్షరంతో మూలాధారాన్ని చైతన్యవంతం చేస్తే శక్తిని మేల్కొల్పటం సాధ్యపడు తుంది. భక్తులకు సకల శుభాలను చేకూర్చే వినాయకుడు తాను భక్తుల పాలిట కల్పతరువు అని సూచించకనే సూచిస్తూ ఉంటాడు! ఆయన భంగిమలను కాస్త గమనిస్తే అవుననే అనిపిస్తుంది. చాలా ప్రతిమలలో వినాయకుడు తన ఎడమ కాలుని ముడుచుకుని, కుడిపాదాన్ని కిందకి ఉంచి కనిపిస్తాడు. దీనినే యోగ శాస్త్రంలో లలితాసనం అంటారు. సాక్షాత్తూ జ్ఞానానికి ప్రతిబింబమైన లలితాదేవి కూడా ఈ ఆసనంలోనే కనిపిస్తుంది. భారతీయ ప్రతిమలలో ఇది కాస్త అరుదైనప్పటికీ, బౌద్ధానికి సంబంధించిన ఎన్నో శిల్పాలు ఈ ఆసనాన్ని సూచిస్తుంటాయి. ఒక పక్క ప్రశాంతంగా ఉంటూనే అవసరమైనప్పుడు ఎలాంటి కార్యాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండే తత్వానికి ఈ ఆసనాన్ని ప్రతీకగా భావిస్తారు. కర్మయోగులకు



ఈ రెండూ అవసరమే కదా! ఒక పక్క జీవితంలో ఎదురయ్యే ఒడుదొడుకులను ఎదుర్కొంటూనే, మనసుని స్థిరంగా నిలుపుకోగలడమే మానవులకి నిజమైన సవాలు. తాను అలాంటి స్థితిలో ఉన్నానని గణేశుడు చెప్పకనే చెబుతున్నాడు. తనను కొలిచే భక్తుల విఘ్నాలను తొలగించి వారిని కూడా పరిపూర్ణమైన వ్యక్తులుగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నాడు. అందుకనే భక్తులు ఎక్కువగా లలితాసనంలో ఉన్న వినాయకునికే పూజలు చేస్తుంటారు.








# గణపతికి అనేకచోట్ల ప్రత్యేక ఆలయాలు

**కాణిపాకంలో వరసిద్ది వినాయకుడు ముంబై సిద్ది వినాయకుడి ఆలయం**



వినాయకుడు విఘ్నాలను తొలగిస్తాడు కనుక ఆయనకే తొలిపూజ చేయడ ఆచారంగా వస్తోంది. విఘ్నేశ్వరుడు ప్రమథగణాలకు అధిపతి గనుక గణపతి అంటారు. అనేక పేర్లతో అలరారుతున్న గణనాధుడికి ప్రపంచ్యాప్తంగా పూజలు నిర్వహించడం హైందవ సంప్రదాయంలో భాగంగా మారింది. వినాయకుడికి ఎన్నో నామాలు ఉన్నట్లే, ఎన్నో రూపాలు కూడా ఉన్నాయి. వినాయకుడి కథ, వినాయక చవితి పూజావిధానం దాదాపు అందరికీ తెలిసినదే. వివిధ రూపాల్లో కొలువువుదీరే వినాయకుడికి ప్రత్యేక ఆలయాలు కూడా ఉన్నాయి. వరసిద్ధి వినాయక ఆలయం చిత్తూరు జిల్లా కాణిపాకం గ్రామంలో ఉంది. వరసిద్ధి వినాయకుడు ఇక్కడ స్వయంభువుగా వెలిశాడు. ఈ ఆలయంలో వినాయకుని విగ్రహం నేటికీ బావిలోనే కనిపిస్తుంది. ఈ ఆలయాన్ని దర్శించుకున్న భక్తులు తమకు ఇష్టమైన పదార్థాన్ని స్వామివారికి వదిలిపెడితే కోరికలు తీరుతాయని నమ్మకం. అలాగే, కాణిపాకం వినాయకుడు సత్య ప్రమాణాల వినాయకుడిగా కూడా ప్రసిద్ధుడు. ఇక్కడ వినాయకుని ఎదుట ప్రమాణం చేసిన వారు సత్యమే పలకాలని, అసత్యం పలికిన వారికి అనర్థాలు తప్పవని కూడా భక్తులు నమ్ముతారు. సికింద్రాబాద్‌లో గణేశ్ ఆలయం ప్రసిద్ది చెందింది. హైదరాబాద్‌లో అలా నాలుగైదు ఆలయాలు ప్రత్యేకంగా ఉన్నాయి. ఇకపోతే మహారాష్ట్రలోని ముంబైలో వరసిద్ధి వినాయకుడు కూడా బాగా ప్రసిద్ధి. ఇక్కడ వ్యాపారవేత్తలు తమారాధ్య దైవంగా కొలుస్తారు. కేరళలోని మధుర మహాగణపతి ఆలయం ఒకప్పుడు శివాలయం. పరమశివుడు మదరనాథేశ్వరునిగా ఇక్కడ వెలశాడు. స్వయంభువుగా వెలసిన శివలింగానికి తుళురాజులు ఆలయం నిర్మించారు. మదరు అనే వృద్ధురాలు ఈ శివలింగాన్ని కనుగొనడంతో ఆమె పేరిట ఇక్కడి శివుడు మదరనాథేశ్వరునిగా ప్రసిద్ధి పొందాడని ప్రతీతి. మైసూరు రాజ్యాన్ని పరిపాలించిన టిప్పు సుల్తాను చాలా ఆలయాలపై దాడులు చేసినట్లుగానే ఈ ఆలయంపైనా దాడి చేయడానికి వచ్చాడని చెబుతారు. మూషిక వాహనుడైన వినాయకుడు నెమలి వాహనంపై కనిపించే అరుదైన ఆలయం ఇది. అందుకే ఇక్కడ వెలసిన వినాయకుడు మయూరేశ్వరుడిగా ప్రసిద్ధి చెందాడు. స్థానికులు 'మోరేశ్వర్' అని కూడా అంటారు. మయూరేశ్వరుడు వెలసినందున ఈ క్షేత్రానికి 'మోర్గాంవ్' అనే పేరు వచ్చింది. ఇది మహారాష్ట్రలోని పుణె జిల్లాలో ఉంది.మహారాష్ట్రలో ప్రాచీన వినాయక క్షేత్రాలు ఎనిమిది ఉన్నాయి. వీటిని అష్ట వినాయక క్షేత్రాలని అంటారు. అష్ట వినాయక క్షేత్రాలకు తీర్థయాత్రగా వెళ్లేవారు మోర్గాంవ్‌లోని

మయూరేశ్వరుడి దర్శనంతో యాత్రను ప్రారంభించడం ఆనవాయితీ. ఇకపోతే రాజస్థాన్‌లోని రణ్‌థాంబోర్ కోటలో ఉన్న ఈ ఆలయంలోని వినాయకుడిని 'ప్రథమ గణేశ' అని కూడా అంటారు. దేశంలో ఇదే మొట్టమొదటి వినాయక ఆలయంగా భావిస్తారు. ఈ ఆలయంలో వెలసిన త్రినేత్ర గణేశ విగ్రహం దాదాపు ఆరున్నర వేల ఏళ్ల కిందటిదని అంచనా. రుక్మిణీ కృష్ణుల వివాహం జరిగినప్పుడు వారు తొలి ఆహ్వాన పత్రికను ఇక్కడి ప్రథమ గణేశునికే పంపారని స్థలపురాణ కథనం. అప్పట్లో రణ్‌థాంబోర్ కోటపై అల్లాఉద్దీన్ ఖల్జీ దాడి చేశాడు. మధ్యప్రదేశ్‌లోని పురాతన నగరమైన ఉజ్జయినిలో వెలసిన గణపతి ఆలయం ఇది. శైవక్షేత్రంగా, శక్తిపీఠంగా పేరుపొందిన ఉజ్జయినిలో వెలసిన ఈ గణపతి భక్తుల చింతలను తీర్చుతాడని, అందుకే ఇక్కడి గణపతిని చింతాహరణ గణపతి అని, చింతామణి గణపతి అని కూడా అంటారు. ఈ ఆలయంలోని గణపతి స్వయంభువుగా వెలిశాడు. వృద్ధి, సిద్ధి సమేతంగా భక్తులకు దర్శనమిస్తాడు. ఉజ్జయినిలోని మహాకాలేశ్వ రుడిని, మహాకాళిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు మహాకాళేశ్వర ఆలయానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న చింతామన్ గణపతి ఆలయాన్ని కూడా తప్పనిసరిగా దర్శించుకుంటారు. పాండిచ్చేరిలో ఉన్న గణేశాలయం కూడా బాగా ప్రసిద్ధి చెందిందినదే. ఇక్కడ నియ పూజలు జరుపుతుంటారు.



# జైజై గణేశా.. జై కొడతం గణేశా!



## నేటి నుంచి వినాయక 'నవరాత్రులు'

## తొమ్మిది రూపాలు- తొమ్మిది శక్తులు

## గణపతిని నవరాత్రులు ఎందుకు పూజిస్తారంటే!?



**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** ఇవాల్టి నుంచి ఊరూ.. వాడాన్నది తేడా లేకుండా..డప్పుల సప్పుల్లతో..మేళతాళాలతో..'బుజ్జి' గణపయ్యను స్వాగతించి..'నవరాత్రులు' నిద్రలేకుండా 108 రకాల వంటకాల రుచి చూపిస్తూ 'ఉండ్రాళ్లతో సహా..కళారాధాన చేసి 'బొజ్జ'గణపయ్యగా మార్చేసి..డిజే.స్టెప్పులతో ఊరేగింపుగా అంగరంగవైభవంగా 'కైలాసా'నికి వీడ్కోలు పలికే 'మహత్తర-వేడుకే'..'వినాయకా నవరాత్రోత్సవాలు'.! అసలీ 'గణపతి'ని 'నవరాత్రులు' ఎందుకు పూజిస్తారు.? దీని కథా కమామీషు ఏంటన్నదే.. ఇవాల్టి 'నేటి సాక్షి' ప్రత్యేక కథనం.!!

### ఆయన 'శ్రీవిఘ్నతేజుడు'


గణనాథుడు విఘ్నాలను తొలగించి విజయ మార్గం చూపే 'విఘ్నేశ్వరుడు'.! వినాయక నవరాత్రులు తొమ్మిది రోజులు భక్తి, ఆనందాలతో నిండిపోతాయి. ఊరూరా గణపతి మంటపాలు వెలిగిపోతూ, మంత్రోచ్చారణలతో గగనం మారుమోగుతుంటే, ఒక్కో రాత్రి ఒక్కో గణపతి రూపం భక్తులకు విశిష్టమైన శక్తిని ప్రసాదిస్తాడనే విశ్వాసం. విద్య, ధైర్యం, సంపద, విజయాలు, రక్షణ, మోక్షం వరకూ అన్నీ లభించే ఆరాధనలో ప్రతి రోజు ప్రత్యేకత వేరు.

### ఆధ్యాత్మిక సందేశం

వినాయక నవరాత్రులు కేవలం పూజలు మాత్రమే కాదు, జీవిత పాఠాలు కూడా.'బాల గణపతి'.. మనసు పవిత్రంగా ఉంచమని చెబుతాడు.'మహాగణపతి'..సమృద్ధి ప్రసాదిస్తాడు. 'విజయ గణపతి'.. ధైర్యం నేర్పుతాడు.'సిద్ధి గణపతి' మోక్షం చూపిస్తాడు.ఇలా తొమ్మిది రాత్రులు తొమ్మిది శక్తులుగా గణనాథుడు భక్తులను రక్షిస్తాడు.!!

### వినాయకుడి.. భూలోక యాత్ర.!

భూలోకాన్ని 'అంటువ్యాధుల' నుంచి రక్షించడానికే అతని రాక.!అందుకే 9.రకాల 'పత్రి'తో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అవే పత్రిని 'చెరువులు-కుంటల్లో' నిమజ్జనం చేస్తారు. ఔషధ గుణాలున్న పత్రితో బాక్టీరియా నిర్మూలన కోసం ఉపయోగిస్తారు.వినాయక వేడుకల వెనుక అంతరార్థం ఇదే.!యావత్ భారత దేశంలో వినాయకుడికున్నంత క్రేజ్ మరే దేవుడికి లేదంటే.. అతిశయోక్తి కాదు.! వినాయకుడికి 'నవరాత్రుల'పాటు ఉత్సవాలు ఎందుకు చేస్తారంటే.! పురాణాల్లో..



### వినాయకుడు-గజముఖుడు

పూర్వం..గజాసురుడు అనే రాక్షసుడు శివభక్తుడు.శివుని తన శరీరములో దాచుకొన్నాడు. కాని విష్ణువుకు ఇచ్చిన మాట ప్రకారం, తన శిరస్సును లోకపూజ్యము చేయమని కోరి, మరణించాడు. కైలాసములో శివుని రాకకు ఎదురు చూసే పార్వతి పిండితో ఒక బాలుని బొమ్మ చేసి, ప్రాణము పోసింది. తను స్నానానికి వెళ్లినపుడు ఆ బాలుడిని వాకిలి వద్ద కాపలా ఉంచింది. ఆ బాలుడు ద్వారం దగ్గర శివుని అడ్డుకొన్నాడు. కోపించి శివుడు బాలుని తల తెగవేశాడు. విషయము తెలిసికొని పార్వతి హతాశురాలైంది. ఆప్పుడు శివుడు గజాసురుని శిరస్సును అమర్చి తన కొడుకుని తిరిగి బ్రతికించాడు. గణపతిగా నియమించాడు. వినాయకునికి అనేక నామములు, పేర్లు ఉన్నాయి. కాని అంతటా అత్యంత ప్రస్ఫుటంగా గుర్తింపబడే లక్షణాలు - ఏనుగు ముఖం, ఎలుక వాహనం..అడ్డంకులు తొలగించే గుణం.. విద్యా, బుద్ధి ప్రదాత ..ధార్మిక, లౌకిక కార్యక్రమాల (వ్రతము, యజ్ఞము, పరీక్షలు వ్రాయడం, ఇల్లు కట్టడం వంటివి) ఆరంభంలో వినాయకుడిని స్తుతించే లేదా పూజించే ఆనవాయితీ సర్వసాధారణం.!

### వినాయక నవరాత్రులు ఎందుకు?.. శాస్త్రీయంగా..

భాద్రపద మాసంలో వానలు పడుతూ, ఎక్కడికక్కడ చిత్తడిగా, బురదగా ఉంటుంది. గుంటల్లో నీళ్ళు నిలిచి సూక్ష్మక్రిములు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంది. ఇలాంటి సమయంలో వినాయకునికి ఔషధ గుణాలున్న పత్రితో పూజ చేయడంవల్ల ఇంట్లో వాతావరణం బాగుండి, సూక్ష్మ క్రిములను నశింపజేస్తుంది.అందుకని ప్రకృతిలో లభించే గరిక తో పాటు 9.రకాల పత్రి..21 రకాల ఆకులు పువ్వులతో పూజించడం ఆనవాయితీగా వస్తోంది.ఎన్నో ఔషధ గుణాలున్న వీటితో పూజించి.. నవరాత్రుల అనంతరం 'చెరువులు-కుంటలు-వాగులు-కాలువలు-నదుల'లో నిమజ్జనం చేస్తారు. ఇలా చేయడం వల్ల ఆ నీటి వనరులను ఉపయోగించుకునే ప్రజలు 'అంటువ్యాధుల'నుంచి రక్షింపబడతారని దైవ నిర్ణయంగా చెబుతారు. అందుకనే వినాయక నవరాత్రులు సృష్టించబడ్డయంటారు.శివుని ఆజ్ఞ మేరకు 'వినాయకుడు-భూలోక యాత్ర' చేపట్టినట్టు భక్తుల నమ్మకం.!

### మొదటి రాత్రి- బాల గణపతి ఆశీర్వాదం



వినాయక చవితి రోజే మొదలయ్యే నవరాత్రులలో మొదటి రాత్రి బాల గణపతి ఆరాధన. పిల్లల అమాయకత్వం, విద్యారంభాలు విజయవంతం కావాలనే కోరికలతో తల్లిదండ్రులు చిన్నారుల చేతనే పూజ చేయిస్తారు. పాలు, వెన్న, ఖర్జూరం నైవేద్యం. 'ఓం బాల గణపతయే నమః'అని మంత్రం ఉచ్చరిస్తూ జాజిపువ్వుతో పూజిస్తారు.

### రెండో రాత్రి-యవ్వనోత్సాహం నింపే తారుణ్య గణపతి




యువతలో శక్తి, ఉత్సాహం, ఆత్మవిశ్వాసం కలిగించే రూపమే తారుణ్య గణపతి. ఈ రోజు గులాబి పుష్పాలతో పూజ జరుగుతుంది. బెల్లం, పొంగలి నైవేద్యం. యువతకు ధైర్యం కలుగుతుందని పెద్దలు చెబుతారు. మంత్రం: "ఓం తారుణ్య గణపతయే నమః' అని మంత్రం పఠిస్తూ గులాబీపూలతో పూజిస్తారు.

### మూడో రాత్రి - విఘ్నరాజ గణపతి



ఏ విఘ్నమైనా తొలగించే రూపమే విఘ్నరాజ. విద్యలోనైనా, వివాహంలోనైనా, వ్యాపారంలోనైనా అడ్డంకులు తొలగాలని భక్తులు కోరుకుంటారు. దుర్వా గడ్డెలతో పూజించి, మోదకాలు నైవేద్యంగా సమర్పిస్తారు. మంత్రం: "ఓం విఘ్నరాజ పతయే నమః' అని పఠిస్తారు.

### నాలుగో రాత్రి - మహాగణపతి ఐశ్వర్యం



సంపదల వర్షం కురిపించే రూపమే మహాగణపతి. ఎర్ర జపాకుసుమం పుష్పార్చన, బూరెలు, పులిహోర నైవేద్యం. వ్యాపారులు, రైతులు ప్రత్యేకంగా పూజించే రోజు ఇది. మంత్రం: 'ఓం మహాగణాధిపతయే నమః' అని పఠిస్తారు.

### ఐదో రాత్రి - శక్తి గణపతి బలం



ఐక్యత, ఓర్పు, శారీరక-మానసిక శక్తి ప్రసాదించే శక్తి గణపతి. చామంతి పుష్పాలు సమర్పించి, పెసరపప్పు పాయసం, వడలు నైవేద్యం. కుటుంబ సఖ్యత కోరుకునే వారు ఈ రోజు ఎక్కువగా పూజిస్తారు. మంత్రం: 'ఓం శక్తి గణపతయే నమః' అని పఠిస్తారు.

### ఆరవ రాత్రి - విజయ గణపతి ఆశీర్వాదం




విజయం సాధించే దైవం విజయ గణపతి. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, వ్యాపార విస్తరణ కోరుకునే వారు ఈ రోజు పూజిస్తారు. కనకాంబర పువ్వు సమర్పణ, బెల్లపాకం, లడ్డు నైవేద్యం. మంత్రం: 'ఓం విజయ్ గణపతయే నమః' అని పఠిస్తారు.

### ఏడో రాత్రి - రక్షణ కవచం విఘ్నేశ్వరుడు



అనుకోని ప్రమాదాల నుండి రక్షించే విఘ్నేశ్వర గణపతి. జున్ను, వడలు నైవేద్యం, కదంబ పుష్పం పూజలో ప్రత్యేకం. మంత్రం: 'ఓం విఘ్నేశ్వర గణపతయే నమః' అని పఠిస్తారు.కుటుంబ రక్షణకై ఈ రోజు పూజించే భక్తుల సంఖ్య ఎక్కువ.

### ఎనిమిదో రాత్రి - సంపూర్ణ గణపతి వరాలు



అన్ని కోరికలూ తీర్చే సంపూర్ణ గణపతి. తులసి పుష్పార్చన, పొంగలి, పాయసం నైవేద్యం. కుటుంబ సమృద్ధి, సుఖసంతోషాలు పొందాలని భక్తులు ప్రత్యేక వ్రతాలు చేస్తారు. మంత్రం: 'ఓం సంపూర్ణ గణపతయే నమః' అని పఠిస్తారు.


### తొమ్మిదో రాత్రి - సిద్ధి గణపతి జ్ఞానం



చివరి రోజు సిద్ధి గణపతి ఆరాధన. ఆధ్యాత్మిక జ్ఞానం, మోక్షసిద్ధి ప్రసాదించే రూపం. మల్లె పుష్పం, పెరుగు అన్నం, చక్కెర నైవేద్యం. విద్యార్థులు చదువులో సిద్ధి, భక్తులు మంత్రసిద్ధి పొందుతారని విశ్వాసం. మంత్రం: 'ఓం సిద్ధి గణపతయే నమః' అని పఠిస్తారు.

### నిమజ్జనం - అహంకార లయం

తొమ్మిది రోజుల భక్తి సమర్పణ అనంతరం గణనాథుడిని నిమజ్జనం చేస్తారు. దీని అర్థం %-% తొమ్మిది రకాల విఘ్నాలు తొలగిపోయాయి, చివరికి మనలోని అహంకారం కూడా లయమైంది. గణపతి విగ్రహం నీటిలో కలిసిపోతుంది కానీ ఆయన రూపం భక్తుల హృదయంలో శాశ్వతంగా నిలుస్తాడు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
6 కరీంనగర్ బుధవారం 27 ఆగస్టు 2025

# తల దించుకుని చదవండి..

- భవిష్యత్తులో తలెత్తుకునేలా బతుకతారు
- ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఎంచుకుని కష్టపడండి
- వేములవాడలో సైకిళ్ల పంపిణీలో కేంద్ర మంత్రి బండి సంజయ్



**నేటి సాక్షి, వేములవాడ:** పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగినంత కాలం ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిర్ లో టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. ఓట్ల కోసం, పేరు కోసం సైకిల్ ఇవ్వడం లేదని, విద్యార్థుల రెగ్యులర్ గా స్కూల్ కు వెళ్లి బాగా చదువుకుని భవిష్యత్తులో బాగుపడాలనే ఉద్దేశంతోనే విద్యార్థులందరికీ సైకిళ్లను ఇస్తున్నానని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు పేదరికంతో పడే ఇబ్బందులకు తనకు తెలుసునని అన్నారు. తాను కూడా పేద కుటుంబం నుండే వచ్చానని, ఆ బాధలు అనుభవించానని అన్నారు. వేములవాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'మోదీ గిఫ్ట్' పేరుతో నిర్వహించిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి తోపాటు అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ, డీఈవోతోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, మాజీ అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. విద్యార్థులంతా ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఎంచుకోవాలి. దాని కోసం కష్టపడాలి. నేను కష్టపడి లక్ష్యాన్ని ఎంచుకున్నాను కాబట్టే 30 ఏళ్లుగా ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్నా. రెండు సార్లు ఎంపీగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన. ఇప్పుడు కేంద్రమంత్రిగా సేవలందిస్తున్నా. మీరంతా కష్టపడండి. తల్లిదండ్రులు మీకోసం పడుతున్న కష్టాలను గుర్తుంచుకోండి. తలదించుకుని చదవండి. తల ఎత్తుకునేలా ఉన్నత స్థానానికి చేరుకోండి. పట్టుదల, క్రమశిక్షణ, లక్ష్యం ఉంటేనే సక్సెస్ అవుతారనే విషయాన్ని గుర్తుంచుకోండి. దీనికి బాబాసాహెబ్ అంబేద్కరే పెద్ద ఉదాహరణ. తినడానికి తిండిలేక పేదరికంలో ఉంటూ అంటరానివాడి అని హేళన చేసినా పట్టించుకోలే. అన్నీ దిగమింగుకుంటూ ఉన్నత చదువులు చదివి గొప్ప రాజ్యాంగాన్ని అందించి ఈ దేశ తలరాతనే మార్చేశారు. నరేంద్రమోదీ కూడా అంతే. పేదరికం నుండి వచ్చి చాయ్ అమ్ముకుంటూ ఎదిగిన నాయకుడు. ఈరోజు ప్రధాని అయ్యాక భారత్ ను ప్రపంచంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు క్రుషి చేస్తున్నారు. నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నంత కాలం ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిర్ లో టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తా. ఓట్ల కోసం, పేరు కోసం సైకిల్ ఇవ్వడం లేదు. విద్యార్థుల రెగ్యులర్ గా స్కూల్ కు వెళ్లి బాగా చదువుకుని భవిష్యత్తులో బాగుపడాలనే ఉద్దేశంతోనే సైకిళ్లను ఇస్తున్నా. త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్ కేజీ నుండి 6వ తరగతి వరకు 'మోదీ కిట్స్' ను పంపిణీ చేస్తాం. ఒక స్కూల్ బ్యాగ్ తోపాటు వాటర్ బాటిల్, పెన్ను, పెన్సిళ్లు, నోట్ పుస్తకాలు, రబ్బర్ ను 'మోదీ కిట్స్' పేరుతో అందిస్తా. తప్పనిసరిగా వినియోగించుకుని బాగా చదువుకుని రాణించాలని విద్యార్థులను కోరుతున్నా.



"సంజయన్నా... మాది నిరుపేద కుటుంబం. తండ్రి తాగుడుకు బానిసైండు. అమ్మ కూలీ పనిచేస్తుంది. తినడానికే ఇబ్బంది పడుతున్నాం. అట్లాంటి మాకు ఇంత పెద్ద సైకిల్ గిఫ్ట్ ఇచ్చారు. ఏమిచ్చి మీ రుణం తీర్చుకోవాలి?" అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎదుట మానకొండూరు నియోజకవర్గంలోని తాడికల్ గ్రామానికి చెందిన టెన్త్ క్లాస్ విద్యార్థిని బూస అర్చన భావోద్వేగానికి లోనైంది. దీంతో బండి సంజయ్ఆమెకు ధైర్యం చెప్పారు. బాగా చదువుకోవాలని సూచించారు.

## రహదారి విస్తరణ పనుల పరిశీలన

**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**నేటి సాక్షి, పటాన్ చెరు:** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గాంధీ సర్కిల్ నుండి గోనెమ్మ దేవాలయం వరకు చేపడుతున్న రహదారి విస్తరణ, సిసి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఉదయం పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు స్వయంగా పరిశీలించారు. 1.40 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో సిసి రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా రహదారిని విస్తరిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని పాత కాలనీలో నూతన సీసీ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

## ఇందిరమ్మ ఇండ్లను నాణ్యత ప్రమాణాలతో నిర్మించుకోవాలి .

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**నేటి సాక్షి, సూర్యాపేట :** మంగళవారం ఆయన చివ్వేముల మండలం, గుంపుల తిరుమలగిరిలో పందిరి నవ్య నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇల్లు ను పరిశీలించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను ఖచ్చితమైన కొలతలతో, ప్రభుత్వం నిర్దేశించిన స్థలములోనే నిర్మించుకోవాలని, స్థానిక మేస్త్రీల తో ఇంటి నిర్మాణాలు చేపట్టాలని, ముందుగా అగ్రిమెంట్ చేసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, దానిని సద్వినియోగం చేసుకొని త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గుంపుల తిరుమలగిరి లోని ఉన్నత పాఠశాలను, ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 9 వ తరగతి కి వెళ్లి విద్యార్థులతో తెలుగు చదివించారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని, అప్పుడే మంచి ఫలితం వస్తుందని, కష్టపడే మనస్తత్వాన్ని విద్యార్థి దశ నుండే అలవాటు చేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కష్టపడి చదివితేనే భవిష్యత్తు ఉంటుందని, ఎంత కష్టపడి చదివితే, మనకు అంత ప్రతిఫలం వస్తుందని కావున ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు. ప్రైమరీ స్కూల్ లో 4,5 తరగతులకు వెళ్లి విద్యార్థులతో ఎక్కాలు చదివిం చారు, ఇంగ్లీషు, లెక్కలు చేయించారు. పిల్లలు బాగా చదివడం పై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. వంట గదిని పరిశీలించారు. వంట గదిలో వెలుతురు ఉండే విధంగా చూసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ అన్నారు. తహసిల్దార్ సంతోష్, ఎం పీడీవో ప్రకాష్ రావు, , ఎంఈఓ కళా రాణి, హెడ్మాస్టర్ బి. శైలజ, హౌసింగ్ ఏఈ ప్రేమలత, పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలి

**- జిన్నారం సిఐ నయీముద్దీన్**




**నేటి సాక్షి, పటాన్ చెరు:** శాంతియుత ప్రశాంత వాతావరణం జరుపుకోవాలని జిన్నారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నయీముద్దీన్ తెలిపారు. జిన్నారం గుమ్మడిదలలో మంగళవారం ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాబోవు వినాయక చవితి మిలాద్ ఉన్ నభి పండుగల సందర్భంగా మండలాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను, సూచనలను ఇచ్చారు. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేశారు మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు తెలియజేశారు మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు వినాయక నవరాత్రి ఉత్సవాలు చేసే నిర్వాహకులు తమ వివరాలతో తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండపాల వద్ద ఉపయోగించే విద్యుత్ ను ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్నారని తెలిపారు. విద్యుత్ సిబ్బందికి వినాయక మండప నిర్వాహకులు తమ వివరాలను తెలియజేయాలని సూచించారు . వినాయక ఊరేగింపు కార్యక్రమాలలో డీజే సౌండ్ కు అనుమతులు లేవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల ఎంపీడీవో ఉమాదేవి, ఎమ్మార్వో పరమేశం, విద్యుత్ ఎడి దుర్గాప్రసాద్, ఏఈ రవీందర్ రెడ్డి,జిన్నారం ఎస్ఐ హనుమంతు,గుమ్మడిదల ఎస్ఐ లక్ష్మీకాంత్ రెడ్డి, అన్ని మతాలకు సంబంధించిన నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు పట్టిష్ట చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పంచాయతీ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**నేటి సాక్షి,పెద్దపల్లి :**గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ శాఖ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. కోర్టు కేసులు అటెండ్ అవుతూ ప్రభుత్వానికి సానుకూలంగా తీర్పు వచ్చేలా అవసరమైన డాక్యుమెంట్ సమర్పించాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి రోజూ గ్రామాల్లో పారిశుధ్య చర్యలు జరగాలని అన్నారు. గ్రామాలలో ఎక్కడ అక్రమ నిర్మాణాలు జరగకుండా పర్యవేక్షించాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నిర్ణిత షెడ్యూల్ ప్రకారం ఓటర్ లిస్ట్ అప్ డేట్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డి ఎల్ పి ఓ లు, ఎంపీ ఓలు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## చెత్త తరలింపు వాహనాల మరమ్మత్తులో జాప్యాన్ని ఉపేక్షించేది లేదు

- నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి
- కమిషనర్ తో కలిసి వాహన షెడ్,ట్రాన్స్ ఫర్ స్టేషన్ పనితీరు పరిశీలన

**నేటి సాక్షి, వరంగల్:** చెత్త తరలింపు వాహనాల మరమ్మత్తు లో జాప్యాన్ని ఉపేక్షించేది లేదని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. బల్దియా హన్మకొండ లో ఏర్పాటు చేసిన వెహికల్ షెడ్ ను మంగళవారం కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి సందర్శించి వాహన షెడ్,ట్రాన్స్ ఫర్ స్టేషన్ పనితీరు ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ట్రాన్స్ఫర్ స్టేషన్ పనితీరు వాహనాలు మరమ్మత్తుల పురోగతిని అడిగి తెలుసుకున్న మేయర్ వెహికల్ షెడ్ ప్రాంతంలో గతం లో ఉన్న గుడిసె వాసులకు రెండు పడకల గదులు కేటాయించిన నేపథ్యంలో ఖాళీ ఐన అప్రాంతం లో వెంటనే కాంపౌండ్ వాల్ నిర్మించి ఆవరణలో గ్రీనరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, షెడ్ లో నల్లరేగడి మట్టి వల్ల బురద అయి వాహనాల రాకపోకలకు ఇబ్బంది గా ఉందని, ఈ ప్రాంతం లో మెటల్ రోడ్ వేయాలని, సులువుగా వాహనాలు సాగేలా ర్యాంప్ ఏర్పాటు చేయాలని, వాహనాలు మరమత్తులు చేయడానికి అన్ని రకాల పనిముట్లు అందుబాటు లో ఉంచి, జాప్యాన్ని నివారించి ఎప్పటికపుడు శానిటేషన్ ఇంజనీరింగ్ సమన్వయం తో పనిచేస్తూ వాహనాల మరమత్తులో ఆలస్యం లేకుండా, చెత్త తరలింపులో జాప్యం జరగకుండా చూడాలని, షెడ్ లో పనిచేసే మెకానిక్ లు సిబ్బందికి కనీస మౌలిక సదుపాయాలైన మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. సి సి కెమెరా లను పరిశీలించిన మేయర్ మరిన్ని.సి సి కెమెరాలు ఏర్పాటు.చేసి షెడ్ లో భద్రతను మరింత బలోపేతం చేయాలన్నారు. రామ్ పూర్ డంపు సైట్ వద్ద ఇద్దరు పంక్చర్ మెకానిక్ లను ఏర్పాటు చేసి చెత్త తరలింపు వాహనాలు నిలిచిపోకుండా చూడాలన్నారు. వెహికల్ షెడ్ లో నిలిపి ఉన్న వాహనాల నుండి బ్యాటరీలు ఎత్తుకెళుతున్నారని తమ దృష్టికి వచ్చిందని వెంటనే పోలీస్ లకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసేవిధం గా చూడాలని, బ్యాటరీ లకు లాక్ సిస్టం ఏర్పాటు చేయాలని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి సి హెచ్ ఓ రమేష్ ఇంచార్జి ఎస్ ఈ ,సిటీ ప్లానర్ మహేందర్ రవీందర్ రాడేకర్ ఈ ఈ లు రవికుమార్ మాధవి లత ఏ సి పి ప్రశాంత్ డి ఈ శివానంద్ సానిటరీ సూపర్ వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిసిసి లోని అన్ని మాడ్యూల్స్ సమర్థవంతంగా పని చేయాలి

- నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి
- కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి ఐసిసిసి లో వివిధ మాడ్యూల్స్ పరిశీలన



**నేటి సాక్షి, వరంగల్ :** ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ (ఐసిసిసి) లోని అన్ని మాడ్యూల్స్ సమర్థవంతంగా పని చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో గల ఐ సి సి సి కేంద్రం లో సిటీ లెవెల్ బెనిఫిట్స్ లో భాగం గా వివిధ మాడ్యూల్స్ పై దృశ్య మాధ్యమం ద్వారా నిర్వాహకులు వివరించిన

సమావేశంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఐసిసిసి లో ఉన్న అన్ని మాడ్యూల్స్ పెలికాన్ సిస్టమ్స్ వి ఎం డి లు, వెహికల్ ట్రాకింగ్ సిస్టం , జిఐఎస్ సిస్టం అన్నింటి పనితీరును దృశ్య మాధ్యమం ద్వారా పరిశీలించిన మేయర్, ఐ సి సి సి పనితీరును మెరుగుపరచడానికి తగు సూచనలు చేస్తూ ఐసిసిసి లో ఉన్న డేటాను జీడబ్ల్యూఎంసి ఏ విధంగా ఉపయోగించుకోవాలో, మరింత సమర్థంగా డేటాను ఏ విధంగా సేకరించాలో పలు అంశాలపై తగు సూచనలు చేశారు. సమయానుకూలంగా వివిధ అంశాలను అప్డేట్ చేయాలని, కొన్ని కాంపోనెంట్స్ సరిగా లేవని, వాటిని సవరించాలని, జి ఐ ఎస్ కు సంబంధించిన అన్ని మ్యాపులను అప్డేట్ చేయాలని, నీటి సరఫరా, డ్రైనేజీ నెట్ వర్క్ కు సంబంధించిన జీ ఐ ఎస్ లేయర్స్ ను పరిశీలించిన మేయర్, కమిషనర్ సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి సి హెచ్ ఓ రమేష్ ఇంచార్జి.ఎస్ ఈ,సిటీ ప్లానర్ మహేందర్,రవీందర్ రాడేకర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ మాధవి లత డి ఈ కార్తీక్ రెడ్డి ఐసిసిసి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
బుధవారం 27 ఆగస్టు 2025 కరీంనగర్


# టీమ్ఇండియా ఫ్యాన్స్‌కు బంపర్ ఆఫర్




## ఆసియా కప్ మ్యాచ్‌కు 'ఫ్రీ ఎంట్రీ'

టీమ్ఇండియా ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్. 2025 హాకీ ఆసియా కప్ టోర్నమెంట్‌కు ఉచితంగా పాసులు పొందే అవకాశం దక్కనుంది. ఈ ప్రతిష్ఠాత్మకమైన టోర్నీకి ఈసారి భారత్ ఆతిథ్యం ఇస్తోంది. ఆగస్టు 29న ప్రారంభం కానున్న టోర్నీ సెప్టెంబర్ 7న ఫైనల్ మ్యాచ్‌తో ముగుస్తుంది. ఈ మ్యాచ్‌లన్నీ బిహార్ వేదికగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో టోర్నీకి అభిమానులకు ఉచిత ప్రవేశం కల్పించాలని హాకీ ఇండియా నిర్ణయించింది. బిహార్‌లోని రాజ్‌గిర్ హాకీ స్టేడియంలో ఆసియా కప్ మ్యాచ్‌లు జరుగుతాయి. దేశంలో హాకీకి మరింత ప్రాధాన్యం కల్పించాలన్న ఉద్దేశంతో హాకీ ఇండియా ఫ్రీ ఎంట్రీ కల్పించనుంది. ఈ మేరకు అభిమానులు వెబ్‌సైట్ ద్వారా ఆసియా మ్యాచ్‌లకు ఉచిత పాసులు పొందవచ్చని హాకీ ఇండియా పత్రికా ప్రకటనలో తెలిపింది. ఈ ప్రాసెస్ ముగిసిన తర్వాత, ఎంట్రీ లభించిన అభిమానులకు వర్చువల్ టికెట్ ఇవ్వనున్నట్లు పేర్కొంది. అభిమానులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ప్రక్రియను అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది. పురుషుల ఆసియా కప్ టోర్నీని రాజ్‌గిర్‌లో నిర్వహించడం భారత హాకీకి ఒక చరిత్రాత్మకం అని హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ తుర్కి అన్నారు. అలాగే ప్రతి అభిమాని ఈ జర్నీలో భాగం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. కుటుంబాలు, విద్యార్థులు, యువ ఆటగాళ్లు ప్రపంచ స్థాయి హాకీని ప్రోత్సహించడానికే ఫ్రీ ఎంట్రీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దీని ముఖ్య అదే అని చెప్పారు. అలాగే దేశంలో హాకీ క్రీడను ప్రోత్సహించడానికి తామెంతో కృషి చేస్తామని అన్నారు. ఇది ఒక ఆట మాత్రమే కాదని, ఇది ఒక క్రీడా సంబ రం అని పేర్కొన్నారు. 2026 హాకీ వరల్డ్?కప్? టోర్నమెంట్ కూడా క్వాలిఫయర్ రౌండ్?లోనే జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఆసియా కప్?లో విజేతగా నిలిచిన జట్టుకు 2026 వరల్డ్?కప్?నకు నేరుగా అర్హత లభిస్తుంది. ఈ టోర్నీలో మొత్తం 8 జట్లు పాల్గొననున్నాయి. ఈ ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించి పోటీలు నిర్వహిస్తారు. అయితే ఈ టోర్నీలో పాకిస్థాన్, ఒమన్ జట్లు కూడా పాల్గొనాల్సి ఉంది. అయితే ఇటీవల భారత్- పాక్ దేశాల మధ్య ఉద్రిక్తతల వల్ల పాకిస్థాన్ టోర్నీ నుంచి వైదొలిగింది. పాకిస్థాన్ జట్టు భారత్?కు వచ్చి ఇక్కడ ఆడేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినప్పటికీ, పాక్ భద్రతా కారణాలు సాకుగా చూపించి టోర్నీ నుంచి స్వయంగా వైదొలిగింది. భారత్ వాళ్లను ఎప్పుడూ తిరస్కరించకపోయినా, పాకిస్థాన్ ఇలాంటి నిర్ణయం తీసుకుందని రీసెంట్?గా హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ కుమార్ టిర్కీ తెలిపారు. ఆసియా కప్ కోసం 18 మంది సభ్యుల జట్టును భారత్ ప్రకటించింది. స్టార్ ప్లేయర్ హర్మ్‌ప్రీత్ సింగ్ జట్టుకు కెప్టెన్సీన్‌గా వ్యవహరించనున్నాడు.

## ఇద్దరిని రిలీజ్ చేయనున్న బెంగళూరు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 18 ఛాంపియన్స్ అయిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వచ్చే సీజన్‌కు ముందు తమ ఆటగాళ్లలో చాలా మందిని నిలుపుకోవడం ఖాయం. అయితే, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇద్దరు ఆటగాళ్లను నిలుపుకోలేకపోతుంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం, ప్రత్యామ్నాయంగా వచ్చే ఆటగాళ్లను తదుపరి సీజన్ కోసం నిలుపుకోవచ్చు. అయితే, తాత్కాలిక ప్రత్యామ్నాయంగా ఎంపికైన ఆటగాళ్లను జట్టులో నిలుపుకోలేరు. ఆర్‌సీబీ ఇద్దరు తాత్కాలిక ప్రత్యామ్నాయాలను తీసుకువచ్చింది. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధ ముప్పు కారణంగా ఐపీఎల్ 2025 కొన్ని వారాల పాటు వాయిదా పడింది. ఫలితంగా, జాకబ్ బెథెల్, లుంగి ఎన్గిడి ఫైనల్ మ్యాచ్‌లకు అందుబాటులో లేరు. ఇంతలో, ఆర్‌సీబీ ఇద్దరు తాత్కాలిక ప్రత్యామ్నాయాలను ఎంపిక చేసింది. ఐపీఎల్‌లో చివరి రెండు మ్యాచ్‌లలో ఆర్‌సీబీ తరపున ఆడిన జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజ్జరబానీని కూడా జట్టు నుంచి తొలగించనున్నారు. ఎందుకంటే, ముజ్జరబానీని తాత్కాలిక ప్రత్యామ్నాయంగా ఎంపిక చేశారు. అతన్ని నిలుపుకోలేరు. స్వదేశానికి తిరిగి వచ్చిన జాకబ్ బెథెల్ స్థానంలో న్యూజిలాండ్ వికెట్ కీపర్ టిమ్ సీఫెర్ట్‌ను ఆర్‌సీబీ ఎంపిక చేసింది. అయితే, తాత్కాలిక ప్రత్యామ్నాయంగా ఎంపికైన సీఫెర్ట్‌ను జట్టులో నిలుపుకోలేరు. అందువల్ల, ఆర్‌సీబీ వచ్చే సీజన్‌కు బ్లెస్సింగ్ ముజారబాని, టిమ్ సీఫెర్ట్‌లను నిలుపుకోలేకపోతుంది.



## భారత్‌ను ఓడిస్తాం

### పాకిస్తాన్ పేసర్ హారిస్ రవూఫ్ సంచలన ప్రకటన

హారిస్ రవూఫ్ పేరు వినగానే క్రికెట్ ఫ్యాన్స్‌కు గుర్తుకు వచ్చేది ఫాస్ట్ బౌలింగ్‌తో మైదానంలో అతను చేసే హల్చల్. 2025 ఆసియా కప్‌నకు ముందు భారత్, పాకిస్తాన్ మధ్య జరిగే బిగ్ మ్యాచ్ కోసం ప్రపంచం అంతా ఎదురుచూస్తోన్న సమయంలో.. రవూఫ్ సంచలన ప్రకటన చేశాడు. దీంతో భారత్, పాక్ మ్యాచ్ ఉత్సాహాన్ని మరింత హీటెక్కించిందని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మరోవైపు మాత్రం నెటిజన్లు తీవ్రంగా ఈ బౌలర్‌పై మండిపడుతున్నారు. ఇదిలా ఉండగా, సెప్టెంబర్ 14న జరిగే మ్యాచ్‌కు ముందు, పాకిస్తాన్ పేసర్ హారిస్ రవూఫ్ మాటల యుద్ధానికి దిగాడు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియోలో, ఆసియా కప్ సమయంలో భారత్‌పై పాకిస్తాన్ రెండు మ్యాచ్‌లలో (ఒకటి గ్రూప్ దశలో, మరొకటి నాకౌట్ దశలో) ఆడగల అవకాశాల గురించి ఒక అభిమాని రవూఫ్‌ను అడిగాడు. ఏమాత్రం సంకోచించకుండా, అతను " రెండూ మావే, ఇన్షా అల్లాహ్" అని బదులిచ్చాడు. రవూఫ్ స్పందించిన తీరు చూస్తే, భారత్‌తో రెండు మ్యాచ్‌ల్లో తలపడితే మ్యాచ్‌ను సులభంగా గెలుస్తామని అతను భావిస్తున్నాడని స్పష్టంగా తెలుస్తుంది. కానీ చరిత్ర ఎవరికీ అందరికీ తెలిసిందే. గత కొన్ని పెద్ద టోర్నమెంట్లలో, పాకిస్తాన్ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ప్రతి సందర్భంలోనూ జట్టు అవమానానికి గురైంది. ఇటువంటి పరిస్థితిలో, భారతదేశంపై హారిస్ రవూఫ్ ఆత్మవిశ్వాసం కాదు, హారిస్ రవూఫ్ ఆటతీరు ఫలితాన్ని నిర్ణయిస్తుంది. బంగ్లాదేశ్ జట్టుపై ఇటీవల నిరాశపరిచిన సిరీస్ ఓటమి తర్వాత ఈ టోర్నమెంట్‌లోకి పాక్ ప్రవేశిస్తోంది. దీని కారణంగా వారి నైతికత తక్కువగా ఉంది. మరోవైపు, భారత జట్టు శుభ్‌మాన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, జస్‌ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్ వంటి స్టార్లతో కూడిన బలమైన జట్టుతో వస్తోంది. ఇటువంటి పరిస్థితిలో, టీమ్ ఇండియాను ఓడించడం పాకిస్తాన్‌కు అంత సులభం కాదు. దీని కోసం వారికి మొత్తం జట్టు ఆటగాళ్ల నుంచి 100 శాతం ప్రయత్నాలు అవసరం. 2025 ఆసియా కప్ గ్రూప్ దశలో, భారతదేశం సెప్టెంబర్ 10న ఆతిథ్య యూఏఈతో తన మొదటి మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 14న భారత్ వర్సెస్ పాకిస్తాన్ జట్లు, సెప్టెంబర్ 19న ఒమన్‌తో తలపడనున్నాయి. ప్రతి గ్రూప్ నుంచి 2 జట్లు సూపర్ 4 కి అర్హత సాధిస్తాయి. కాబట్టి భారత్ వర్సెస్ పాకిస్తాన్ మళ్ళీ ఆడటం చూసే అవకాశం ఉంది. రెండు జట్లు బాగా రాణిస్తే, ఈ రెండు జట్లు సెప్టెంబర్ 28 న జరిగే ఫైనల్లో కూడా ఒకదానితో ఒకటి తలపడవచ్చు. చారిత్రాత్మకంగా ప్రపంచ కప్‌లు, ఆసియా కప్‌లలో పాకిస్తాన్‌పై భారత జట్టు మెరుగైన జట్టుగా నిలిచింది. బహుళ-జాతీయ టోర్నమెంట్లలో చాలా మెరుగైన రికార్డును కలిగి ఉంది. ఆసియా కప్‌లో భారత్ 19 మ్యాచ్‌లలో 10 గెలిచింది. పాకిస్తాన్ 6 గెలిచింది. 3 మ్యాచ్‌లు రద్దు అయ్యాయి. కాబట్టి, ఈసారి బలమైన భారత జట్టును సవాలు చేయడానికి పాకిస్తాన్‌కు ఆత్మవిశ్వాసం కంటే ఎక్కువ ప్రదర్శన అవసరం. గత ఏడాది కాలంగా భారత్ అద్భుతంగా ఆడింది. కాబట్టి, భారత జట్టు పూర్తి విశ్వాసంతో మైదానంలోకి దిగుతుందని గమనించాలి. ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన టీ20 సిరీస్ గెలిచిన తర్వాత పాకిస్తాన్ జట్టు నైతికత చాలా ఎక్కువగా ఉంటుంది. ఇటువంటి పరిస్థితిలో, హారిస్ రౌఫ్ ప్రకటన సరైనదో కాదో మ్యాచ్ తర్వాతే తెలుస్తుంది.

## బంగారు పతకం కైవసం చేసుకున్న మీరాబాయి చాను



టోక్యో ఒలింపిక్స్ రజత పతక విజేత మీరాబాయి చాను కామన్ వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్స్‌లో బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న ఈ పోటీల్లో భాగంగా ఆమె సోమవారం మొత్తం 193 కిలోల (84 కిలోలు ం 109 కిలోలు) బరువును ఎత్తింది. టోటల్, స్నాచ్, క్లీన్ అండ్ జెర్క్ రికార్డులను మీరాబాయి చాను బద్దలు కొట్టింది. మహిళల 48 కిలోల విభాగంలో ఆమె ప్రథమ స్థానంలో నిలిచింది. 84 కిలోల తన ప్రారంభ స్నాచ్ ప్రయత్నంలో మీరాబాయి కాస్త అసౌకర్యానికి గురైంది. ఆమె కుడి మోకాలిలో నొప్పి రావడంతో ఇబ్బందిపడింది. కానీ ఆమె తన పట్టువిడవకుండా రెండో ప్రయత్నంలో దీన్ని క్లియర్ చేసింది. అయితే 89 కిలోల మూడో ప్రయత్నంలో ఆమె విఫలమైంది. తదుపరి ప్రయత్నంలో ఆమె క్లీన్ అండ్ జెర్క్‌లో ఏకంగా 105 కిలోల బరువును ఎత్తింది. తరువాత దాన్ని109 కిలోలకు పెంచింది. అయితే 113 కిలోల చివరి ప్రయత్నాన్ని ఆమె పూర్తి చేయలేకపోయింది. అయితే టోటల్, స్నాచ్, క్లీన్ అండ్ జెర్క్ రికార్డులను బద్దలుగొట్టిన ఆమె గోల్డ్?ను కైవసం చేసుకుంది. మలేషియా క్రీడాకారిణి ఐరీన్ హెన్రీ 161 కిలోలు (73 కిలోలు ం 88 కిలోలు) ఎత్తి రజతం గెలుచుకుంది. వేల్స్? క్రీడాకారిణి నికోల్ రాబర్ట్స్150 కిలోలు ఎత్తి (70 కిలోలు ం 80 కిలోలు) కాంస్యం సాధించింది. 31 ఏళ్ల మీరాబాయి పారిస్ ఒలింపిక్స్‌లో ఆడిన తర్వాత 49 కిలోల విభాగం నుంచి దిగువకు వచ్చింది. అయితే ఇకపై ఈ విభాగం ఒలింపిక్స్‌లో కనిపించదు. మీరాబాయి చాను గత ఆగస్టులో పారిస్ ఒలింపిక్స్‌లో 4వ స్థానంలో నిలిచింది. ఆ తర్వాత ఆమె మళ్లీ పోటీపడటం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. 48 కిలోల వెయిట్?లిఫ్ట్? విభాగంలో ఆమె ప్రపంచ ఛాంపియన్‌షిప్ టైటిల్ సహా 2 కామన్వెల్త్ గేమ్స్ పతకాలు గెలుచుకుంది. అయితే ఆమె 2018 నుంచి ఈ విభాగంలో పోటీ పడలేదు. ఇంగ్లాండ్ వేదికగా 2022 ఆగస్టులో జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను భారత్‌కు బంగారు పతకం అందించింది. 49 కిలోల విభాగంలో స్టార్ వెయిట్ లిఫ్టర్ 201 కేజీల బరువు ఎత్తి అగ్రస్థానంలో నిలిచి స్వర్ణం సాధించింది. కాగా చానుపై హాలీవుడ్ స్టార్, 'థోర్' సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన క్రిస్ హేమ్స్‌వర్త్ ప్రశంసలు కురిపించారు. ఇందుకు ఆమె యోగ్యురాలు అంటూ కొనియాడారు. పసిడి పతకం సాధించిన అనంతరం చాను ఇందుకు సంబంధించిన ఫొటోలను తన ట్విటర్ ఖాతాలో పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో బరువులు ఎత్తడాన్ని ఉద్దేశిస్తూ సౌరభ్ సిన్హా అనే యూజర్ ఆమె ట్వీట్‌ను ట్యాగ్ చేస్తూ, 'థోర్ తన సుత్తిని వదులుకునే సమయం వచ్చింది' అంటూ ట్వీట్ చేశాడు. దాన్ని క్రిస్ హేమ్స్‌వర్త్ ట్విటర్ ఖాతాకు ట్యాగ్ చేశాడు. కాగా దీనిపై హాలీవుడ్ స్టార్ స్పందిస్తూ, సిక్కింకు చెందిన చానును ప్రశంసించారు. 'ఆమె యోగ్యురాలు. కంగ్రాట్స్ సైఖోమ్. నువ్వో లెజెండ్' అంటూ ట్వీట్ చేశారు. థోర్ సినిమాల్లో ప్రత్యేకమైన సుత్తితో హేమ్స్‌వర్త్ కనిపించిన విషయం తెలిసిందే. ఆ సుత్తిని ఎత్తగల ప్రత్యేక శక్తులు అతడికే ఉంటాయి.

## లేడీ పోలీస్ ఆఫీసర్‌కి ఫుల్ ఫ్యాన్ ఫాలోయింగ్



జైపూర్ క్రీడాకారులు క్రీడా పోటీలలో నిరంతరం బంగారు పతకాలు సాధిస్తున్నారు. జైపూర్‌కు చెందిన కచ్నార్ చౌదరి రీసెంట్‌గా చెన్నైలో జరుగుతున్న సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో 15.75 మీటర్ల దూరంతో షాట్‌పుట్‌లో బంగారు పతకాన్ని గెలుచుకుంది. అంతకుముందు ఆమె రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లో 14.98 మీటర్లతో స్వర్ణం గెలుచుకుంది. సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో ఆమె ఆట మరింత మెరుగుపడింది. అయితే, ఆమె ఇంకా తన అత్యుత్తమ ప్రతిభను సాధించలేకపోయింది. ఇది ఆమెను ఒలింపిక్స్ రేసులో ఉంచుతుంది. కాచ్నార్ కాకుండా రాజస్థాన్‌కు చెందిన నలుగురు క్రీడాకారులు సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో టాప్-10లో చోటు దక్కించుకున్నారు. అమెరికాలో జరిగిన ప్రపంచ పోలీస్ క్రీడలలో, కచ్నార్ చౌదరి షాట్‌పుట్‌లో 14.98 మీటర్లతో స్వర్ణం , డిస్కస్ త్రోలో రజత పతకాన్ని గెలుచుకున్నారు. రాష్ట్ర అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో కచ్నార్ 18.41 మీటర్ల జాతీయ రికార్డు కంటే కేవలం 3.5 మీటర్ల వెనుకబడి బంగారు పతకాన్ని కూడా గెలుచుకుంది. కచ్నార్ వరుసగా రెండుసార్లు ప్రపంచ పోలీస్ క్రీడలలో పతకాలు సాధించింది. ప్రపంచ పోలీస్ క్రీడల్లో 70 దేశాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. దీనితో పాటు అమెరికాలోని అలబామాలోని బర్మింగ్‌హామ్‌లో జరిగిన ప్రపంచ పోలీస్ , ఫైర్ గేమ్స్‌లో కచ్నార్ చౌదరి బంగారు పతకం గెలుచుకున్నారు. కచ్నార్ చౌదరి తన షాట్‌పుట్ ఆటను 9 సంవత్సరాల క్రితం ప్రారంభించారు, అప్పటి నుండి ఆమె అనేక పోటీలలో బంగారు , వెండి పతకాలను గెలుచుకుంది. కచ్నార్ చౌదరి తండ్రి పరేష్ చౌదరి కూడా షాట్‌పుట్ , డిస్కస్ త్రోయర్. చెన్నైలో జరిగిన సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల షాట్‌పుట్ ఈవెంట్‌లో సీనియర్ విభాగంలో కచ్నార్ చౌదరికి ఇది మొదటి బంగారు పతకం. ఈ పోటీలో ఆమె తన రెండవ ప్రయత్నంలో 15.41 మీటర్లు నాల్గవ ప్రయత్నంలో 15.75 మీటర్ల దూరం ప్రయాణించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఆమె ముంబైలోని రిలయన్స్ స్పోర్ట్స్ ఫౌండేషన్‌లో ప్రాక్టీస్ చేస్తోంది. కచ్నార్ చౌదరికి 19 సంవత్సరాల వయసులో రైల్వేస్‌లో ఉద్యోగం వచ్చింది. దీని తర్వాత ఆమె రాజస్థాన్ పోలీస్‌లో చేరింది. ప్రస్తుతం ఆమె రాజస్థాన్ పోలీస్‌లో సబ్-ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నారు. భారతదేశంలో వివిధ దేశాలలో జరిగిన పోలీస్ గేమ్స్ వంటి అనేక పోటీలలో ఆమె అనేక పతకాలు గెలుచుకుంది. కచ్నార్ చౌదరి ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్‌లో కూడా బంగారు పతకం గెలుచుకున్నారు. వివిధ పోటీలలో నిరంతరం పతకాలు సాధించడం ద్వారా, కచ్నార్ రాజస్థాన్ పోలీస్ పేరును ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిస్తోంది. ఆమెను అనేకసార్లు సత్కరించారు. క్రీడలతో పాటు, కచ్నార్ చౌదరి చదువులో కూడా టాపర్‌గా నిలిచింది. ఆమె 12వ తరగతిలో 90% మార్కులు సాధించి బిఎ, ఎంఎ (ఇంగ్లీష్)లో ఫస్ట్ డివిజన్ సాధించింది. ప్రస్తుతం కచ్నార్ ఎల్‌ఎల్‌బి చదువుతోంది. క్రీడలను చదువుతో సమతుల్యం చేసుకోవడం చాలా కష్టమని కచ్నార్ చౌదరి అంటున్నారు. క్రీడలు , చదువు రెండింటిలోనూ విజయం సాధించాలంటే నిరంతరం కష్టపడి పనిచేయాలి. 1999 మే 17న చురు జిల్లాలోని సుజన్‌గఢ్ పట్టణంలో జన్మించారు. కచ్నార్ చౌదరి తల్లి అనితా సింగ్ తండ్రి పరేష్ చౌదరి రాజస్థాన్ విద్యా శాఖలో పనిచేస్తున్నారు. కచ్నార్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో 1.76 లక్షల మంది, యూట్యూబ్‌లో 1 లక్ష మంది. ఫేస్‌బుక్‌లో 3.09 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. తన తొలి అంతర్జాతీయ క్రీడను 19 సంవత్సరాల వయసులో ఆడింది, అక్కడ ఆమె రాజస్థాన్ నుండి షాట్ పుట్‌లో అతి పిన్న వయస్కురాలైన అథ్లెట్. కచ్నర్ తన షాట్ పుట్ ఆట కోసం వివిధ ప్రదేశాలలో శిక్షణ పొందింది. ఆమె జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత కోచ్ వీరేంద్ర పూనియాతో కలిసి చాలా కాలం పాటు ప్రాక్టీస్ చేసింది. కచ్నర్ చౌదరి ఇప్పటివరకు 2024లో ఇంటర్-స్టేట్ నేషనల్‌లో షాట్‌పుట్‌లో 16.76 మీటర్లు చేసింది, ఇది ఆమె వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శన. 18 సంవత్సరాల వయస్సు నుండి, కచ్నర్ చౌదరి అనేక టోర్నమెంట్లలో బంగారు పతకాలు గెలుచుకుంది. ఆమె ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడలు , ఓపెన్ నేషనల్ గేమ్స్‌లో బంగారు , వెండి పతకాలు గెలుచుకుంది. 2016లో జరిగిన జూనియర్ నేషనల్ యూత్ నేషనల్‌లో కచ్నర్ బంగారు పతకాలు గెలుచుకుంది. 2018లో గౌహతిలో జరిగిన జాతీయ అంతర్-రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం గెలుచుకుంది. ఆమె 2019లో దక్షిణాసియా క్రీడలలో కాంస్య పతకాన్ని, 32వ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఇది కాకుండా, కచ్నార్ అనేక ఓపెన్ టోర్నమెంట్లలో బంగారు , వెండి పతకాలను గెలుచుకున్నాడు.



# జీ స్టూడియోకు చిరు చిత్రం డిజిటల్ రైట్స్

అనిల్ రావిపూడి చివరిగా చేసిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏకంగా 300 కోట్లు- కలెక్ట్ చేసి, ఫ్యామిలీ సినిమా సత్తా ఏంటో చాటింది. నామ్ థియేటర్ హక్కులను జీ స్టూడియోస్ సంస్థ భారీగానే దక్కించుకొని, గట్టిగానే లాభపడింది. ఇక ఇప్పుడు చిరంజీవి-అనిల్ రావిపూడి సినిమా విషయంలో కూడా హక్కులు జీ స్టూడియోస్ దక్కించుకున్నట్టు- తెలుస్తోంది. ఈ సినిమాకు మన శంకర వరప్రసాద్ గారు పండగకి వస్తున్నారు అనే టైటిల్‌ను అనిల్ రావిపూడి ఫిక్స్ చేశాడు. జీ స్టూడియోస్ సంస్థ డిజిటల్ రైట్స్‌తో పాటు- శాటిలైట్ రైట్స్‌ను కూడా ఫ్యాన్సీ ప్రైస్‌కి దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు- సమాచారం. దాదాపుగా డీల్ క్లోజ్ అయినట్లేనని, చిరంజీవి-అనిల్ రావిపూడి కెరీర్‌లోనే అత్యధిక డబ్బులు రాబట్టిన ఓటీటీ- డీల్‌గా ఇది నిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, జీ స్టూడియోస్ సంస్థ ఈ సినిమాకు సంబంధించిన హిందీ డిజిటల్ రైట్స్‌ను అమెజాన్ ప్రైమ్‌కు అమ్మేసింది. అయితే, సౌత్ శాటిలైట్, డిజిటల్ రైట్స్‌ను మాత్రం తన దగ్గరే ఉంచుకుంది. నిజానికి, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సంస్థలు ఈ సినిమా రైట్స్ దక్కించుకునే ప్రయత్నం చేశాయి. అయితే, అనిల్ రావిపూడితో ప్రస్తుతం షోస్ కూడా చేస్తున్న జీ స్టూడియోస్ సంస్థ ఫైనల్‌గా డీల్ క్రాక్ చేసింది. ఇప్పటికే ఇండస్ట్రీ సమ్మె పూర్తికావడంతో, సెప్టెంబర్‌లో కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ సినిమాను వచ్చే సంక్రాంతికి బరిలోకి దించబోతున్నారు. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు బీమ్స్ సంగీతం అందిస్తున్నాడు.



# యధావిధిగా 5న విడుదలవుతున్న ఘాటి

క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క, విక్రమ్ ప్రభు కీలక పాత్రల్లో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ డ్రామా 'ఘాటీ-'. సెప్టెంబరు 5న ఈ మూవీ విడుదల కానుంది. ఇదే రోజున రావాల్సిన 'మిరాయ్' వాయిదా పడటం అనుష్క సినిమాకు కలిసొచ్చే అంశం. ఎక్కువ థియేటర్లు దొరికే అవకాశం ఉంది. అదే సమయంలో తమిళం నుంచి వస్తున్న శివకార్తికేయన్ 'మదరాశి' పైనా మంచి అంచనాలే ఉన్నాయి. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. ప్రస్తుతం ఈ సినిమాలకే కాదు, దసరా కానుకగా రాబోతున్న చిత్రాల పైనా సమ్మె ప్రభావం పడినట్లు- తెలుస్తోంది. పవన్‌కల్యాణ్ కథానాయకుడి సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ'. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీని సెప్టెంబరు 25న విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీ-వల ఈ సినిమా విడుదల తేదీ విషయంలో కాస్త గందరగోళం నెలకొంది. ఇంకో నాలుగైదు రోజుల షూటింగ్, అది కూడా ప్యాచ్ వర్క్ మిగిలిఉందని టాక్ వినిపించింది. ఈక్రమంలో సినిమా విడుదల వాయిదా పడే అవకాశం ఉందన్నారు. కానీ, 'సువ్వి.. సువ్వి' సాంగ్ ప్రకటిస్తూ విడుదల తేదీలో ఎలాంటి మార్పూ లేదని చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇంకా నెల రోజులే సమయం ఉండటంతో వీలైనంత త్వరగా ప్రమోషన్స్ మొదలు పెట్టాలని పవన్ అభిమానులు కోరుతున్నారు. బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న 'అఖండ2: తాండవం' కూడా సెప్టెంబరు 25నే విడుదల కావాల్సిఉంది. ఈ విషయాన్ని కూడా చిత్ర బృందం ప్రకటించింది. ఇటీవల చోటుచేసుకున్న పరిస్థితుల వల్ల విడుదల తేదీపై స్పష్టమైన నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దసరా సీజన్ తప్పితే, 'అఖండ' వచ్చిన డిసెంబరులోనే 'అఖండ2' కూడా వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే బాలకృష్ణ డబ్బింగ్ కూడా పూర్తి చేశారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులకు ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉందని టాక్.



# పరమ్ సుందరి.. విమర్శలకు జాన్వీ చెక్ పెట్టిందిలా!

సిద్దార్థ్ మల్హోత్రా-జాన్వీ కపూర్ జంటగా తుషార్ జలోటా దర్శకత్వంలో 'పరమ్ సుందరి' చిత్రం అన్ని పనులు పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీ అవుతోంది. మరికొన్ని గంటల్లోనే చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో జాన్వీ కపూర్ మలయాళి యవతి పాత్రలో మెప్పించబోతుంది. దీక్షా పట్టా సుందరై దామోదరం పిళ్లై పాత్రలో జాన్వీ కనిపించనుంది. అయితే జాన్వీ కపూర్ ఇలా మలయాళ యువతి పాత్రలో నటించడంపై విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఓ హిందీ నటి మాప్రాంతానికి చెందిన అమ్మాయి పాత్రలో నటించడం ఏంటని మాలీవుడ్ నుంచి కొంత వ్యతిరేకత వ్యక్తమవుతుంది. దీనిలో భాగంగా కొంతమంది మాలీవుడ్ నటీమణులు జాన్వీని విమర్శించారు. ఆ పాత్రలో నటించే అవకాశం తుషార్ తమకు ఇవ్వకుండా హిందీ యువతికి ఇవ్వడం ఏంటని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. జాన్వీకంటే గొప్పగా తాము నటించగలమని..ఆ పాత్ర తమతోనే సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేసారు. జాన్వీ లాంటి పెద్ద కుటుంబం నుంచి వచ్చిన నటీమణులు వల్ల తమ లాంటి వారికి అవకాశం రావడం లేదని ఆవేదన చెందారు. మొత్తంగా ఈ సినారే లో జాన్వీ ఎక్కువగా హైలైట్ అయింది. తాజాగా ఈ విమర్శలకు జాన్వీ తెలివిగా ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నం చేసింది. పరమ్ సుందరి తాను కేవలం కేరళ యువతి పాత్రలో మాత్రమే కాకుండా తమిళ యువతిగాను కనిపిస్తానంది. తన మూలాలు కేరళలో లేవని...తనది కానీ, తన తల్లి శ్రీదేవి గాను మలయాళీలు కాదంది. కానీ అక్కడ సంస్కృతి, సంప్రదాయాలు తానుప్పుడూ గౌరవిస్తానని...అక్కడ వాతావరణం....క్రమశిక్షణ ఎంతో గొప్పగా ఉంటుందన్నారు. ఆ ప్రాంతానికి చెందిన అమ్మాయి పాత్రలో తాను నటించడం ఓ అదృష్టంగా పేర్కొంది.




# మిరాయ్ మరో వారం వాయిదా

హనుమాన్ సినిమాతో ఫ్యాన్ ఇండియా క్రేజ్ సంపాదించుకున్న తేజా, ఇప్పుడు మిరాయ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై విశ్వప్రసాద్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. నిజానికి, ఈ సినిమా సెప్టెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది, కానీ ఈ సినిమా ఒక వారం వాయిదా పడే అవకాశం ఉందని అంటున్నారు. ఇంకా అధికారిక సమాచారం రాలేదు, కానీ సెప్టెంబర్ 12వ తేదీన సినిమా రిలీజ్ చేయబోతున్నారు. ఈ విషయాన్ని 28వ తేదీన రిలీజ్ చేయబోతున్న ట్రైలర్‌తో పాటు- ప్రకటించనున్నారు. ఈ సినిమా పూర్తిగా కంప్యూటర్ గ్రాఫిక్స్ బేస్డ్ సినిమా. సినిమాలో సింహభాగం కంప్యూటర్ గ్రాఫిక్స్‌పై ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో, ఈ సినిమా కంప్యూటర్ గ్రాఫిక్స్ అవుట్‌పుట్ సెప్టెంబర్ 1వ తేదీ నాటికి రెడీ అవుతుందని అంచనా వేసినప్పటికీ, ఒకవేళ వాటిలో ఏమైనా కరెక్షన్స్ చేయాల్సి వస్తే, అప్పటికప్పుడు చేసి 5వ తేదీ లోపు రిలీజ్ చేయడం కష్టం కాబట్టి, కాస్త సమయం తీసుకునేందుకు సెప్టెంబర్ 12వ తేదీన ఫిక్స్ చేసుకున్నట్లు సమాచారం.

# వెంకటేశ్‌తో మరో సినిమాకు వివి వినాయక్ యత్నం

టాలీవుడ్ సీనియర్ హీరో వెంకటేష్, తన తదుపరి సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో వచ్చిన విజయాన్ని కొనసాగించాలని భావిస్తున్న వెంకీ, ఎంతో ఆలోచించి తన తదుపరి ప్రాజెక్ట్‌ను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో చేస్తున్నాడు. వెంకటేష్ - త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందబోతున్న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ఇప్పటికే ప్రారంభమైంది. సెప్టెంబర్ నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం. త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకీ చేస్తున్న తొలి సినిమా ఇదే కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇకపోతే త్రివిక్రమ్ సినిమా మాత్రమే కాకుండా, వెంకటేష్ ప్రస్తుతం ఇతర దర్శకులతో కూడా చర్చలు జరుపు తున్నారు. కొత్త కథలు వింటూ, తదుపరి ప్రాజెక్టుల కోసం పునరాలోచన చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతోంది. గతంలో వెంకటేష్‌తో 'లక్ష్మి' అనే బ్లాక్‌బస్టర్ సినిమాను తెరకెక్కించిన వి.వి. వినాయక్, మళ్లీ వెంకీ కోసం ఓ మాస్ ఎంటర్‌టైనర్ స్క్రిప్ట్ రాయిస్తున్నట్లు- సమాచారం. త్వరలోనే ఆయన వెంకటేష్‌ను కలవాలని, కథ చెప్పాలని చూస్తున్నట్లు- ఇండస్ట్రీ వర్గాల్లో టాక్. 2006లో వచ్చిన 'లక్ష్మి' చిత్రం వెంకటేష్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచింది. అప్పట్లో వీరిద్దరి కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుందని వార్తలు వచ్చినా, ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. ఇప్పుడు 19 ఏళ్ల గ్యాప్ తర్వాత, మళ్లీ అదే కాంబినేషన్ తెరపైకి వస్తుందన్న వార్తలు అభిమానుల్లో ఆసక్తిని కలిగిస్తున్నాయి. పైగా ఇది కూడా మాస్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ జానర్‌లో ఉండనున్నట్టు- సమాచారం. 'ఇంటెలిజెంట్' వంటి సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచిన తర్వాత వినాయక్ కొంతకాలం గ్యాప్ తీసుకున్నారు. హిందీలో 'ఛత్రపతి' రీమేక్ చేసినా, అది కూడా మిశ్రమ స్పందనే పొందింది. దాంతో కాస్త గ్యాప్ ఇచ్చాడు. ఇక ఇప్పుడు వెంకటేష్‌తో కాంబినేషన్ కుదిరితే, వినాయక్ తిరిగి హిట్ ట్రాక్‌లోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.




Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

- దేవరకద్రలో విద్యాశాఖ ఆధ్వర్యంలో టిఎల్ఎం మేళ
- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 26 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్ లో మంగళవారం ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో టిఎల్ఎం (టీచింగ్ లర్నింగ్ మెటీరియల్) మేళ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మధు-సూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖ ను గాలికి వదిలేసిందని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దనే ఉంచుకుని, విద్యపై అధిక దృష్టిని కేంద్రీకరించి, విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నారన్నారు. ప్రభుత్వ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి నియోజ కవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేశారని, అంతేకాక అడిగిందే తడవుగా పల్లమర్రి వద్ద ఐటిఐ (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) కాలేజ్ ను మంజూరు చేశారని, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి డిగ్రీ కాలేజీ తీసుకువచ్చామన్నారు. చిన్నచింతకుంట మండల కేంద్రానికి జూనియర్ కాలేజ్ ను తీసుకు వచ్చామని, గత పదేళ్లలో బిఆర్ఎస్ చేయలేనిది 18 నెలల కాలంలో చేసి చూపించామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం



- మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.
- తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి పిలుపు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని, తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు తయారీపై స్కూల్ విద్యార్థులకు పోటీలు నిర్వహించారు.. ఈ పోటీలో దాదాపు 700 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వయంగా మట్టి వినాయకులను స్వచ్ఛంగా తయారు చేస్తూ తమ సృజనాత్మకతను చాటారు. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు,శ్రీ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై, పోటీలో గెలుపొందన విద్యార్థులను ప్రోత్సహిస్తూ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి ప్రతిమలని పూజించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో సృజనాత్మకథను, భక్తి భావాన్ని పెంచుతూ మట్టి వినాయక ప్రతిమలను తయారు పోటీలను నిర్వహించడం గొప్ప కార్యక్రమం అన్నారు. మునుముందు మరిన్ని కార్యక్రమాలు ఉత్సవ కమిటీ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాసులు, గుండాల గోపీనాథ్ రెడ్డి, పృధ్వి, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నాలకు ప్రభువు...వినాయకుడు

- వాసవి మాత ప్రధాన అర్చకుడు తరిమళ హరి శంకర శర్మ, దేవరకద్ర, పాలమూరు జిల్లా



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 26 :** తలపెట్టిన పనులకు కలిగే విఘ్నాలను నివారించే దేవుడన్న విశ్వాసంతోనే జనులు పెళ్ళిళ్ళు, గృహ నిర్మాణాలు, విద్యాభ్యాసాలు, సంస్థల ప్రారంభాలు ఇత్యాది కార్యక్రమాలలో 'అవిఘ్నమస్తు' అంటూ తొలుత విఘ్నేశ్వరుణ్ణి పూజించడమనే సంప్రదాయం వేద కాలం నుండీ ఏర్పడింది. ఈ సందర్భాలు ఏర్పడితే సంవత్సరంలో ఎప్పుడైనా కార్యారంభంలో వినాయక పూజలు నిర్వర్తిస్తారు. కానీ 'వినాయక చవితి' కాలంలో ఈ దేవునికి గణేశోత్సవాలు అన్న పేరుతో విశేష పూజలు జరుగుతాయి. తొమ్మిది దినాలకు విస్తరించిన ఈ ఉత్సవాలు మొదట మహారాష్ట్రలో ప్రారంభమై, క్రమక్రమంగా దేశంలోని ఇతర ప్రాంతాలకు ప్రాకాయి. గణపతిని ఉద్దేశించి చేసే నవరాత్రి ఉత్సవాలను ప్రజలు సమధిక ఉత్సాహంతో జరుపుకుంటున్నారు. భిన్న భిన్న వర్గాలకు చెందిన ప్రజలు ఒక్కటిగా చేరి వినాయకుణ్ణి ఆరాధించడం ద్వారా జాతీయ సమైక్యత కూడా వృద్ధి చెందుతుంది. భాద్రపదమాసంలోని శుక్లపక్షంలో చతుర్ధి (చవితి)ని 'వినాయక చవితి' పర్వదినంగా మనం జరుపుకొంటున్నాం. ఈ చవితి నాడే గణపతి ఆవిర్భవించాడు. ఈనాడు చేసే పూజలు, ఉపాసనలు అధికఫలాలను ప్రసాదిస్తాయని పురాణాలు. ఘోషిస్తున్నాయి. భాద్రపద శుద్ధ చతుర్థినాడే శివుడు వినాయకునికి విఘ్నాలపై ఆధిపత్యమిచ్చాడు. వినాయకుని జననం గురించి పలు కథలు ప్రచారంలో ఉన్నాయి. వాటిలో ఒక ప్రసిద్ధ కథను ఇక్కడ సంగ్రహంగా ప్రస్తావించుకొందాం: పార్వతీదేవి నల్లుపిండితో ఒక బాలుని బొమ్మను చేసి దానికి ప్రాణం పోసింది. ఆ బాలుణ్ణి కైలాసగిరికి కాపలాగా పెట్టింది. ఆ బాలుడు శివుణ్ణి లోనికి రానీకుండా అడ్డుకున్నాడు. ఆగ్రహించిన శివుడు అతని శిరస్సు ఖండించాడు. తదుపరి పార్వతి ప్రార్థన మేరకు మళ్ళీ ఏనుగు శిరస్సును అతికించి ఆ బాలుణ్ణి పునర్జీవితుణ్ణి కావించాడు. విఘ్నేశ్వరుడు చవితినాడు భక్తులు సమర్పించిన భక్ష్యాలను మితిమీరి భుజించాడు. భుక్తాయాసంతో తల్లితండ్రులకు సాష్టాంగ నమస్కారం చేయజాలక శ్రమ పడ్డాడు. అది చూసి శివుని శిరోభూషణమైన చంద్రుడు పరిహసించాడు. పార్వతికి కోపం వచ్చింది. చంద్రుణ్ణి చూసిన వారికి నీలాపనిందలు కలుగుతాయని శపించింది. పిదప దేవతల ప్రార్థనలు విని శాంతించి, శాపాన్ని భాద్రపద శుద్ధ చతుర్థీ కాలానికే పరిమితం చేసింది. గజాననుణ్ణి భక్తితో ప్రార్థిస్తే ఆ దినం కూడా శాపప్రభావం ఉండదని పార్వతీదేవి అనుగ్రహించిందని పురాణగాథ.'గణపతి' పేరుతో ఏర్పడిన ఒక మతానికి 'గాణాపత్యం' అని పేరు. షణ్మతాలలో ఇదొకటి. గాణాపత్య సంప్రదాయంలో 'మహా గణపతి, హరిద్రా గణపతి, ఉచ్ఛిష్ట గణపతి, నవనీత గణపతి, స్వర్ణ గణపతి, సంతాన గణపతి' అని షడ్విధ గణపతులు ప్రశస్తి పొందారు. "బాల గణపతి, తరుణ గణపతి, భక్త గణపతి, వీర గణపతి, శక్తి గణపతి, ద్విజ గణపతి, సిద్ధి గణపతి, ఉచ్ఛిష్ట గణపతి, విఘ్న గణపతి, క్షిప్ర గణపతి, హేరంబ గణపతి, లక్ష్మీ గణపతి, మహా గణపతి, విజయ గణపతి, నృత్త గణపతి, ఊర్ధ్వ గణపతి, ఏకాక్షర గణపతి, వర గణపతి, త్ర్యక్షర గణపతి, క్షిప్రప్రసాద గణపతి, హరిద్రా గణపతి, ఏకదంత గణపతి, సృష్టి గణపతి, ఉద్దండ గణపతి, ఋణవిమోచక గణపతి, ధుంఢి గణపతి, ద్విముఖ గణపతి, త్రిముఖ గణపతి, సింహ గణపతి, యోగ గణపతి, దుర్గా గణపతి, సంకటహర గణపతి, వల్లభ గణపతి, సిద్ధిబుద్ధి గణపతి" అని ముప్పై నాలుగు విధాల గణపతులు భిన్న భిన్న రూపాలు గలవారై, భక్తుల సేవలను అందుకుంటున్నారు. గణేశునికి 21 అనే సంఖ్య ప్రీతికరమైనదట! వినాయకచవితి నాడు విశేషించి ఏక వింశతి (21) పత్రాలతో వినాయకుణ్ణి అర్చిస్తారు. ఆ పత్రాలు ఓషధి జాతులకు చెందినవి కావడం గమనార్హం. ఉత్తరేణి, జిల్లేడు, మద్ది, రావి, గన్నేరు, అడవిమొల్ల, మామిడి, జాజిమల్లె, తులసి, ఉమ్మెత్త, దానిమ్మ, గరిక, దేవదారు, రేగు, మారేడు, వాకుడు, మరువం, మాచీపత్రి, విష్ణుక్రాంతి, జమ్మి, వావిలి. ఈ 21 పత్రాల ప్రభావం గణేశతత్త్వాన్ని వివరించే గ్రంథాలలో విస్తృతంగా వర్ణితమైంది. వినాయకుని లీలావిలాసాలు బ్రహ్మ-బ్రహ్మాండ-స్కంద-మౌద్గల పురాణాలలో కీర్తితమయ్యాయి. ఈ దేవుణ్ణి స్తుతించే స్తోత్రాలు కూడా అత్యధికంగా ఉన్నాయి. గణేశగీత, గణేశ సహస్రనామ స్తోత్రం ఇత్యాది గ్రంథాలు వినాయకుని ప్రశస్తిని వివిధ రీతులలో ప్రతిపాదిస్తున్నాయి. గణేశ్వరుని శరీరంలోని అవయవాలు చూసేవారికి వింతగా కనిపిస్తాయి. ఉదాహరణకు ఆయన చెవులు చేటల వంటివి. చేట అనవసర పదార్థాన్ని, అవసరమైన పదార్థం నుంచి తొలగించడంలో సాయపడుతుంది. అలాగే, వినాయక దేవుడు భక్తుల మనోమాలిన్యం దూరం చేసి, వారిని నిర్మలచిత్తులను చేస్తాడు. ఈ రీతిగా తత్త్వజ్ఞులు వినాయకుని రూపాన్ని ఆధ్యాత్మికంగా సమన్వయం చేసి చెబుతారు వేదవ్యాసుడు లక్షశ్లోకాలు గల మహాభారతాన్ని రచించే సమయంలో వినాయకుణ్ణి వ్రాయసకాడుగా వినియోగించు కొన్నాడు. అప్పుడు భారతాన్ని వ్రాయడానికి లేఖినిగా తన రెండు దంతాలలో ఒక దంతాన్ని ఊడబెరికి ఉపయోగించాడనీ, అందువల్ల వినాయకుడు 'ఏకదంతుడ' య్యాడనీ అంటారు. గణేశోత్సవాలలో వివిధరూపాలతో తయారు చేసిన విగ్రహాలను పూజించి చివరిదినాన ఊరేగిస్తారు.

# గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం జిల్లా కలెక్టర్ పర్యటన



**నేటి సాక్షి - రాయికల్ :** జగిత్యాల జిల్లాలోని గిరిజన గ్రామాలు, తండాలలో అభివృద్ధి పనులు వేగవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. రాయికల్ మండలం జగన్నాథ్‌పూర్, నాయకపుగూడెం గ్రామాలలో మంగళవారం ఆయన పర్యటించారు. గ్రామాలలో అవసరమైన సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాల భవనాలు, అంగన్వాడీ సెంటర్లు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, కమ్యూనిటీ హాళ్లు, వాటర్ ట్యాంకులు వంటి సౌకర్యాలను గుర్తించి, తగిన అంచనాలు సిద్ధం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గిరిజన గ్రామాల అభివృద్ధి ప్రభుత్వం ప్రాధాన్యంగా చూస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి కుటుంబానికి ప్రాథమిక వసతులు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్‌కుమార్, డిపిఓ మదన్ మోహన్, పీఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు లక్మన్ రావు, ఎంపీడీవో చిరంజీవి, తహసీల్దార్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 26 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం, వెటర్నరీ శాఖ ఆధ్వర్యంలో జంతువుల పి పి ఆర్ వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గొర్ల, పశువుల కాపరులను ఎమ్మెల్యే అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన మందడి సరోజ్ రెడ్డి



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 26 :** రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, హైకోర్టు న్యాయవాది మందడి సరోజ్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. భూత్పూర్ మండలం తాటికొండ గ్రామానికి చెందిన కృష్ణంరాజు, మహమ్మద్ సలీం గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. వీరు హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మందడి సరోజ్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి గాయపడ్డ వారిని పరామర్శించారు. అలాగే వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# పంచామృతాలతో పోచమ్మ దేవికి అభిషేకాలు



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 26 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం కౌకుంట్ల, పుట్టపల్లి గ్రామాలలో మంగళవారం బోనాల పర్వదిన పండుగ వేడుకలు పురస్కరించుకొని గ్రామదేవత శ్రీ పోచమ్మ దేవి అమ్మవారికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. ప్రముఖ పురోహితులు సురేష్ స్వామి ఆధ్వరంలో వేదమంత్రాలతో, నియమ నిష్ఠలతో ఈ పవిత్ర పూజా కార్యక్రమాలను సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. దేవతామూర్తులకు ఆయా గ్రామాలలో ప్రతి ఇంటి నుంచి భక్తులు కాయ, కర్పూరాలు అర్పించారు. పోచమ్మ దేవత అనుగ్రహంతో ఆయా గ్రామాల ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భక్తులు మొక్కుకున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# శిక్షణతోనే యువత నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**నేటిసాక్షి, రాయికల్ :** యువతి, యువకులు శిక్షణ కేంద్రాల ద్వార నైపుణ్యాలను అభివృద్ధి పరుచుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్కుమార్ తెలిపారు. రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో నిరుద్యోగ యువతకు జిఎంఆర్ వరలక్ష్మి, ప్రతిమ ఫౌండేషన్ సంయుక్తంగా అందిస్తున్న ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, టైలరింగ్, హెూం ఎయిడ్ హెల్త్ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ధృవీకరణ పత్రాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత కోసం మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు, జిఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆశయాలతో స్థాపించిన ఈ భవనంలో జిఎంఆర్ వరలక్ష్మి, ప్రతిమ ఫౌండేషన్ సేవలు అమోఘమని కొనియాడారు. పలు కోర్సుల్లో శిక్షణ పొందిన నిరుద్యోగ యువత,స్వయం ఉపాధి కోర్సులతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని,నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. హెూం ఎయిడ్ హెల్త్ కోర్స్ యువతులు సేవాభావాన్ని అలవర్చుకుంటూ ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.మనోహర్, చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ ఇంచార్జీ ఏ.ఎం.రాజురెడ్డి, జిఎంఆర్ ఫౌండేషన్ ప్రోగ్రాం అధికారి సాయి శ్రీనివాస్, ప్రిన్సిపల్ మహేష్, ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ గీతారెడ్డి,ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి, జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్, నాగేంధర్, చిరంజీవి, కృష్ణవేణి, వనిత, ఏఎంసి చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, స్థానిక నాయకులు, యువతీ, యువకులకు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అల్లీపూర్ విద్యార్థిని



**నేటిసాక్షి, రాయికల్ :** జగిత్యాల జిల్లాకేంద్రంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో ఇటీవల జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో రాయికల్ మండలం అల్లీపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాకు చెందిన టి.అనూష షాట్పుట్ విభాగంలో ప్రథమ స్థానం సాధించించినట్లు హెచ్ఎం కిరణ్ తెలిపారు. దాంతో ఈనెల 30,31తేదీలలో మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ తెలిపారు . ఎంపికైన విద్యార్థినిని పీడీ క్రిష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు అభినందించారు.


# నూతన తహసిల్దార్ కి స్వాగతం పలికిన నాయకులు

## మహేశ్వరం మండల తహసిల్దార్ గా చిన్న అప్పలనాయుడు



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి తహసిల్దార్ చిన్న అప్పలనాయుడు కి మట్టి గణపతి తో స్వాగతం పలికిన నాయకులు కడల భాస్కర్... అమీర్పేట్ గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి మట్టి గణపతి విగ్రహాన్ని ఇవ్వడం జరిగింది అలాగే వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు రాజు, ఎర్ర నవీన్ కుమార్ మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఆవుల రమేష్ ఇమ్మడి ప్రవీణ్ తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# గుడిబండలో ఘనంగా పోచమ్మ బోనాలు



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 26 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం గుడిబండలో మంగళవారం గ్రామ దేవత పోచమ్మ బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది గ్రామంలో పోచమ్మ బోనాల వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే కూడా అమ్మవారి బోనాల వేడుకలను ఈ ఏడాది కూడా సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పోచమ్మ బోనాల పండుగను పురస్కరించుకొని పెద్ద ఎత్తున బోనాల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పోచమ్మ గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌని అమరేశ్వర్ రెడ్డి దంపతులు పోచమ్మ అమ్మవారికి తొలి పూజ నిర్వహించారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి రూరల్ :** మండలంలోని దుర్గ సముద్రంలో మంగళవారం కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఊరిబిండి మౌనిక మునిశేఖర్ అధికారులతో కలిసి లబ్ధి దారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నారని ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలతో పాటు మరెన్నో అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు శ్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అదేవిధంగా ఈ నెల 30 తేదిన చంద్రగిరిలో జరుగు శ్రీ శక్తి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండలం దుర్గ సముద్రం గ్రామంలో మంగళవారం తిరుచానూరు బాబూరాయలు, రవిరాయలునగరం బాబు,వెంకటమునిరెడ్డి ఢీలరు మునిలక్ష్మి, లబ్ధిదారులు, అధికారులు పాల్గొన్నారు

# మట్టి వినాయకుడు పర్యావరణ హితం



- **జోగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాల తయారి**

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** చందుర్తి మండలం జోగాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు స్థానిక చెరువు నుండి మట్టిని సేకరించి , ఉపాధ్యాయుడు మేడికాల అంజయ్య పర్యవేక్షణలో ఆనందోత్సహాల మధ్య మట్టి విగ్రహాలను తయారు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు అంజయ్య విద్యార్థులకు పర్యవరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తు,మట్టి విగ్రహాలు పర్యావరణం, సంప్రదాయం , ఆరోగ్యం, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణానికి ప్రతీక వంటిదని, ప్రకృతి మానవ సమాజానికి ఎంతో ఇచ్చిందని, ప్రకృతి పట్ల మనం కృతజ్ఞత భావం కలిగి ఉండాలని, సహజ వనరులతోనే దేవతా విగ్రహాలు తయారు చేసి పూజించాలన్నారు. కృత్రిమ రంగులు, రసాయనాలతో కూడిన విగ్రహాలు పర్యవరణానికి, జీవకోటి ఆరోగ్యానికి హాని కలుగజేస్తాయని, హానికర రసాయనాల వలన చర్మ వ్యాదులు, ప్రాణాంతక క్యాన్సర్ వంటి రోగాల బారిన పడే అవకాశం ఉందని, శుభ్రమైన నదులు, చెరువులు, కుంటలు భవిష్యత్ తరాలకి జీవానాధారం , వాటిని రక్షించుకోనే భాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ప్రతీ పండుగ మనకే కాదు ప్రకృతికి ఆనందం కలిగించాలి. ఖర్చు లేకుండా, తేలికగా నీటిలో కలిసిపోయె మట్టి విగ్రహాలు పర్యవరణానికి ఎంతో మేలు చేస్తాయని,గణేష్ పూజ ఆనందానికి ప్రతిక, ఆ ఆనందం ప్రకృతికి హాని కాకూడదు , మనం మట్టి గణేషుడిని ఎంచుకోవడం అంటే కేవలం ఒక పూజ కాదు అది మనం ప్రకృతి పట్ల కృతజ్ఞతా భావం చూపే శుభకార్యంగా భావించాలని అంజయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రాజు, ఉపాధ్యాయులు మహేశ్, గోవర్ధన్, శ్రీనివాస్, పద్మ , నర్సయ్య , విద్యార్థులు పాల్గొన్నారు.

# 25 ఎకరాల భూమి కేటాయించండి

## తాహశీల్దార్ కు బుగ్గారం రైతుల విజ్ఞప్తి



**నేటి సాక్షి - బుగ్గారం :** బుగ్గారం మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు కోసం 25 ఎకరాలకు తగ్గకుండా ప్రభుత్వ భూమి కేటాయించి చట్టబద్ధంగా అప్పగించాలని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు గ్రామాభివృద్ధి కమిటీ (విడిసి) ఆధ్వర్యంలో రైతులు విజ్ఞప్తి చేశారు. విడిసి వ్యవస్థాపక అధ్యక్షులు చుక్క గంగారెడ్డి వివరించిన ప్రకారం %-% మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా విజ్ఞాపన పత్రం పంపించామని, అలాగే మంగళవారం స్థానిక తహసీల్దార్ కు కూడా రైతులతో కలిసి వినతి పత్రం అందజేశామని తెలిపారు.

### తీరని రైతుల కష్టాలు

ఈ సందర్భంగా చుక్క గంగారెడ్డి మాట్లాడుతూ బుగ్గారంలో ఇప్పటివరకు సరైన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లేక రైతులు ప్రతీ పంట కాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆరు గాలం శ్రమించి పండించిన ధాన్యం నిల్వ చేయడానికి, తూకం వేసేందుకు, రవాణా చేసేందుకు తగిన సదుపాయాలు లేకపోవడంతో వానలు, ఎండలు, వడగళ్ల వర్షాల బారిన పడి నష్టాల పాలవుతున్నారు. ధాన్యం ఆరబెట్టడానికి కూడా స్థలం లేక రైతులు ఎన్నో కష్టాలు పడుతున్నార'ని తెలిపారు.

ఊరగట్టు ప్రాంతంలో భూమి కేటాయింపు అవసరం రైతుల కోసం బుగ్గారం సమీపంలోని ఊరగట్టు ప్రాంతంలో కనీసం 25 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి, ఆ భూమిని విడిసి కి అప్పగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పంట రాకముందే ప్రభుత్వం ఆర్థిక సాయంతో ఆ భూమిని చదును చేస్తే వరి కొనుగోలు కేంద్రం బాగుంటుందని సూచించారు.

### రాజకీయాలకు అతీతంగా సహకారం కోరిన విడిసి

'గ్రామాభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు విడిసి కి సహకరించాలి. రైతుల సమస్యలు పరిష్కారమైతేనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుంది. ఈ డిమాండ్ నెరవేరితే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఈ ప్రాంత రైతులు చిరకాలం గుర్తుంచుకుంటార'ని గంగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో విడిసి వ్యవస్థాపక అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దనవేని రాగన్న, అధ్యక్షులు నక్క చంద్రమౌళి, సహాయ కార్యదర్శి కళ్లెం నగేష్, రైతులు మసర్తి రాజిరెడ్డి, మాదాసు చంద్రయ్య, పరుమాల చిలుకయ్య, పొలంపల్లి మల్లేశం, కేతి చిలుకయ్య, గట్టు ప్రవీణ్, ఏలేశ్వరం గౌరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల ప్రభుత్వం ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ

- **సదరన్ క్యాంపుల్లో దివ్యాంగులను ఇబ్బంది పెట్టవద్దని ఈ ఎన్ టీ వైద్యులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సలహా.**



**నేటి సాక్షి - నంద్యాల :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్హులైన దివ్యాంగులందరికి సదరన్ క్యాంపుల ద్వారా మెడికల్ సర్టిఫికెట్ ఇచ్చి నెలకు రూ. 6 వేల పెన్షన్ అందిస్తున్నారని, కొందరు ఈ ఎన్ టీ వైద్యుల అలసత్వం వల్ల సదరన్ క్యాంపుకు వచ్చిన దివ్యాంగులు ఇబ్బంది పడుతున్నారని, ఇలా చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం ఎలా నెరవేరుతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మంగళవారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సదరన్ క్యాంపుకు వచ్చే వికలాంగులను ఎందుకు తిప్పుకుంటున్నారని, స్లాబ్ బుక్ చేసుకోని ఆ తేదీననే వస్తే ఎందుకు పరీక్షలు చేయడం లేదని, కడప రిమ్స్ హాస్పిటల్ కు ఎందుకు రెఫర్ చేస్తున్నారని ప్రభుత్వ ఈ ఎన్ టీ డాక్టర్ ను ఎంపీ డాక్టర్ ప్రశ్నించారు. ఈ ఎన్ టీ విభాగంలో అవసరమైన ఆధునిక ఆడియో పరికరాలకు ఎంపీ నిధులు కేటాయిస్తానని, వారిని ఇబ్బంది పెట్టవద్దని, దివ్యాంగులను మీరు ఇబ్బంది పెడితే ప్రభుత్వంకు చెడ్డపేరు వస్తుందని, జాగ్రత్తలు తీసుకోవాలని ఆసుపత్రి వైద్యులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సూచనలు చేశారు. ఎంపీ శబరి వెంట ఆసుపత్రిలో మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మదన్ మోహన్, ఆర్ ఎం ఓ డాక్టర్ వెంకటకృష్ణ, ఈ ఎన్ టీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జై బాకౌశల్, డాక్టర్ సాహెల్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, రైల్వే జోనల్ వినియోగదారుల మెంబర్ ఎ. వెంకటరంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించిన ఎస్పి



## ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:( గుండ ప్రశాంత్ గౌడ్ ):** వార్షిక తనిఖీల్లో భాగంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ మంగళవారం రోజున జగిత్యాల రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేశారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్ క్రైం రికార్డు ప్రాపర్టీ రిజిస్టర్ పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు.సర్కిల్ పరిదిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. %ూౄా% ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. 5%ం% ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని,5%ం% ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు.సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల పరిరక్షణకు ఆయా ఎస్సై ల ద్వారా చర్యలు తీసుకోవాలని సుధాకర్ కి సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సూచించారు. సర్కిల్ పరిదిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఆఫీస్ ఆవరణలో ఎస్పీ మొక్కను ను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రఘు చందర్,%ణజ=దీ% ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్ ఎస్సై లు సధాకర్, సుధీర్ రావు,గీత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# యూరియా కొరతతో రోడ్డు మీద ధర్నా

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతతో ఇబ్బంది పడుతున్న రైతుల పక్షాన పోరాటం కోసం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటి మరియు పురపాలక శాఖ మంత్రి వర్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు మాజీ మంత్రి వర్యులు శ్రీ కొప్పుల ఈశ్వర్ ఆదేశాల తో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద ధర్నా మరియు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గోస్కుల జలందర్, మండల కోఆర్డినేటర్ బోయపోతు గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధత తో నెలకొన్న యూరియా కొరత పట్ల పాలకులు దృష్టి పెట్టి రాష్ట్రంలోని రైతులందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా యూరియా అందజేయాలని లేనియెడల కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతుల తిరుగుబాటు తప్పదని ,రైతుల పక్షాన బిఆర్ఎస్ పోరు బాట పడుతుందని తెలియజేశారు. గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు నేతృత్వంలో యూరియా కొరత లేకుండా రైతులు ఇబ్బంది పడకుండా ఉన్నారని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా కొరతతో రైతులు చెప్పులు లైన్ లో పెట్టి యూరియా కోసం పడిదాపులు కాస్తున్నారని మాట్లాడారు, కెసిఆర్ రైతు పక్షపాతిగా ఉన్నారని , కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో రైతులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు ,మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు , మహిళలు మరియు యువ రైతులు పాల్గొన్నారు.



# అర్హులైన వారందరికీ తక్షణమే రుణాలు మంజూరు చేయాలి




- ప్ర జా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసిన బీజేపీ చిలుకూరు మండల పార్టీ ,
- ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాల్లో

### వినతి పత్రాలు అందజేత

**నేటి. సాక్షి.రిపోర్టర్.....చిలుకూరు :** జిల్లా మండల పార్టీల అధ్యక్షులు శ్రీమతి చల్లా శ్రీలత రెడ్డి, పారెల్లి మహేష్ ఆదేశాల మేరకు చిలుకూరు మండలంలో లిమండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసులో ఎంపిడిఓ ఆఫీస్ సూపరిడెంట్ శ్రీ ప్రతాప్ సింగ్ ని కలిసి రాజీవ్ యువ వికాసం పేరిట దరఖాస్తుదారులకు అర్హులైన వారందరికీ తక్షణమే రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, మహలక్ష్మి పేరిట ఇచ్చే వంటగ సిలిండర్లో రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ అమౌంట్ 312 కేవలం రెండు సిలిండర్కు మాత్రమే పద్దావని మిగతా 4 సిలిండర్ పడలేదని అన్నిటికీ వేయాలని డిమాండ్ చేశారు, గృహ జ్యోతి ఉచిత విద్యుత్ దరఖాస్తులు కూడా పెండింగ్లో ఉన్న వాటిని వెంటనే మంజూరు చేసి వారిని లబ్ధిదారులు చేయాలని డిమాండ్ చేశారు, మరియు లిఎమ్మార్వో ఆఫీసులో డిప్యూటీ తాహాసిల్దారు నాసిని కరణ శ్రీ నీ కలిసి ఇందిరమ్మ ఇండ్లకు వెంటనే నిధులు మంజూరు చేసి దరఖాస్తుదారుల ఖాతాలో వెయ్యాలని డిమాండ్ చేశారు చిలుకూరు నుండి బేతవోలు రోడ్డులో నక్కల తూము బ్రిడ్జిని వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎన్నికల కన్వీనర్ శ్రీ తిపిరిశెట్టి బసవయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ మోదుగు శ్రీనివాసరెడ్డి, జిల్లా పార్టీ సభ్యులు బత్తిని శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి కొండ శ్రీను, రామినేని నరసింహ వర్మ ఉపాధ్యక్షులు వన్నాపురం సతీష్, కిసాన్ మోర్చా నాయకులు కోదారు రాము, కందరబోయిన సైదులు దళిత మోర్చా నాయకులు మీసాల మట్టయ్య, యువమోర్చా నాయకులు మేకపోతుల నవీన్ తదితరులు పాల్గొన్నారు

# మహిళల భద్రతకు అండగా...."షీ-టీం"

- కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు "షీ-టీం"పై అవగాహన

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జున రెడ్డి అధ్యక్షతన షీ-టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో షీ-టీం ఏఎస్ఐ. తబిత మాట్లాడుతూ, బాలికలు, మహిళలు తమ భద్రత కొరకు షీ-టీం ఉపయోగించుకోవాలని " పిలుపునిచ్చారు. సివిల్ డ్రెస్‌లో పనిచేసే పోలీసులతో ఈ టీమ్ ఉంటుందని, వీరు ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటారని, మహిళలు తమ స్వేచ్ఛకు, గౌరవానికి భంగం కలుగుతున్నప్పుడు 100, సెల్ : 8712670235 (నల్గొండ) ఫోన్ నంబర్ల ద్వారా, వాట్సాప్ ద్వారా వీరిని సంప్రదించవచ్చని ఆమె తెలిపారు. తెలంగాణ పోలీస్ విభాగం ఏర్పరచిన ప్రత్యేక బృందం రోడ్డుమీద, బస్సులలో, పబ్లిక్ ప్లేసులలో మహిళలపై వేధింపులను అరికట్టేందుకు నిరంతరం అందుబాటులో ఉంటుందని ఆమె పేర్కొన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జున రెడ్డి మాట్లాడుతూ, పోలీసుల నిఘా, ట్యాబ్‌లు, మొబైల్ ద్వారా రికార్డింగ్, సిసి టివి మొదలైన వాటి ఆధారంగా నేరగాళ్లను ఈ బృందం గుర్తిస్తుందని, మహిళలు ఫిర్యాదు చేయకపోయినా, వారు స్వయంగా నేరగాళ్లను గుర్తించి చర్యలు తీసుకుంటుందని, మహిళల భద్రత ప్రతిఒక్కరి బాధ్యత అని, మంచి సమాజం కోసం మనందరం కలిసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ-టీం ఎస్.ఐ. వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ. షరీఫ్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పీసీసీ చీఫ్ వ్యాఖ్యలపై భగ్గు మన్న బిజెపి శ్రేణులు

## భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో మహేష్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం



**నేటి సాక్షి,గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో గన్నేరువరం బిజెపి మండల పార్టీ నాయకులు కార్యకర్తలు భగ్గుమన్నారు మహేష్ గౌడ్ వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం రోజున గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి రాజీవ్ రహదారిపై ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్, కరివేద మైపాల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, ఏలేటి చంద్రారెడ్డి, పుల్లెల రాము, బండి తిరుపతి, అటికేం రామచంద్రం గౌడ్, నందికొండ సురేందర్, పైడి మహేందర్, గాద వెంకన్న, కాంతాళ రాజిరెడ్డి బుర్ర మల్లేశం శ్రీధర్ రావు గట్టు కిషన్ వంగల రాజిరెడ్డి వడ్ల తేజ్ దుర్సేటి అజయ్ చరణ్ నాంపల్లి సాయిరాం షేక్ మొహమ్మద్ మాజిద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

# మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

## మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ సర్దార్ నగర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మట్టి గణపతిని పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ మాట్లాడుతూ.. మట్టి గణపతిని పూజిద్దాం పర్యవరణాన్ని కాపాడుదాం అంటూ విద్యార్థిని విద్యార్థుల కు మట్టి గణపతులను పంపిణీ చేయడం జరిగింది ప్రతి ఒక్కరు కూడా మన పర్యావరణం మన ఆరోగ్యంగా ఉండాలంటే.. మట్టి గణపతులనే పూజించాలని తెలియజేస్తూ.. మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన సమతా ప్రకాష్

# కామ్రేడ్ బామండ్ల రవీందర్ కు అభినందనలు తెలిపిన జిల్లా కమిటీ



**నేటి సాక్షి,గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** మానకొండూరు నియోజకవర్గం గన్నేరువరం మండల పరిధిలోని చీమలకుంటపల్లి గ్రామానికి చెందిన రైతు కూలీ కుటుంబం భామండ్ల గాలవ్వ -ఎల్లయ్య దంపతుల కుమారుడు కామ్రేడ్ భామండ్ల రవీందర్ అతి చిన్న వయసులోనే విప్లవ ఉద్యమాల వైపు ఆకర్షితుడై 1990 నుండి 2025 వరకు 35 సంవత్సరాలు ఒకే పార్టీ CPI (ML) పార్టీ అనుబంధ ప్రజా సంఘాల నాయకుడిగా ఎర్రజెండా నీడలో ఉన్న విప్లవ వీరుడు విద్యార్థి సంఘం కార్యకర్తగా యువజన సంఘం జిల్లా కమిటీ సభ్యుడు జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యుడు రాష్ట్ర అధ్యక్షులుగా మరియు రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులుగా రాష్ట్ర కమిటీ సభ్యునిగా రాష్ట్ర కోశాధికారి స్థాయికి ఎదిగినందుకు ఆయన కు మంగళవారం కరీంనగర్ జిల్లా తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ తరఫున విప్లవ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాషం ఆంజనేయులు, కమిటీ సభ్యులు,కామ్రేడ్ జోగు శంకర్, ముత్తంగి వసంత, పెద్దల సంగీత, మాతంగి మహేందర్,ఉప్పులేటి పరుశరాములు,జక్కనపల్లి బాబు,జోగు అనిత, అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 26 :** జిల్లాలో గణేష్ నవరాత్రులు, నిమజ్జన కార్యక్రమాలను ప్రజలందరూ కలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల పెద్దవాగు వద్ద గణేష్ నిమజ్జన స్థలాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జన ప్రదేశం వద్ద మట్టి చదును చేయాలని, అవసరమైన చోట గుంతలను పూడ్చివేయాలని, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిమజ్జనం జరిగే సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, అవసరం మేరకు జనరేటర్ లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిమజ్జన ప్రదేశం వద్ద క్రేన్ ల ద్వారా నిమజ్జనం చేయాలని, భక్తులకు, వినాయక విగ్రహాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ తహసిల్దార్ మధుకర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోట ప్రసాద్, విద్యుత్ శాఖ అధికారులు, పురపాలక సంఘం అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యం లో తాసిల్దార్ కు వినతి




**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 26:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో పలు సమస్యలపై మరికల్ మండల తాసిల్దార్ కు మంగళవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. బిజెపి రాష్ట్ర నాయకులు కే నర్సం గౌడ్, మరికల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మంగలి వేణుగోపాల్ మాట్లాడుతూ మరికల్ గ్రామములో వివిధ ప్రధానమైన సమస్యల పరిష్కారం గురించి తాసిల్దార్ కు భారతీయ జనత పార్టీ మరికల్ మండల శాఖ తరుపునా ఇస్తున్న వినతి పత్రమును అందజేయడం జరిగింది.ప్రధాన సమస్యలపై మరికల్ మండల తాసిల్దార్ వివరిస్తూ మరికల్ గ్రామం లో వివిధ ప్రధానమైన సమస్యలు పెద్ద చెరువు క్రింద ఎలాంటి నిర్మాణాలు జరగకుండా చూడాలి, మరియు ఇది వరకు ఎలాంటి ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోకుండా నిర్మించిన నిర్మాణాలను తొలగించి ఆ యొక్క ప్రభుత్వ చెరువును, చెరువు కట్ట కింద భూములను కాపాడాలి: మరికల్ గ్రామానికి వ్యవసాయానికి గుండె కాయలాంటి చెరువులను రక్షించి, వాటికి , ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ లను గుర్తించాలి.

### రోడ్డు రవాణా

మరికల్ గ్రామ పంచాయితీ కి సంబందించిన పంచాయతీ రోడ్లు, సి సి రోడ్లు, వివిధ వార్డులకు వెళ్ళే ఇంటర్నల్ రోడ్లు వేయాలి. డ్రైనాల్ శుద్ధి నీరు గ్రామం లో దాదాపుగా 10 11 వార్డులలో డ్రైనేజీ సమస్య చాలా ఉంది. వాటిని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పీటన్నర పైపులు వేసి, నిర్మించాలి.వీధి దీపాలు ముఖ్యముగా విదులలో స్ట్రీట్ లైట్స్ లేక పోవడం వలన అసలే వర్ష కాలము కావడం వలన విష సర్పులు రోడ్లపైకి, ఇంట్లోకి ప్రవేశించడం వలన, పాము కాటుకు గురి అయ్యో అవకాశము, ఎక్కువగా ఉంది కాబట్టి వెంటనే వీధి లైట్స్ ఏర్పాటు చేయాలి.

### కాలువలులి :

సాగునీరు కాలువలను ఉపాది హామి పథకంలో భాగము ఉపాది కూలిలతో కాలువలలో పిచ్చి మొక్కలు మరియు మట్టి నీ తోలిగించి, సాగు నీరు పారే విధంగా ఏర్పాటు చేయాలి.

### ఎరువులు, విత్తనాలు

పంటలు పైరులో ఎరువులు చాలా ముఖ్యము కాబట్టి రైతులకు సకాలములో స్పందించి ఎరువులు ప్రతి రైతులకు అందించాలి.మరికల్ సర్వే నంబర్ -1 లో రైతు బజార్ ఎర్పాటు చేసి, రైతులు వారూ పండించిన వివిధ కూరగాయాలను అమ్ముకునే విధంగా రైతు బజార్' ఏర్పుటు చేయాలి.పై తెలిపిన వివిధ ప్రధానమైన సమస్యలను త్వరగా పరిష్కారవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నారాయణపేట జిల్లా నాయకులు తిరుపతిరెడ్డి, నాయకులు గొల్ల రాజేష్, వెంకటేష్, సురేందర్ గౌడ్, వి నరసింహ చారి, వద్దే శ్రీరామ్, మహేష్ శెట్టి, పి రమేష్, దేవేందర్ గౌడ్, పరుశరాములు, నరేష్, సాయి, చెన్నయ్య, నరేష్, కురుమన్న, సురేష్ కుమార్, శివకుమార్, రఘు గౌడు, రాఘవేంద్ర, కోసూరు రవి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం



- పర్యావరణాన్ని కాపాడటం మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం
- ప్రజలకు మట్టి వినాయక పంపిణీ
- పంపిణీ చేస్తున్న అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (షేక్ నయిముల్లా) :** అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం పట్టణ శ్రీ క్షీర భావనారాయణ స్వామి ఆలయం దగ్గర ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ ప్రారంభించారు.గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పర్యావరణాన్ని కాపాడడానికి మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. భక్తులు పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను మాత్రమే పూజించాలని తద్వారా పర్యావరణ పరిరక్షించుకోవడానికి ఎంతగానో దోహద పడుతుందని మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను పూజించడం మన సంప్రదాయం, దానిని మనం తూచా తప్పకుండా ఆచరించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని తెలిపారు. ముందుగా అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రజలకు భక్తులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, ఫౌండేషన్ సభ్యులు గొర్ల ఆంజనేయులు, చేజర్ల సతీష్, ఆరుమళ్ళ సుధాకర్ రెడ్డి, బిజెపి నాయకులు బాబు నాగేందర్, తదితరులు పాల్గొన్నారు...

# మట్టి గణపతి పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సిఐ

- హనుమాన్ దేవాలయంలో.. మహేశ్వరం సీఐ చేతుల మీదుగా... మట్టి గణపతుల పంపిణీ
- కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ అధ్యక్షులు రాజు గొల్లూరు



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం ఘట్టుపల్లి వీర హనుమాన్ టెంపుల్ లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజు గొల్లూరి ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మహేశ్వరం పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వర్లు హాజరైనారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించడం పర్యావరణానికి మంచిది మరియు స్థానిక కళాకారులకు ప్రోత్సహించినట్టు ఉ ంటుంది.అందరూ సాధ్యమైనంత వరకు మట్టి వినాయకులను పెట్టాలని యూత్ కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రసాద్,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్,ఆవుల రమేష్, మంత్రి బాలరాజ్,బొల్లు కుమార్,యూత్ కాంగ్రెస్ వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు సుధాకర్, నాగేందర్, భాస్కర్, రవీందర్, రాజశేఖర్, ఆకాష్, విజయందర్,రాజు నాయక్, గణేష్ మరియు శ్రీకాంత్ పలువురు పాల్గొన్నారు.

# ముందస్తు వినాయక చవితి వేడుకలు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)వెదురు కుప్పం :** మండలంలోని డాక్టర్ వైయస్సార్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో పర్యావరణ పరిరక్షణ విధానంలో భాగంగా వినాయక చవితిని జరుపుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. అన్నపూర్ణ శారద విద్యార్థులకు, కళాశాల అధ్యాపకులకు పిలుపునిచ్చారు. మట్టితో తయారుచేసిన విగ్రహాలను పూజా విధానాలకు ఉపయోగించాలని పర్యావరణ పరిరక్షణ చేపట్టాలని ఈ విధంగా విద్యార్థులందరూ మీ మీ గ్రామాల్లో మట్టి విగ్రహాలకు ప్రాముఖ్యత నివ్వాలని వివరించారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ సి. మంగల్ గౌరీ , ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి.వెంకటేశ్వర్లు ప్రారంభించారు.కార్యక్రమంలో బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# ఆకట్టుకున్న టిఎల్ఎం మేళ



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగష్టు 26 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని శ్రీనివాస్ గార్డెన్స్ లో మంగళవారం జరిగిన మండల స్థాయి టి ఎల్ యం మేళ అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా యం ఈ ఓ బలరాం అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. టి ఎల్ యం మేళాలో బోధనోపకరణలను తయారు చేసిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ యం ఓ.దుంకుడు శ్రీనివాస్, యం పి డి ఓ శ్రీనివాస్ రావు, తహశీల్దార్ కృష్ణయ్య, యం ఈ ఓ బలరాం, కాంప్లెక్స్ హెచ్ యం కె.నాగేంద్రమ్మ , వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు బుచ్చారెడ్డి, అశ్విని చంద్రశేఖర్, శ్రీనివాస్ గౌడ్, శంకర్, శ్రీనివాస్ రెడ్డి, సుచరిత, గౌరి శంకర్, రఘువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్, సుధాకర్ రెడ్డి, శంకర్, కృష్ణయ్య, పవన్, సుదర్శన్ గౌడ్, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలుగు భాషకు పుట్టినిల్లు బాపట్ల



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (షేక్ నయిముల్లా :** తెలుగు లిపి బాపట్ల జిల్లాలోనే పురుడు పోసుకోవడం విశేషమని ఏపీ మానవ వనరుల అభివృద్ధి సంస్థ పూర్వ డైరెక్టర్ జనరల్ డి చక్రపాణి అన్నారు. తెలుగు సాహిత్యంలో తొలి కిరణాలు బాపట్ల నుంచే ప్రసరించాయని ఆయన పేర్కొన్నారు. ఈనెల 29వ తేదీన ' తెలుగు భాషా దినోత్సవం' సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల వారు ప్రచురించిన కరపత్రాలను మంగళవారం ఆయన విడుదల చేశారు. తెలుగు పద్యం కూడా బాపట్ల గడ్డ మీదే పుట్టిందని ఆయన తెలిపారు.తెలుగు పద్య మహా సౌధాన్ని బాపట్ల జిల్లా వాసులే మోసారని ఆయన వివరించారు.తెలుగుజాతి అస్తిత్వానికి బాపట్లే పునాది వేసిందని ఆయన తెలిపారు.ఎస్ ఎం జి జూనియర్ కళాశాలలో జరిగిన ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, చిత్రకారుడు జీవి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ సతీష్, వీ ఆర్ వో సంస్థ అధినేత వేలాంగాణి అధ్యాపకులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
27 ఆగస్టు 2025


# కుందేరు ఆధునికీకరణకు ప్రత్యేక ప్రణాళిక

- కుందేరు వాగు వాస్తవ భౌగోళిక స్థితిగతులపై నివేదిక సిద్ధం చేయండి
- ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (చీరాల)-(షేక్ నయిముల్లా)** : జిల్లాలో సహజసిద్ధంగా ఏర్పడి చీరాల,వేటపాలెం ప్రాంతాల అనుసంధానంగా ప్రవహిస్తున్న కుందేరు వాగు ఆధునీకరణ పై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు చీరాల ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య అన్నారు.చీరాల పట్టణంలోని రెవిన్యూ డివిజినల్ కార్యాలయంలో వివిధశాఖల అధికారులతో చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు అద్యక్షతన కుందేరు ఆధునికీకరణ,వాస్తవ భౌగోళిక పరిస్థితులపై ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశంలో కుందేరు వాస్తవ స్థితిగతులపై అధికారులతో ఎమ్మెల్యే కొండయ్య సుదీర్ఘంగా చర్చించారు .ఈక్రమంలోనే కుందేరు భౌగోళిక స్థితిగతులపై నివేదిక సిద్ధం చేయాలనీ అధికారులను అయన ఆదేశించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ సహజసిద్ధంగా ఏర్పడిన కున్రు కాలువ ఒక్కనొక సమయంలో నియోజకవర్గ ప్రజలతో పాటుగా జిల్లాలోని అనేక ప్రాంతాల ప్రజలకు రైతులకు ఎంతో ఉపయోగకరంగా వుండేదన్నారు .కాలక్రమేపి అనేక ప్రాంతాలలో కుందేరు ను అసంబద్ధంగా పూడ్చివేయడం ,ఆక్రమణలు చేయడం ,వ్యర్థాలు వేయడం వంటి అనేక కారణాల వల్లనా కుందేరు తన సహజసిద్ధమైన ఔనత్యాన్ని, ఉనికికోల్పోయిందన్నారు .ఫలితంగా మురికి కూపంగా మారిపోయిందన్నారు .గతంలో అనేక వరదలు ,బారి వర్షాల నుంచి మన ప్రాంత ప్రజలను కాపాడిన చరిత్రకుందేరుకుందన్నారు .అయితే నాటి పరిస్థితులకు బిన్నంగా నేడు కుందేరువాగుందన్నారు .ముఖ్యంగా ఈపూరుపాలెం పాలెం స్ట్రయిట్ కట్ ,వేటపాలెం స్ట్రయిట్ కట్ కాలువల వద్ద కుందేరు వాగును పూర్తిగా మూసివేశారన్నారు .తద్వారా కుందేరు లో నీటి ప్రవాహం లేక ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోయి ,,అపరిశుభ్రంగా మారిందన్నారు . ఈక్రమంలోనే కుందేరు కాలువను తిరిగి ప్రజాప్రయెజనార్థం తీర్చిదిద్దాలనే ఉదేశ్యంతో ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో కుందేరు అంశం పై చర్చించామన్నారు. ఈనేపథ్యంలోనే అధికారులతో మొదటిగా సమీక్ష నిర్వహించామని ,,సమావేశంలో అధికారులకు నియెజకవర్గంలోని కుందేరు వాగు వాస్తవ పరిస్థితులు ,నేటి భౌగోళిక హద్దులు,ఆక్రమణలు ,ఆధునికీకరణకు చేపట్టాల్సిన అంశాలతో ఓనివేదిక సిద్ధం చేయాలనీ ఆదేశించామన్నారు.తద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,కుందేరును అన్ని విధాలా అభింవృద్ధి చేసి ,,ప్రజలకు అన్ని విధాలా అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రస్తుతం అధికారులతో మొదటి సమావేశం మాత్రమై నిర్వహించామని , మరో రెండు సమావేశాలు అనంతరం పూర్తి నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపుతామని స్పష్టం చేశారు .

# పోక్సో కేసుల్లో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ జరగాలి



## జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాలు

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య )** :జగిత్యాల జిల్లా రూరల్ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఐపీఎస్ వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలు, రికార్డులు, కేసు ఫైళ్లను సమగ్రంగా పరిశీలించి, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు.

### రాణా రికార్డుల సమీక్ష

సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్, క్రైమ్ రికార్డులు, ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను ఎస్పీ ఖచ్చితంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా సర్కిల్ పరిధిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులు, ట్రయల్లో ఉన్న సీడీ ఫైళ్లను సవివరంగా పరిశీలించారు.

### క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ పై దృష్టి

గ్రేవ్ కేసుల విచారణలో ఏ మాత్రం నిర్లక్ష్యం చోటు చేసుకోరాదని ఎస్పీ హెచ్చరించారు. ముఖ్యంగా పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు జరగాలని, ప్రతి కేసు ఎస్ఓపి ప్రకారం పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. విచారణలో వాస్తవాలను బలపరిచే సాక్ష్యాలను సేకరించడం, పక్కా సాక్ష్యాధారాలతో కోర్టులో సమర్పించడం ద్వారా దోషులకు కఠిన శిక్షలు పడేలా చూడాలని సూచించారు.

### 5.ఎస్ ఇంప్లిమెంటేషన్ %-% రికార్డుల సంరక్షణ

ఆఫీస్ పనితీరును మరింత పారదర్శకంగా మార్చే 5ఎస్ విధానం అమలు పరిస్థితిని ఎస్పీ పరిశీలించారు. ఫైళ్లను సక్రమమైన పద్ధతిలో ఉంచాలని, ప్రతి రికార్డు సులభంగా లభించేలా సిస్టమ్ ఫాలో అవ్వాలని ఆయన సూచించారు. ఫైల్ మేనేజ్‌మెంట్, డాక్యుమెంట్ హ్యాండ్లింగ్‌లో శ్రద్ధ వహించాలని, దీనివల్ల విచారణల వేగం, పారదర్శకత పెరుగుతుందని ఎస్పీ స్పష్టం చేశారు.

### శాంతిభద్రతల పరిరక్షణ

సర్కిల్ పరిధిలోని ప్రతి పోలీస్‌స్టేషన్‌ను తరచుగా తనిఖీ చేసి, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షించాలని ఎస్పీ ఆదేశించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు ఎస్సైలు చురుకైన చర్యలు తీసుకోవాలని, సమస్యలను ప్రజలకు ముందే పరిష్కరించేలా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

### రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై కఠిన నిఘా

సర్కిల్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఎస్పీ ఆదేశించారు. వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు. నేరాలు జరగక ముందే అరికట్టే విధంగా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

హరితహారం %-% పచ్చదనానికి ఎస్పీ మద్దతు

తనిఖీల అనంతరం జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ సర్కిల్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కను నాటారు. పోలీసు వ్యవస్థ కేవలం నేరాల అరికట్టడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణలోనూ ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘుచందర్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, ఎస్సైలు సుధాకర్, సుధీర్ రావు, గీతతో పాటు అనేకమంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# నిమజ్జనానికి అంతా సిద్ధం

## ఏర్పాట్లు పర్యవేక్షించిన కమిషనర్ ఎన్.మౌర్య



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)** : వినాయక సాగర్ లో నిమజ్జనానికి జరుగుతున్న అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. వినాయక సాగర్ లో జరుగుతున్న ఏర్పాట్లను పోలీస్, నగరపాలక సంస్థ, తుడా అధికారులతో కమిషనర్ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వినాయక విగ్రహాల నిమజ్జనానికి వినాయక సాగర్ లో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పిల్లలు పెద్దలు అందరూ వచ్చి ఎటువంటి ఇబ్బందులూ లేకుండా నిమజ్జనం చేసేందుకు తగు చర్యలు చేపడుతున్నామని అన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే వారందరూ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే ఆయా మార్గాల్లో రద్దీ లేకుండా, సాగర్ వద్ద సాఫీగా నిమజ్జనం చేసేందుకు వీలుంటుందని అన్నారు. విగ్రహాల నిమజ్జనానికి క్రేన్లు ఏర్పాటు చేస్తున్నామని, గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంచామని అన్నారు. తెప్పలను కూడా పరిశీలించాలని అన్నారు. అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, మానిటర్ల ద్వారా సిబ్బంది నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని అన్నారు. నిమజ్జనానికి వచ్చే వారు సూచించిన మార్గాల్లో వచ్చి వెళ్లాలని అన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని చవితి వేడుకలు విజయవంతం చేయాలని అన్నారు. ప్రజలందరూ అధికారులకు సహకరించాలని పిలుపునిచ్చారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, తుడా ఈఈ రవీంద్ర, డీఎస్పీ భక్తవత్సలం, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈలు రమణ, లలిత, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, నిమజ్జన కమిటీ చైర్మన్ సామంచి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# జర పంపు బాగు చేయండి సారు



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 26** : కుమురం భీం అసిఫాబాద్ జిల్లా కాగజనగర్ మండలంలోని కోయ వాగు గ్రామపంచాయతి వార్డ్ నంబర్ 2 లోని హ్యాండపంప్ గత 4 నెలలుగా చెడిపోయ్ ఉన్నగాని పట్టించుకొని అధికారులూ. హ్యాండపంప్ చెడిపోవడంతో నీళ్లకు అనేక రకాలుగా ఇబ్బందుల కు గురి అవుతున్న మహిళలు మిసన్ భగీరథ లైన్ ఉన్నగాని పంపూలు సక్రమంగా రావడం లేదు. పేరుకే ఉన్నాయ్ .గత కాంట్రాక్ట్ ఒక ఫీట్ కూడా తవ్వకుండానే పైప్ లైన్ నిర్మాణం చేసినారు. అందువల్ల నే పైప్ లైన్ నీరు సక్రమంగా రావడం లేదు.అధికారులకు పంచాయతీ సీక్రెటరీ కి ఎన్ని సార్లు తెలియచేసిన పట్టించుకోవడం లేదు.ఇక నైనా అధికారులు వెంటనే చర్యలు చేపట్టి మంచి నీరు అందించాలి అని ప్రజలు కొరుకుంటున్నారు. చేపట్టనియడల వార్డ్ మెంబెర్ మహిళలు అంత కలిసి నిరసన తెలియజేయడానికి సిద్ధంగా ఉన్నారు.అదే విధంగా వార్డ్ నెంబర్ 2 లో పారిశుద్ధా పనులు కూడా సరిగా లేవు.కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా వేయని దుస్థితి ఉంది.ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు వార్డు ప్రజలు కోరుతున్నారు

# ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలి

## ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 26** : వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణపేట పట్టణంలో పలు రహదారులను పరిశీలించారు. అదేవిధంగా వినాయక చవితి సందర్భంగా గణేష్ మూర్తి మార్గాన్ని గౌరవ ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి గారు పరిశీలించారు. ఈ సందర్బంగా ఎలక్ట్రిసిటీ శాఖ, మున్సిపల్ శాఖ, పోలీస్ శాఖ అధికారులతో పలు అంశాలపై చర్చించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం నూతన తహసిల్దార్ గా అప్పలనాయుడు

## నూతన బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ ని.. సన్మానించిన సి హెచ్ యాదయ్య



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26**: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ అప్పలనాయుడుని సన్మానించిన మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పేద ప్రజలందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని తెలియజేస్తూ మహేశ్వరం మండల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు

# పాఠశాలలో కిచెన్ గార్డెన్ ను విస్తరించాలి



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి (కర్లపాలెం)** : యాజలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఇంకా విస్తరించాలని బాపట్ల జిల్లా విద్య అకడమిక్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నాగిరెడ్డి అన్నారు. మంగళవారం యాజలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు .ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ పాఠశాల ఖాళీ స్థలంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చక్కగా చేసి కాసిన కూరగాయలను విద్యార్థులకు మధ్యాహ్న భోజనము లో ఉపయోగించాలని పాఠశాల సిబ్బందిని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎం .మనోరంజని, ఎన్ విజయ శ్రీ, ప్రధానోపాధ్యాయులు కే .శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతన్నల అవస్థలు....




**నేటిసాక్షి, మిర్యాలగూడ** : రైతులకు అందించాల్సిన యూరియా కొరతతో రైతన్నలు నానా అవస్థలు పడుతున్నారు. సమయానికి పంట చేతికి అందుతుందో లేదో అని దిగులు చేందుతున్నారు. మంగళవారం పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో యూరియా కోసం రైతులు గంటల తరబడి నిలబడ్డారు. ఉదయం నుంచే రైతులు క్యూ లైన్ లో యూరియా కోసం నిల్చొన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరత ఉందని, ఎక్కడ కూడా దొరకడం లేదని, సమయానికి పంటలకు అందించకపోతే దిగుబడి తగ్గిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా ను అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



- చంద్రగిరి మండలం తొండవాడ లింగాల కుంట ఎస్టీ కాలనీలో స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)తిరుపతి, ఆగస్టు 26 :** చంద్రగిరి మండలం తొండవాడ లింగాలగుంట ఎస్టీ కాలనీలో నివసిస్తున్న భూదేవమ్మ, నారాయణమ్మ, గంగాదేవి ఇతరత్రా కాలనీవాసులకు జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్ తో కలిసి స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కాలనీవా సులతో మాట్లాడుతూ. రాష్ట్రంలో చౌక దుకాణాల ద్వారా పారదర్శకంగా నిత్యావసర సరుకులు పొందుట కోసం స్మార్ట్ రైస్ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయనితెలిపారు. స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తూ అక్కడున్న కాలనీవాసులకు పెన్షన్, రేషను సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు గ్రామ సచివాలయ సిబ్బంది, వీఆర్వో, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా సమృద్ధిగా ఉంది

## ప్రకటించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్




**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా రైతులకు యూరియా ఎరువుల సరఫరా ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతరంగా కొనసాగుతోందని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ, సహకార సంఘాల అధికారులు, పిఎసిఎస్ సీఈఓలతో కలిసి మంగళవారం సమీక్ష నిర్వహించారు.

### సరఫరా గణాంకాలు వెల్లడించిన మంత్రి

జగిత్యాల జిల్లాలో రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సమృద్ధిగా యూరియా సరఫరా చేస్తున్నట్లు మంత్రి వివరించారు. 2024 ఆగస్టు వరకు %-% మొత్తం 27,479 మెట్రిక్ టన్నులు (6,10,644 సంచులు) పంపిణీ చేసి 2,03,854 మంది రైతులు లబ్ధి పొందారన్నారు. 2025 ఆగస్టు 26 వరకు %-% మొత్తం 25,502 మెట్రిక్ టన్నులు (5,66,716 సంచులు) అందజేశారన్నారు. రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా నిల్వలను సక్రమంగా నిర్వహిస్తున్నామన్నారు. అవసరాలకు అనుగుణంగా సరఫరా కొనసాగుతుంద'ని మంత్రి తెలిపారు.

### ప్యాక్స్ కీలక భూమిక

జగిత్యాల జిల్లాలో మొత్తం 20 మండలాలు, 51 పిఎసిఎస్, 97 అవుట్‌లెట్లు ద్వారా రైతులకు ఎరువులు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. మొత్తం సరఫరాలో 63 శాతం PACS ద్వారా రైతుల చేతికి చేరిందని వివరించారు. 2024 ఆగస్టు వరకు %-% 13,942 మెట్రిక్ టన్నులు (3,09,822 సంచులు) పంపిణీ చేసి 98,806 మంది రైతులు లబ్ధి పొందారు. 2025 ఆగస్టు 26 వరకు %-% 16,049 మెట్రిక్ టన్నులు (3,56,645 సంచులు) పంపిణీ చేసి 1,27,694 మంది రైతులు లబ్ధి పొందారన్నారు. గత ఏడాదితో పోలిస్తే రైతుల సంఖ్య గణనీయంగా పెరిగింది. రైతుల డిమాండ్ పెరుగుతున్నా, సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామ'ని మంత్రి పేర్కొన్నారు.

### రైతుల అవసరాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్యాక్స్‌తో పాటు ప్రైవేట్ అవుట్‌లెట్ల ద్వారా కూడా ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉంచుతున్నామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎరువుల సరఫరా సాఫీగా కొనసాగుతుందని రైతులకు హామీ ఇచ్చారు. ఈ సమీక్షలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, డీసీఓ మనోజ్‌కుమార్, మండల వ్యవసాయ అధికారులు, పిఎసిఎస్ సీఈఓలు పాల్గొన్నారు.

# చేతగాని పాలకుల వల్లే యూరియా సంక్షోభం

- పిల్లిది తప్పు కాదని - గండు పిల్లి సాక్ష్యం
- నాడు కేసీఆర్ దూరదృష్టితో అన్నదాతల కష్టాలు దూరం
- రైతులను గోస పెడుతున్న కాంగ్రెస్ పతనం ప్రారంభం
- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మండిపాటు



**నేటి సాక్షి మహబూబాబా ద్ నర్సింహులపేట (బి. ఆర్. నాయక్) ఆగస్టు26 :** రాష్ట్రంలో అవసరాలకు తగ్గట్టుగా ముందుగా ప్రణాళికలు వేసుకుని జాగ్రత్త వహించి స్టాక్ తెప్పించి పెట్టడం పెట్టడం చేతకాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరి మీద ఒకరు విమర్శలు చేసుకుంటూ రైతులను ఇబ్బందులకు గురిచేయడం సిగ్గుచేటు అనుభవం లేని మంత్రులు ముందు చూపులేని పాలనతో గిట్లనే ఉంటది పాలకుల వల్లే యూరియా సంక్షోభం తలెత్తిందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ పతనం ప్రారంభమైందని వేదిక గా స్పష్టంచేశారు. పరిపాలన అంటే ఏమి టో తెలియని అసమర్థులు రాజ్యమేలడంతోనే అన్నదాతలకు ఈ కష్టాలు, కన్నీళ్లని ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్ నాయకత్వం, ముందుచూపు విధానాలు, పకడ్బం దీ పాలన అంటే ఏమిటో తెలంగాణ స మాజానికి అర్థమైందని, చిల్లర రాజకీయా లు, బూతులు తప్ప చేతలు రాని ఢిల్లీ పార్టీల నాయకులకు, వందేండ్ల విజన్‌కు నిలువెత్తు రూపమైన కేసీఆర్‌కు ఉన్న తేడా ఇప్పుడు ప్రజలకు స్పష్టంగా తెలిసిపోయిందని రాష్ట్ర ప్రజలు షరతులు లేకుండా యూరియా అందించాలి

# దళితులు అంటే ఎందుకు అంత చినచూపు

- చేవెళ్ల పోలీసు స్టేషన్ ఎదుట ధర్నా
- మాకు న్యాయం చేయండి అని ఆవేదిన.
- నిన్న జరిగినా సంఘటనకి స్పందించని అధికారులు.
- లారీ డ్రైవర్ నీ అదుపులోకి తీసుకొని పోలీసులు.
- చేవెళ్ల పోలీసు స్టేషన్ ముందు ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు.



**నేటి సాక్షి ప్రతినిధి సుధాకర్ గౌడ్ ముదేలీ ) చేవెళ్ల న్యూస్ :** రంగారెడ్డి జిల్లాలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. చేవెళ్ల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రీకూతుళ్లు దుర్మరణం చెందారు. పాఠశాల నుంచి ఇంటికి తిరిగి వెళుతుండగా లారీ రూపంలో వచ్చిన మృత్యువు వారిని కబళించింది. ఈ హృదయ విదారక ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. రవీందర్ (32) తన కుమార్తె కృప (12)ను ద్విచక్ర వాహనంపై ఇంటికి తీసుకువెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. కృప చేవెళ్లలోని గురుకుల పాఠశాలలో చదువుతోంది. పాఠశాల ముగిసిన తరువాత తండ్రి తన కుమార్తెను ఇంటికి తీసుకువెళుతుండగా ఈ దుర్ఘటన సంభవించింది. వారు ప్రయాణిస్తున్న మార్గంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ వారి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అదుపు తప్పి కిందపడిన తండ్రీకూతుళ్ల పైనుంచి లారీ దూసుకెళ్లింది. లారీ టైర్ల కింద నలిగిపోవడంతో ఇద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తండ్రీకూతుళ్లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబంలో, స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. ఎంత జరిగిన పట్టించుకొని అధికారాలు, దళితులు అంటే అందుకు అంత చినచూపు అని ప్రశ్నిస్తున కుటుంబ సభ్యులు....ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# అందెల కు బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఆహ్వానం



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం లో... నేటి నుండి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి నిర్వహించనున్న ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొనవలసిందిగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి . ఈ కార్యక్రమంలో బాలాపూర్ గ్రామస్తులు నవారు శ్రీనివాస రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం లక్ష్మా రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, రావుల మల్లేష్, శంకర్ రెడ్డి, చైతన్య తదితరులు పాల్గొన్నారు

# కోర్టు విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**నేటి సాక్షి - లక్షెట్టిపేట,ఆగస్టు 26:(రేగుంట ప్రసాద్) :**పట్టణంలోని కోర్ట్ ఆవరణలో మంగళవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. కూకట్పల్లి బార్ అసోసియేషన్ ఈసీ మెంబర్ అయినా న్యాయవాది శ్రీకాంత్ పై జరిగిన దాడికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు దాడికి గురైన న్యాయవాదికి సంఘీభావం తెలియజేస్తూ లక్షట్టిపేట న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు న్యాయవాది రక్షణ చట్టం కోసం డిమాండ్ చేస్తూ న్యాయవాదుల ఐక్యతను కనపరచి కోర్టు ముందు వచ్చి నినదించారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్తన్న, జనరల్ సెక్రటరీ ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షుడు నలిని కాంత్ సీనియర్ న్యాయవాదులు అక్కల శ్రీధర్, రాజేశ్వరరావు, భూమారెడ్డి, కారకూరి సురేందర్, జి పద్మ, గాండ్ల సత్యనారాయణ, నగురు రవీందర్, తిరుపతి స్వామి, రెడ్డి మల్ల ప్రకాశం, సదాశివ, సజని తదితరులు పాల్గొన్నారు

# ధన్వాడలో చిట్టెం నర్సిరెడ్డి జయంతి వేడుకలు



**నేటి సాక్షి నారాయణపేట, ఆగస్టు 26 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి గారి జయంతి సందర్భంగా చిట్టెం నర్సిరెడ్డి గారి విగ్రహానికి పూలమాల వేసి ఘాట్ దగ్గర పూజలు నిర్వహించిన నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డా,, చిట్టెం పర్ణిక రెడ్డి గారు మరియు పీసీసీ సభ్యుడు చిట్టెం అభిజయ్ రెడ్డి గారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల శివకుమార్, చిట్టెం మాధవరెడ్డి, ఆనంద్ గౌడ్, నరేందర్ గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ జల్ పల్లి మున్సిపల్ పరిధి జల్ పల్లి గ్రామంలో మున్సిపల్ కార్మికుడు యంజల అశోక్ తేదీ14/8/ 2025 నాడు అనారోగ్యంతో మరణించడం జరిగింది అది తెలుసుకున్న బిజెపి పార్టీ. 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎనగండ్ల ప్రశాంతి శ్రీధర్ గౌడ్. యంజల అశోక్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జల్ పల్లి మున్సిపల్ అధ్యక్షులు మనోజ్ కుమార్. చింతకింది ప్రవీణ్ పాల్గొన్నారు

# యూరియా కొరతపై భగ్గుమన్న బీఆర్ఎస్



- రైతులతో కలిసి రహదారిపై బైఠాయింపు
- రైతు వ్యతిరేక ప్రభుత్వం: సింహాచలం జగన్

**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** యూరియా కోసం అరిగోసలు పడుతున్న అన్నదాతకు మద్దతుగా బీఆర్ఎస్ భగ్గుమంది. రైతులకు సరిపడ యూరియా అందించాలని కోరుతూ మంగళవారం మండలంలోని రాజరాంపల్లి రాష్ట్ర రహదారిపై బైఠాయించి రైతుల పక్షాన బీఆర్ఎస్ దర్నా-నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింహాచలం జగన్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్న రైతులకు సంబంధించిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ఇందుకు ప్రస్తుతం రైతులు ఏదుర్కొంటున్న యూరియా కొరతే నిదర్శనం అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అన్నట్టుగానే ఆనాటి రోజులు తెచ్చాడని యూరియా కోసం రైతులు మళ్ళీ ఏరువుల పంపిణి దుకాణాల వద్ద క్యూ లైన్లలో చెప్పులు, పత్రాలు పెట్టి పడిగాపులు కాసే పరిస్థితిని తీసుకువచ్చారని ఎద్దేవా చేశారు. మొన్నటి వరకు పంటలకు సాగు నీరు అందించక ఎండిపోతాయని రైతులు ఆందోళన చెందారని, వర్షాలు కురవడంతో ఊపిరి పోసినట్టు అయ్యిందన్నారు. పంట ఋణమాఫీ, రైతు బంధు వంటి పథకాలను కొందరికి మాత్రమే వర్తింపజేసి చేతులు దులుపుకున్నారని రైతు భీమా పథకంను పూర్తిగా విస్మరించారని ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం అని ఆయన ధ్వజమెత్తారు. గడిచిన పదేండ్ల కేసీఆర్ హయంలో రైతు అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా పాలన సాగించారని గుర్తుచేశారు. రైతుల పట్ల ప్రభుత్వ అసమర్థ వైఖరి కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని ఇందుకు రైతులు ఏదుర్కొంటున్న యూరియా కొరతేనని సూచించారు. తక్షణమే రైతులకు సరిపడ యూరియా నిల్వలను సమకూర్చాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. దాదాపు గంటసేపు రోడ్డుపై బైఠాయించడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో పోలీసులు ధర్నా స్థలికి చేరుకుని నిరసనను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం, తాజా మాజీ సర్పంచ్ లు మారం జలేందర్ రెడ్డి, గంధం లక్ష్మీనారాయణ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పడిదం నారాయణ, సీనియర్ నాయకులు పొన్నం తిరుపతి, రామిల్ల సనీల్, పడిదం వెంకటేష్, గాధం బాస్కర్, బట్టు రామస్వామి, అల్లె వెంకటేష్, ఉప్పు రాజయ్య, మైలారం సతీష్, కందికట్ల రాజేశం, గ్రామ శాఖ అధ్యక్షులు రెండ్ల కృష్ణ, వనం రామణయ్య, చెల్పూరి లచ్చయ్య, యువ నాయకులు ఆరెల్లి బాబా రాజు, మ్యాకల అనిల్, దేవి నరేష్, భైకని రవి, రాయిల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు కొనుగోలులో రైతుల ఆందోళన వద్దు



- జిల్లా కలెక్టర్ భరోసా
- ప్రతి రైతు బ్లాక్ బర్లీని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
- కర్లపాలెం గోడన్‌లో నిల్వ చేసిన యూరియా నిల్వలు పరిశీలన
- రైతులు యూరియా నిల్వలపై ఆందోళన చెందవద్దు
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (కర్లపాలెం)/(షేక్ నయిముల్లా :** ఎరువులు, పురుగు మందులు కొరత లేకుండా ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం, యాజలి, దుండివారిపాలెం గ్రామాలలో మంగళవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. రైతులకు అవసరమైనంత ఎరువులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. కర్లపాలెం మండలం మన గ్రోమర్ ఎరువులు, పురుగుమందుల దుకాణాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. దుకాణంలోకి వెళ్లి ఇప్పటివరకు వచ్చిన ఎరువులు, విక్రయాలపై ఆరా తీశారు. సంబంధిత దస్త్రాలు, విక్రయాలు జరిగిన బిల్లులను ఆయన నిశితంగా పరిశీలించారు. యూరియా, డిఏపి కావాలని రైతుల నుంచి డిమాండ్ ఉందని చెప్పడంతో దుకాణానికి సంబంధించిన గోదామును కలెక్టర్ పరిశీలించారు. కర్లపాలెం మండలానికి విడుదలైన ఎరువులు, పురుగుమందులు, దుకాణంలో ఉన్న నిల్వలను ఆయన పరిశీలించారు. 500 టన్నుల యూరియా అవసరం కాగా, 950 టన్నుల యూరియాను ప్రభుత్వం ఇచ్చిందన్నారు. రైతులకు అవసరమైనన్ని విత్తనాలు, యూరియా, డిఏపి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఎక్కడైనా కృత్రిమ కొరత సృష్టించిన వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఖరీఫ్ సీజన్లో సమృద్ధిగా విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచామన్నారు.

సభ్యులుగా ఉన్న రైతుల సంఖ్య, కేటాయించిన ఎరువులు, పురుగుమందులు, విత్తనాల వివరాలపై ఆయన ఆరా తీశారు. యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎవరూ ఆందోళన చెందరాదన్నారు. ముందుగానే సాగునీరు విడుదలవుతున్నందున పంటల సాగుకు రైతులు సమాయత్తమవుతున్నారని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వ్యవసాయ శాఖ మార్క్ ఫెడ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. యూరియా అందుబాటులో ఉన్న విషయాన్ని రైతులకు తెలిసేలా అన్ని గ్రామాలలో ప్రచారం చేయాలన్నారు. ఖరీఫ్ సీజన్ లో రైతులకు అవసరం మేరకు ఎరువులు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

## స్వామిత్వ సర్వే సరిగా చేయండి.

స్వామిత్వ సర్వే పక్కాగా చేయాలని కలెక్టర్ తెలిపారు. కర్లపాలెం మండలం దుండివారిపాలెం గ్రామంలో స్వామిత్వ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా 211 గ్రామాలలో సర్వే జరుగుతుండగా సాంకేతిక యంత్రాల అవసరతను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సర్వే సిబ్బంది పనితీరు సరిగా లేదన్నారు. డ్రోన్ ద్వారా చేసిన సర్వే, మ్యాపింగ్ ప్రక్రియకు క్షేత్రస్థాయిలో నిర్వహించే సర్వేకు స్వల్ప తేడా ఉండడంపై ఆరా తీశారు. సాంకేతిక సమస్యలు, తేడాలు ఉండరాదని హెచ్చరించారు. అధికారులలో సమన్వయం కొరవడటంతో సర్వే జరుగుతున్నప్పటికీ సాంకేతిక సమస్యలు వస్తున్నాయని అసహనం వ్యక్తం చేశారు. వాటిని పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో సర్వే సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా చూడాలని హెచ్చరించారు.

## కొనుగోలు కేంద్రం పరిశీలన

బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వం ప్రకటించిన మాదిరిగా రైతుల నుంచి కొనుగోలు చేస్తామని కలెక్టర్ వెంకట మురళి స్పష్టం చేశారు. తొలుత కర్లపాలెం నల్లమోతువారిపాలెంలోని ఎఫ్ సి ఐ గోదాములో ఏర్పాటు చేసిన పొగాకు కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బ్లాక్ బర్లీ ని కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. బయ్యర్లు రైతుల పట్ల కఠినంగా వ్యవహరించరాదని, దయాహృదయం కలిగి ఉండాలని సూచించారు. రైతులకు నష్టం లేకుండా పొగాకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యార్థులకు ఎలా ఇష్టంగా చదువు చెప్పాలో అలా చెప్పాలి మీరు విద్యార్థి దశలో ఎలా చదివారో... అలానే విద్యార్థులను ఇష్టంగా చదివించాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. యాజిలీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించడంతోపాటు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు వండిన భోజనాన్ని ఆయన స్వయంగా తిని విద్యార్థులతో మాట్లాడారు. ఆ పాఠశాలలో 252 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా మధ్యాహ్న భోజన సమయంలో అక్కడకు చేరుకుని పరిశీలించారు. ప్రతిరోజు ఇలానే భోజనం పెడుతున్నారా, రుచిగా ఉంటుందా, నాణ్యతతోనే తయారు చేస్తున్నారా... అంటూ బాలికల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మీ సమస్యలు ఉంటే ఫిర్యాదు పెట్టెలో మీ అర్జీని వేయాలని విద్యార్థులకు సూచించారు. పాఠాలు బాగా చెబుతున్నారా మీకు అర్థమవుతుందా, మీకు అర్థమయ్యేలా విద్యా బోధన ఉంటుందా... అంటూ విద్యార్థినీలు ఎం రత్నశ్రీ, ధనలక్ష్మి నుంచి వివరాలు రాబట్టారు. తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం అయ్యారు. మీరు బాగా చదివి ఉపాధ్యాయ వృత్తి లోకి ఎలా వచ్చారో అదే స్ఫూర్తితో విద్యార్థులను చదివించండి. విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలి, వారికి కెరియర్ గైడెన్స్ గురించి అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు మీరు బాటలు వేయాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

## రైతు ఉత్పత్తి సహకార సంఘం పరిశీలన

ప్రజల ఆరోగ్యం దృష్ట్యా సేంద్రియ వ్యవసాయం సాగు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకాన్ని తగ్గించాలని కోరారు. రైతు ఉత్పత్తి సహకార సంఘం ఎరువుల కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఆ సంఘం పరిధిలో

## అంగన్వాడీ కేంద్రం పని తీరుపై అసహనం

అంగన్వాడి కేంద్రంలో ఆటపాటలతో విద్య బోధన జరగాలని కలెక్టర్ వెంకట మురళి సూచించారు. కర్లపాలెం మండలం కర్లపాలెం ఎంఎన్ రాజుపాలెంలోని కోడ్ నెంబర్-128 అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రీ స్కూల్ నిర్వహణపై ఆరా తీశారు. ఆరేళ్ల లోపు చిన్నారులకు పౌష్టిక ఆహారం పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, ఎదుగుదల గురించి వివరాలు అడిగారు. అంగన్వాడి కార్యకర్త, ఆయాలతోనూ ఆయన మాట్లాడారు. ఆట పాటలతో ఎలా విద్యా బోధన అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కార్యకర్త అడిగిన ప్రశ్నలకు చిన్నారులు సరిగా స్పందించకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. చిత్తశుద్ధితో పనిచేయాలని, చిన్నారులకు ఆటపాటలతో విద్యా బోధన చేయాలని హెచ్చరించా .ఆయన వెంట ఆర్డిఓ పి గ్లోరియా, వ్యవసాయ శాఖ ఏడి అన్నపూర్ణ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు, మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ, మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, కర్లపాలెం మండల అధికారులు, తదితరులు ఉన్నారు.

# పిఏసిఎస్ ఛైర్మన్ పదవులు మరో ఆరు నెలలు పొడగింపు

## పిఏసిఎస్ ఛైర్మన్ల మార్పుపై మంత్రి తుమ్మలతో కేఎల్ఆర్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పిఏసిఎస్ ఛైర్మన్ల మార్పుపై వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావుతో ఫోన్లో మాట్లాడారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. రాష్ట్రవ్యాప్తంగా కో-ఆపరేటివ్ సోసైటీల కాల పరిమితి ముగిసినందున్న మరో ఆరునెలలు పొడిగింపునకు తెలంగాణ ప్రభుత్వం అనుమతించింది.ప్రస్తుతం అధి కారపార్టీ కాంగ్రెస్ ఉండటంతో బ్యాంక్ డైరెక్టర్లు ఛైర్మన్ పదవి కోసం కేఎల్ఆర్ ను ఆశావాహులు సంప్రదిస్తున్నారు. పార్టీ కోసం పని చేసి... అర్హతలు ఉన్న వారికి పట్టం కట్టాలని కిచ్చెన్న భావిస్తున్నారు.ప్రస్తుతం మహేశ్వరం, కందుకూరు మండలాలు, భాగ్యనగర్ బ్యాంకులకు ఛైర్మన్ల పదవి కోసం పోటీ నెలకుంది.ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మలతో మార్పు- చేర్పులపై లక్ష్మారెడ్డి మాట్లాడటం రాష్ట్రవ్యాప్తంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఘనంగా బోనాల పండుగలు



**నేటి సాక్షి నారాయణపేట, ఆగస్టు 26 :** నారాయణపేట నియోజకవర్గం లోని మరికల్ మండల పరిధిలోని జిన్నారం గ్రామంలో గ్రామదేవతలైన పోచమ్మ పోలమ్మ దేవతలకు గ్రామస్తుల ఆధ్వర్యంలో మంగళవారం బోనాల పండుగలను నిర్వహించారు. అదేవిధంగా గ్రామ దేవతలకు గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో పేట ఎమ్మెల్యే చిట్టెంపర్ణికా రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నాడు శ్రీశ్రీశ్రీ శివలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నవరాత్రి ఉత్సవాల అవగాహన సదస్సు



**నేటి సాక్షి రిపోటర్ హుజురాబాద్ నియోజకవర్గం :** ఇల్లందకుంట మండల ప్రజలకు జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మి నారాయణ ఇల్లందకుంట క్రాంతి కుమార్ గణేష్ నవరాత్రి మిలాద్ ఉన్ నబీ ఉత్సవాల్లో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల ఆవశ్యకతను వివరించారు వివిధ మత పెద్దల తో పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి ప్రతి మతాన్ని గౌరవిస్తూ శాంతి యుత వాతావరణం లో పండగలు జరుపుకోవాలని సూచించారు .అలాగే వినాయక నవరాత్రి ఉత్సవాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు నిమర్జన సమయంలో తీసుకువాల్సిన జాగ్రత్తలను వివరించి మండపాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పండగ జరుపుకోవాలని తెలిపారు.

# దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్ఇవ్వాలి

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్



**నేటి సాక్షి రీపోటర్ హుజురాబాద్ నియోజకవర్గం :** తెలంగాణా రాష్ట్రవ్యాప్తంగా వరకు నిర్వహించబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాలకు దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వడానికి అంగీకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వానికిముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి విద్యుత్ శాఖ మంత్రిమల్లు భట్టి విక్రమార్క కి, రవాణా బిసి మంత్రి పొన్నం ప్రభాకర్ కి, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కి,యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి అన్నకిప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానునవరాత్రి ఉత్సవాల్లో భక్తులు తగు జాగ్రత్తలు పాటిస్తూ పోలీసు స్టేషన్ లో కలిసి పర్మిషన్ తీసుకుని మండపాల ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా కోరుకుంటున్నాను

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
16
బుధవారం
27 ఆగస్టు 2025

# గణపతి నవరాత్రోత్సవాలు సంతోషంగా జరుపుకోవాలి

- విఘ్నేశ్వరుడు శుభారంభాలకు సంకేతం
- ఉత్సవాలను రాజకీయాలకతీతంగా జరపాలి
- శాంతియుతంగా భక్తి భావంతో నిర్వహించాలి
- ప్రగతి సారధిసీఎం చంద్రబాబు సారథ్యంలో అభివృద్ధి సంక్షేమం
- ప్రజలందరికీ వినాయక చవితి శు భాకాంక్షలు తెలిపినఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి,(పర్చూరు)/(షేక్ నయిముల్లా)** : విజయ గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రజలందరూ ఐక్యమత్యంతో ఆనందంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. తెలుగు ప్రజలకు ఆయన వినాయక చతుర్థి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతో నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడు శుభారంభాలకు సంకేతం, విజయానికి ప్రతీక అని గణపతి ఆశీస్సులతో ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలన్నారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాత్రుత్వం, సమగ్ర అభివృద్ధి నెలకొనేలా ఈ పండుగ తోడ్పడాలన్నారు. గణేష్ ని ఆశీస్సులతో అందరి జీవితాల్లో ఆరోగ్యం, సంపదను నింపాలని ఆకాంక్షించారు. గణేష్ చతుర్థి సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతలకు ప్రతీక అన్నారు. ప్రతి వాడలో ప్రతి గడపలో ప్రతి వీధిలో పండుగ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. ప్రగతి సారధి ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తూ, ప్రజలకు సంక్షేమానికి బాటలు వేస్తుందన్నారు. ప్రతి రైతు, ప్రతి కూలీ, ప్రతి కుటుంబం సంతోషంగా జీవించేలా ప్రభుత్వం అద్భుత రూపకల్పనలతో అభివృద్ధి దిశగా కృషి చేస్తోందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం గణపతి నిమజ్జనాన్ని పర్యావరణహితంగా జరుపుకోవాలన్నారు. భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించటం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. ప్రజలు సంతోషం, శాంతి, అభివృద్ధి, ఐశ్వర్యాలతో నిండిన కొత్త ఆరంభాలు సాధించాలని, విఘ్నేశ్వరుడు అందరికీ శక్తి, ధైర్యం ప్రసాదించాలని వేడుకున్నారు. వినాయక చవితి వేడుకలను రాజకీయాలకతీతంగా భక్తి భావంతో ఐక్యతతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. గణనాథుడి ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

## కిడ్నీ బాధితుడికి వైద్య ఖర్చులకు నగదు అందజేత

అందజేస్తున్న ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి,(బాపట్ల రూరల్) :** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోసం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఎల్లప్పుడు ముందుంటుందని ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల సురేష్ అన్నారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతూ వైద్యం చేయించుకోవడానికి కూడా సరైన ఆర్థిక స్తోమత లేని బాపట్ల మండలం మరుప్రోలు వారి పాలెం కు చెందిన కిడ్నీ బాధితుడు విజయ్ కు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రూ 5000 ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి బత్తుల సురేష్ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ కుటుంబ పోషణకు కూడా భారంగా మారిన మహేష్ కు దాతలు ముందుకు వచ్చి మెరుగైన వైద్యం చేయించుకోవడం కోసం ఆర్థిక సహాయం అందించాలన్నారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్న బాధితుడికి ప్రభుత్వం కార్పొరేట్ వైద్యశాలలో మెరుగైన వైద్యం అందించడంతో పాటు అతని కుటుంబ పోషణకు కావాల్సిన సదుపాయాలను ప్రభుత్వం కల్పించాలన్నారు. తమ వంతుగా తమ సభ్యుల సహాయ సహకారాలతో కొంత ఆర్థిక సహాయం అందించామని ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి బాధితులని ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, కోశాధికారి జోగి సువర్ణరాజు, మద్దిబోయిన గోపి, బండ్రెడ్డి అంకమ్మరావు, షేక్ సుభాని, రెయిన్ బో చంద్రశేఖర్, బొగ్గవరపు శివ, రాజా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్ టెండర్లలో 25% కోట ఇవ్వాల్సిందే

మూల శ్రీనివాస్ గౌడ్ బుగ్గారం మండల గౌడ్ సంఘం అధ్యక్షులు



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం లో గౌడ సంఘం మండల అధ్యక్షులు మూల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది మూల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గౌడల కు మద్యం షాపులలో 25% శాతం రిజర్వేషన్ ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చి మేనిఫెస్టో లో పెట్టి ఇప్పుడు పాత వాటినే కొనసాగించడం గౌడ జాతిని మోసాగించడమే అవుతుందని ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే 25% రిజర్వేషన్ ఇవ్వాలని బుగ్గారం మండలం గౌడ సంఘం అధ్యక్షులు మూల శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమం లో తెరాస పట్టణ అధ్యక్షులు పొన్నం సతయ్య గౌడ్ తెరాస మండల ఉప అధ్యక్షులు బిసగోని తిరుపతి గౌడ్ గౌడ సంగము ఉపాధ్యక్షులు ముంజల కొమురేల్లి గౌడ్ మాజీ వార్డు సభ్యులు పొన్నం శంకర్ గౌడ్ నవీన్ గౌడ్ చింటూ గౌడ్

## పిచ్చి కుక్కలను ప్రభుత్వం నియంత్రించాలి

సిపిఎం నాయకులు ప్రజా సంఘాలు డిమాండ్.



**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లాలో రోజు రోజుకు మున్సిపల్ పట్టణాలలో, గ్రామాలలో పిచ్చికుక్కల బెడద పెరుగుతున్నది. స్కూల్ విద్యార్థులు, మహిళలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో వందలాదిమంది కుక్కకాటుకు గురయ్యారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని పిచ్చి కుక్కలను ప్రత్యేక కేంద్రాల కు తరలించాలని, కుక్క కాటుకు ప్రభుత్వ ఆసుపత్రులలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పిఎస్సీలలో మందులు ఏర్పాటు చేయాలని, సిపిఎం, కేవీపీస్, రైతు ప్రజా సంఘాలుగా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం. వికారాబాద్ జిల్లాలో పరిగి ఏరియాలో గతంలో 280 పైగా, వికారాబాద్ లో 100, తాండూర్ లో 153, కొడంగల్ లో 100కు పైగ కుక్క కాటుకు గురైనారు. జిల్లాలో రోజు రోజుకు పిచ్చి కుక్కల బెడద పెరుగుతున్నది. కుక్క కాటుకు గురైన పరిస్థితి అనేక%శీ% ఉన్నవి. జిల్లాలో అనేక ప్రభుత్వ ఆసుపత్రి లలో మందులు అందుబాటులో లేవు. ప్రభుత్వం అందుకు చర్యలు చేపట్టాలి. గ్రామ సింహాలను పిచ్చి కుక్కలను ప్రభుత్వం నియంత్రించాలి. స్పీకర్, జిల్లా కలెక్టర్ అందుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాట్లుకు చేయలుచేపట్టాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, కేవీపీస్, జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్, రైతు సంఘాల నాయకులు లాలయ్య ప్రవీణ్ కుమార్, కుమార్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# యాదవులకు ప్రాధాన్యత కల్పించాలి



- జనాభా దామాషా ప్రకారంగా యాదవులకు ప్రాధాన్యత కల్పించాలి
- అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జగిత్యాల జిల్లాలో జనాభా దామాషా ప్రకారం గా అన్ని రాజకీయ పార్టీలు యాదవులకు ప్రాధాన్యత కల్పించాలని అఖిల భారత యాదవ మహాసభ పలుమారు మల్లేష్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండల యాదవ మహాసభ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలుమారు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో 5 ఎకరాల నుండి 25 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి గొర్రెల కాపరుల సహకార సంఘాలకు కేటాయించాలని, గొర్రెల కాపరులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యాదవ సంఘం పేరిట ఎలాంటి సభ్యత్వ రుసుములు చెల్లించనవసరం లేదని, ఎవరైనా సభ్యత్వ రుసుముల పేరిట సమావేశాలు ఏర్పాటు చేస్తే అప్రమత్తంగా ఉండాలని యాదవులకు సూచించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో యాదవ సంఘ భవనం, యాదవ విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యం కోసం ప్రభుత్వానికి అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో విన్నవించామని, త్వరలోనే కేటాయింపులు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం యాదవ్, ఎరవేణి లక్ష్మణ్ యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి బైరి మల్లేశం యాదవ్, జగిత్యాల రూరల్ మండల అధ్యక్షుడు గడ్డి మల్లేశం యాదవ్, బొద్దుల పోచమల్లు యాదవ్, సబ్బినేని చిన్న కొమురయ్య యాదవ్, గడ్డి శేఖర్ యాదవ్, బొమ్మెనవేణి నవీన్ యాదవ్, గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెగడ్డ గ్రామస్తులకు న్యాయం చేయాలి

- ఏఐకేఎంస్ నేతల డిమాండ్.....
- దేవాదాయ శాఖ అధికారులు గ్రామాన్ని ఖాళీ చేయాలని గ్రామస్తులకు నోటీసులు జారీ చేయడం తగదు
- పల్లె గడ్డ గ్రామాన్ని సందర్శించిన రైతు సంఘం ప్రతినిధుల బృందం
- సాగు చేసుకుంటున్నా రైతులకు



**నేటిసాక్షి, నారాయణపేట,ఆగస్టు 26 :** నారాయణపేట జిల్లా మరికల్ మండలం పల్లెగడ్డ గ్రామంలో ఎన్నో తరాలుగా నివాసం ఉంటున్న గ్రామస్తులకు దేవాదాయ శాఖ అధికారులు లికోర్టు నుండి నోటీసులు జారీ చేసి గ్రామాన్ని ఖాళీ చేయాలని చెప్పడం ఎంతవరకు సమంజసమని స్థానిక ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి గారు అధికార ప్రభుత్వ యంత్రాంగం స్పందించి ఇట్టి భూసమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పల్లెగడ్డ గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు పల్లె గడ్డ గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో సమావేశం అయ్యి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా రైతు సంఘం నేతలు మాట్లాడుతూ:- దేవాదాయ శాఖ భూమిలో ఇండ్లు నిర్మించుకున్నారననే కారణంతో గ్రామస్తులను ఖాళీ చేయాలని ఈ మధ్యకాలంలో 36 మందికి కోర్టు నోటీసులు పంపి గ్రామస్తులను దేవాదాయ శాఖ అధికారులు భయాందోళనలకు గురి చేస్తున్నారని ఎన్నో ఏళ్లుగా ఇక్కడ స్థిరనివాసం ఏర్పరచుకొని లక్షల రూపాయలు వెచ్చించి ఇండ్లు కట్టుకొని ప్రభుత్వ నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకొని ఎక్కడికి పోవాలని ప్రశ్నించారు? గ్రామ ప్రజలను కోర్టుల చుట్టూ తిప్పుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు దేవాదాయ శాఖ అధికారుల తీరు వల్ల మానసిక ఆందోళనకు గురై ఇద్దరు గ్రామస్తులు కూడా చనిపోవడం జరిగిందని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలనీ, ఇప్పటికైనా ప్రభుత్వ అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధులు స్పందించి తమ పూర్వీకుల కాలం నుంచి దేవాదాయశాఖ భూమిలో సాగు చేసుకుంటున్న రైతులకు భూమిపై హక్కులు కల్పించి పల్లెగడ్డ గ్రామంలో స్థిరనివాసం ఏర్పరచుకున్న ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చి న్యాయం చేయాలని సమస్యను పరిష్కరించని పక్షంలో ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నేతలు రాము వెంకటేష్ నాగరాజు దేవదాస్ గ్రామస్తులు పెద్ద హనుమంతు మురళి కృష్ణయ్య చిన్న కురుమన్న హుస్సేనప్ప తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ నెట్ నీ స్పాన్సర్ చేసిన మాజీ ఎంపీటీసీ



- వాలీబాల్ నెట్ నీ స్పాన్సర్ చేసిన మాజీ ఎంపీటీసీ దాసరి తిరుపతి

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ గ్రామానికి చెందిన యువకులు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు పాల్గొనడానికి వెళ్తున్న చిల్వకోడూరు గ్రామ వాలీబాల్ క్రీడాకారులకు మాజీ ఎంపీటీసీ దాసరి తిరుపతి గౌడ్ వాలీబాల్ క్రీడలకు సంబంధించిన టి షార్ట్ ,వాలీబాల్ మరియు వాలీబాల్ నెట్ నీ స్పాన్సర్ చేసి నేడు వారికి నేడు గొల్లపెల్లి మండల ఎస్ ఐ కృష్ణసాగర్ రెడ్డి మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో యువకులకు వాలీబాల్ కిట్ అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గుండి బుజ్జన్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క రాజయ్య పాక్స్ డైరెక్టర్ సికినికాంతం నాగయ్య నక్క కొమురయ్య ,చొప్పదండి చంద్రయ్య ఫక్రుద్దీన్ గడ్డి కొమరయ్య అల్లాడి వేణు ఏదుల గంగయ్య గుండి శేఖర్ తాండ్ర స్వామి నక్క సతీష్ తోట్ల సురేష్ భూసారపు వెంకటేష్ ముద్దం సాయికుమార్ నిజాముద్దీన్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువకులు ఇలాంటి క్రీడలలో పాల్గొనాలని ఇతర వ్యసనాలకు అలవాటు పడకూడదని వారికి సూచించారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# జగిత్యాల నుంచే జర్నలిస్టుల పోరుయాత్ర

- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య
- సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ జాప్యం తగదు
- జగిత్యాలలో టీడబ్ల్యూజేఎఫ్‌లో భారీగా చేరికలు



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తీవ్రస్థాయిలో హెచ్చరించారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినా జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. ఇక ఆలస్యం సహించం. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జన చైతన్య యాత్ర చేపడతాం. ఆ యాత్రను జగిత్యాల నుంచే ప్రారంభిస్తామ'ని ప్రకటించారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని రూబీ ఫంక్షన్ హాల్లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సర్వసభ్య సమావేశం, జర్నలిస్టుల జాయినింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

### ప్రభుత్వాల నిర్లక్ష్యంపై ధ్వజమెత్తిన సోమయ్య

ఈ సందర్భంగా మాట్లాడుతూ సోమయ్య, గత పద్ధిళుగా జర్నలిస్టుల సమస్యలపై కేవలం వాగ్దానాలు తప్ప ఏ చర్యలు తీసుకోలేదని, గత ప్రభుత్వం అయినా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని మండిపడ్డారు.'రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు అధికారపక్షాన నిలబడి పాలకులకు ఊడిగం చేస్తూ, జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయి. అందుకే జర్నలిస్టులు వాటిపై విశ్వాసం కోల్పోతున్నారు. జర్నలిస్టుల పేరుతో పదవులు పొందే వారి వల్ల రంగం దెబ్బతింటోంద'ని విమర్శించారు.

### చిన్న పత్రికలకు న్యాయం చేయాలి

చిన్న, మధ్య తరహా పత్రికలను గుర్తించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, అర్హులైన పత్రికలకు ఎంపానెల్మెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన ఆపి, వెంటనే కొత్త అక్రెడిటేషన్, హెల్త్ కార్డులు జారీ చేయాలని కోరారు.'జర్నలిస్టుల జీవన స్థితిగతులు అధ్వాన్నంగా మారుతున్నాయి. ముఖ్యంగా మండల స్థాయి విలేకరుల పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. జర్నలిస్టులు ఇక పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలి. టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతుంద'ని స్పష్టం చేశారు.

### భారీగా చేరికలు:కొత్త అధ్యక్షుడిగా ఇమ్రాన్

ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే, ఐజేయూ సంఘాల నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్‌లో చేరారు. ఈ సందర్భంగా ఐజేయూ నేషనల్ కౌన్సిల్ మెంబర్ మహ్మద్ ఇమ్రాన్, కోటగిరి దశరథం, గుండెటి రాజు తదితరులను మామిడి సోమయ్య ఫెడరేషన్‌లోకి ఆహ్వానించారు.తరువాత జరిగిన ఎన్నికల్లో మహ్మద్ ఇమ్రాన్ (ఆంధ్రప్రభ జిల్లా బ్యూరో)ను జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటి వరకు అధ్యక్షుడిగా ఉన్న ద్యావర సంజీవరాజు స్వచ్ఛందంగా రాజీనామా చేసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నుకోబడ్డారు. కోటగిరి దశరథం జిల్లా ఉపాధ్యక్షుడిగా, గుండెటి రాజు సాంస్కృతిక కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుడితాడు బాపురావుతో పాటు వందమందికి పైగా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# యూరియా లభ్యతపై రైతులకు భరోసా ఇవ్వాలి



### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కలెక్టరేట్లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలో యూరియా లభ్యత, సరిహద్దుల్లో చెక్ పోస్ట్ ల ఏర్పాటు తదితర అంశాలపై వ్యవసాయ అధికారులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో రైతులకు యూరియా లభ్యతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అందుబాటులో ఉంచే విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. గత సంవత్సరం జిల్లాలో 19764 మెట్రిక్ టన్నుల యూరియాను అందించడం జరిగిందని, ఈ సంవత్సరం కూడా ఇప్పటివరకు 19534 మెట్రిక్ టన్నుల యురియా సరఫరా చేయడం జరిగిందన్నారు. వారం రోజుల్లోగా జిల్లాకు అదనంగా 1080 మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉందని ఆయన తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు యూరియా విక్రయ కేంద్రాల వద్ద ఉంటూ క్షుణ్ణంగా పరిశీలిస్తూ రైతులకు యూరియా అందే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. నానో యూరియాను నేరుగా మొక్కలు, ఆకులపై పిచికారి చేయవచ్చు అనే విషయాన్ని రైతులకు తెలియజేస్తూ వారిని ప్రోత్సహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఇప్పటికీ జిల్లాలో 1000 లీటర్ల నానో యూరియా అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. నానో యూరియాను ఉపయోగించడం ద్వారా రైతులు సాంప్రదాయ యూరియా ఏరువులపై ఆధారపడటాన్ని తగ్గించవచ్చని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం, ఏడిఏ సందీప్ కుమార్, ఏడిలు ప్రసన్న లక్ష్మి, శంకర్ నాయక్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# పార్కులు, రోడ్లుల సమస్యలు పరిష్కరించాలి

- అధికారులతో మాట్లాడిన దేప భాస్కర్ రెడ్డి
- రామకృష్ణాపురం డివిజన్ లోని పలు కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దేప భాస్కర్ రెడ్డి ని కలిసిన కాలనీ సంక్షేమ సంఘం



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణ పురం డివిజన్ లోని పలు కాలనీ సమస్యల పరిష్కారానికై మహేశ్వరం నియోజకవర్గం దేప భాస్కర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న పార్కు, రోడ్ల సమస్యల పరిష్కారానికై సహకరించిన తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.వెంటనే క్షేత్ర స్థాయిలో సమస్యను పరిశీలించి పరిష్కార దిశగా తగిన చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది మీరు తలపెట్టే ఏ కార్యమైనా విఘ్నాలు లేకుండా చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రజలందరికీ వినాయక చతుర్థి శుభాకాంక్షలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి రామకృష్ణ పురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పున్న గణేష్ నేత ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత, బొడ్డుపల్లి మహేందర్, భరద్వాజ్, రామారావు, సాయి, శ్యాంసుందర్, పెద్దవూర సైదులు,దుర్గాప్రసాద్, శ్రీనివాస్,విజయలక్ష్మి, సుజాత రెడ్డి, జగిని ఉమా మరియు తదితరులు పాల్గొన్నారు..

# వికారాబాద్ జిల్లా కేంద్రం లో న్యాయవాదుల నిరసన




**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కోర్టులో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. నిన్న కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఈసి సభ్యుడు న్యాయవాది తన్నీరు శ్రీకాంత్‌పై కొంతమంది దుండగులు దాడి చేసిన ఘటనకు నిరసనగా, మంగళవారం వికారాబాద్ జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బస్వరాజ్ పటేల్ మాట్లాడుతూ, "రోజురోజుకు న్యాయవాదులపై దాడులు పెరుగుతున్నాయి. న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం అవసరం అత్యవసరం అయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. న్యాయవాదులంతా కలసికట్టుగా రక్షణ చట్టం కోసం ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి పోలీస్ వెంకట్ రెడ్డి, న్యాయవాదులు కామల్ రెడ్డి, లవకుమార్, గోవర్ధనరెడ్డి, గోపాలరెడ్డి, యాదవ్ రెడ్డి, సంపూర్ణనంద్, శంకరయ్య, మాధవ్ రెడ్డి, శుక్లవర్ధన్ రెడ్డి, మొహద్ రఫీ, అశోక్ కుమార్, శుభప్రద్ పటేల్, ఆనంద్ గౌడ్, గోపాల్, రాజశేఖర్,మల్లేష్, నరహరి, మహిపాల్, మోహన్ రాజు, బాలయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# వీరపూర్ గ్రామములో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన



**నేటి సాక్షి, బెజ్జంకి:** మండలంలోని వీరపూర్ గ్రామములో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజి ఎంపీపీ ఒగ్గు దామోదర్ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి తో కలిసి నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదవాడి సొంత ఇంటి కలను నెరవేర్చాలని సంకల్పంతో ఈ పథకాన్ని రూపుదిద్దడం జరిగిందన్నారు. అందుకు పైలట్ ప్రాజెక్ట్ కింద బెజ్జంకి మండలంలోని వీరపూర్ గ్రామానికి 79 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందనీ, అలాగే బెజ్జంకి మండలం మొత్తం 502 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అందులో దాదాపు 400 ఇండ్ల వరకు వివిధ స్టేజీల్లో నిర్మాణలు పూర్తయిన వారికి బేస్మెంట్ లెవెల్ బిల్లు మొదటిసారి లక్ష రూపాయలు వారికి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, బిసి సెల్ అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్రావుల సందీప్, బైరా సంతోష్, వీరాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి, మాజీ సర్పంచ్ గన్నమనేని బాల సుధీర్రావు,మిట్టపల్లి చెన్నారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,చిలుముల దేవదాస్,సంపత్ రెడ్డి,ముంజ శ్రీనివాస్,రాహుల్,చుక్క హరీష్,శంకర్, అంజయ్య, రాజు,సంపత్, గండ్ల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎయిడ్స్ దిశ కార్యక్రమం




**నేటి సాక్షి వికారాబాద్:** డిస్టిక్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ ఐ వి ఎయిడ్స్ (దిశ) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వికారాబాద్ ఆధ్వర్యంలో హై స్కూల్ విద్యార్థులకు జిల్లా స్థాయి క్విజ్ పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలంపల్లి లో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి- డాక్టర్ లలితా దేవి విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన వారిని రాష్ట్రస్థాయిలో క్విజ్ పోటీలకు పంపించడం జరుగుతుంది. ఈ క్విజ్ లో విజేతలుగా నిలిచిన వారిని మరియు మిగతా విద్యార్థులను ఉద్దేశిస్తూ డిఎంహెచ్ఓ, హెచ్ఐవి పై అవగాహన పెంచుకోవడంతో పాటు మిగతా వారికి కూడా తెలియజేయాలని చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు మిగతా విషయాలలో కూడా ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ- డాక్టర్ రవీంద్ర యాదవ్ , డెమో - శ్రీనివాస్, ఆలంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవయ్య, దిశ సిపిఎం నరేందర్ , సిఎస్ఓ రమేష్, ఐ సి టి సి కౌన్సిలర్ రత్నాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం మట్టి వినాయాకులనే పూజిద్దాం

### నిఖిల కన్స్ట్రక్షన్స్ యాజమాన్యం శ్రీనివాస్ చౌదరి



**నేటి సాక్షి ప్రతినిధి ( సుధాకర్ గౌడ్ ముదిలి ) శంకర్పల్లి న్యూస్ :** పర్యావరణాన్ని కాపాడేందుకు అందరం మట్టి వినాయకులను పూజిద్దామని మోకిలకు చెందిన నిఖిల కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ యాజమాన్యం వారు శ్రీనివాస్ చౌదరి, మహేష్ రెడ్డి అన్నారు. మంగళవారం శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ పాఠశాలలో విద్యార్థులకు మట్టి వినాయకులను ఎన్ సిడి యాజమాన్యం పంపిణీ చేశారు. రసాయనాలతో కూడిన విగ్రహాలు పర్యావరణానికి హాని కల్గిస్తాయన్నారు. సహజ సిద్ధమైన మట్టితో కూడిన విగ్రహాలను పూజిద్దామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జీవనజ్యోతి, శ్రీనివాస్ చౌదరి, మహేష్, కృష్ణయ్య, రఘునందన్ రెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్, మల్లేశం, యాదయ్య, జగదాంబ, శ్రీను, జంగయ్య, రాధా, ఇందిరాబా బాయ్, స్వప్న ఉన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## వినాయక చవితి శుభాకాంక్షలు

**కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగ సందర్భంగా.. నియోజకవర్గం ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ... ఎలాంటి పూజా కార్యక్రమాలు మొదలుపెట్టిన ఆ యొక్క గణనాథుని ఆశీస్సులు మొట్టమొదటిగా తీసుకొని కార్యక్రమాలు మొదలు పెట్టుకుంటాం కాబట్టి అలాగే ప్రతి ఒక్కరు కూడా మట్టి వినాయకులను పెట్టవలసిందిగా కోరారు.. పర్యావరణం కాపాడడం మన అందరి బాధ్యత అని తెలియజేస్తూ.. ఆ గణనాథుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరి పైన ఉండాలని సమతా ప్రకాష్ తెలియజేశారు

## జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి ఆదేశాల తో.**



**నేటి సాక్షి వికారాబాద్ :** జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్ కొత్తగడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని సుభాష్ నగర్ ప్రాంతంలో డెంగ్యూ అనుమానిత పాజిటివ్ కేస్ ని ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రవీందర్ యాదవ్ సందర్శించారు . వైద్యాధికారి, అసిస్టెంట్ మలేరియా అధికారి , ప్రాంత క్షేత్రస్థాయి సిబ్బంది డెంగ్యూ అనుమానిత కేసు ఉన్న ఇంటి పరిసరాలలో దోమలు లార్వాల నివారణ మందులను చల్లడం జరిగింది. చుట్టూ ఉన్న100 ఇండ్లను సందర్శించి డెంగీ పై అవగాహన కల్పించారు . దీనిలో భాగంగా ప్రతి ఇంటి లో టెమీ పాస్ కెమికల్ తో లార్వా నియంత్రణ చర్యలు చేయడమైనది. అదేవిధంగా పైరిత్రం స్ప్రే చేయడమైనది. ప్రజలందరూ కూడా దోమలను నియంత్రించే చర్యలలో భాగంగా వారి ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు పెరగకుండా నీటి నిల్వ ప్రాంతాలు లేకుండా చూసుకోవాలని, ఇంటిపై ఉన్న ట్యాంకులకు మూతలు ఉండే విధంగా చూసుకోవాలని, ఇంటి పరిసరాలలో పాత టైర్లు, పూల కుండీలలో నీరు నిల్వ ఉండడం, తాగి పాడవేసిన కొబ్బరి బొండాలు,ఏ విధంగానైనా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఉదయం,సాయంకాలం వేళ దోమలు ఇంట్లోకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమ కాటు నుండి రక్షణ కొరకు దోమతెరలు వాడాలని అవగాహన కల్పించడం జరిగింది.సుభాష్ నగర్ , గంగారం,రాజీవ్ గృహకల్ప ,ఏం ఐ జి కాలనీ నందు ప్రతిరోజు డ్రైడే నిర్వహించాలని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీంద్ర యాదవ్ సిబ్బందికి సూచించడం జరిగింది.

## మట్టి గణపతులనే పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడదాం.

**వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్.**



**నేటి సాక్షి వికారాబాద్ :** మట్టి వినాయకులను పూజిస్తూ పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత అని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగులపల్లి మంజుల రమేష్ అన్నారు.మంగళవారం వికారాబాద్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని రామ్ మందిరం దగ్గర ఏర్పాటు చేసిన గణపతి మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి మంజుల రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంజుల రమేష్ మాట్లాడుతూ.. పూర్వం మన పెద్దలు మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలనే పూజించే వారని గుర్తు చేశారు. కానీ ఈమధ్య కెమికల్స్ తో తయారు చేసిన రంగు విగ్రహాలను నిమజ్జనం చేయడం కారణంగా జల కాలుష్యం ఏర్పడుతుందని అన్నారు. కావున వికారాబాద్ పట్టణ ప్రజలు బాధ్యతగా ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలని పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాలే లక్ష్మణ్ గుప్తా, కార్యదర్శి యాష్కి సునీల్, వైస్ ప్రెసిడెంట్ రఘునందన్, కోశాధికారి దోమ శ్రీకాంత్, అదనపు కార్యదర్శి మ్యాడమ్ వేణుగోపాల్, మహిళా సంఘం అధ్యక్షురాలు మ్యాడమ్ లక్ష్మి, కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, పెండ్యాల రవికుమార్, చింతలూరు శ్రీనివాస్, సతీష్, విక్రమ్, బాదం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ స్ప్రేయింగ్ అవగాహన కార్యక్రమం

- **నేదునూరు గ్రామంలో..డ్రోన్ తో నానో ఎరువుల పిచికారీ చేయడం జరిగింది**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం కందకూరు మండలం, నేదునూరు గ్రామంలో డ్రోన్ స్ప్రేయింగ్ అవగాహన కార్యక్రమం తో పాటు డ్రోన్ తో నానో ఎరువుల పిచికారీ చేయడం జరిగింది కార్యక్రమం కందుకూరు మండలం వ్యవసాయ అధికారిని వై. లావణ్య మరియు సీఆర్ఐడిఏ (సెంట్రల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్), కేవీకే రంగారెడ్డి ఆద్వర్యం లో జరిగింది సంయుక్తంగా రైతులలో డ్రోన్ వినియోగంపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో నిర్వహించాయి. రైతులకు డ్రోన్ స్ప్రేయింగ్ ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ముఖ్యంగా సమానంగా ఎరువులు/పెస్టిసైడ్లు పడడం,తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణం కవర్ చేయడం,శ్రమ తగ్గడం, రసాయనాల ప్రభావం నుండి భద్రత,ఉత్పాదకత పెరుగుదల, ఖర్చులు తగ్గించడం వంటి ప్రయోజనాలు వివరించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరయ్యారు:డా. చంద్రకాంత్ ఎం.హెచ్, హెడ్ కేవీకే , డా. ఎస్. విజయ్‌కుమార్ వ్యవసాయ ఇంజనీరింగ్) డా. టి.వి.రావు, ప్రధాన శాస్త్రవేత్త, క్రీడా డా. భార్గవి, శాస్త్రవేత్త (అగ్రానమీ) డా. గౌతమ్ వీర్ చౌహాన్, ఎస్ఎమ్ఎస్ (అగ్రానమీ) జి. రాజు, టెక్నికల్ ఆఫీసర్ వ్యవసాయ అధికారులు వై. లావణ్య , కందకూరు మండలం అదేవిధంగా యువ ప్రొఫెషనల్స్ డి. సునీత్ మరియు డి. సాయికుమార్ కూడా ఈ అవగాహన కార్యక్రమంలో సక్రియంగా పాల్గొన్నారు. మొత్తం 7 మంది రైతుల్లో 4 మంది మొక్కజొన్న పంట రైతులు, 3 మంది వరి పంట రైతుల వద్ద పిచికారీ చేయడం జరిగింది."స్థానిక రైతులు మల్లేశ్, మత్యాస్ రెడ్డి, అంజయ్య, సామ్యూల్ రెడ్డి 30 మంది రైతులు హాజరయ్యారు. తదితరులు ప్రత్యక్ష ప్రదర్శనలో పాల్గొని ప్రయోజనాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆధునిక సాంకేతికత ఆధారిత వ్యవసాయ పద్ధతులు అవలంబించడం రైతుల ఉత్పాదకత పెంచడంతో పాటు, ఖర్చులను తగ్గించడంలో కీలకమని సందేశం ఇవ్వబడింది. కార్యక్రమంలో భాగంగా వరి మరియు మక్కజొన్న పొలాలలో ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించబడింది.

# మున్సిపల్ చిల్డ్రన్స్ పార్క్‌లో యంత్రాలు ఖరాబ్



- **వెంటనే సరిచేయాలని ఎంఐఎం డిమాండ్**
- **మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం**

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణంలోని మోమిన్‌పూర్ సాయిరాం నగర్ వార్డ్ నెంబర్ 3లో గల మున్సిపల్ చిల్డ్రన్స్ పార్క్‌లో పిల్లలు ఆడుకునే యంత్రాలు అన్ని ఖరాబ్ కావడంతో చిన్నారులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ. రఫీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్‌కు వినతి పత్రం సమర్పించారు.

**చిల్డ్రన్స్ పార్క్‌పై దృష్టి పెట్టండి**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'స్కూలు వదిలేసిన అనంతరం పిల్లలు మానసిక ఒత్తిడి నుంచి బయటపడటానికి చిల్డ్రన్స్ పార్క్‌కి వస్తారు. అయితే యంత్రాలు ఖరాబ్ కావడంతో వారు ఆటల ఆనందం పొందలేకపోతున్నారు. అలాగే పాడైన యంత్రాలతో ఆడుకోవడం ప్రమాదకరం. అందువల్ల వెంటనే వాటిని మరమ్మత్తు చేయాలి లేదా కొత్త యంత్రాలను అమర్చాల'ని కోరారు. అదేవిధంగా పార్క్‌లో పరిశుభ్రత, సానిటేషన్ మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

**వీధి కుక్కల సమస్యపై ఆవేదన**

పట్టణంలోని అన్ని వార్డులలో వీధి కుక్కలు అధికంగా తిరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రఫీ పేర్కొన్నారు.రాత్రివేళల్లో ఇంటి నుండి బయటకు రావాలంటే భయపడే స్థితి ఏర్పడిందని, స్కూలు సమయాల్లో వందలాది విద్యార్థులు వీధి కుక్కల కాటుకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే వాటిని నివారించడానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు.ఈ రెండు అంశాలపై మున్సిపల్ కమిషనర్ రవీందర్ సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నాయకులు మొహమ్మద్ అబ్దుల్ రఫీ, అబ్దుల్ వాజిద్, అబ్దుల్ రహీం, ఎం.డి. నిజాముద్దీన్, ఎం.డి. కలీం, కె. సురేష్, మహమ్మద్ ముజాహిద్ ఖాన్, అబ్దుల్ హఫీజ్ ఖురేషి, మొహమ్మద్ సల్మాన్, మున్నా భాయ్, మహమ్మద్ నాహీద్, మహమ్మద్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి

- **విద్యా భారతి విజ్ఞాన కేంద్ర పాఠశాలను సందర్శించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు శ్రీరాములు అందెల**
- **విలువలతో కూడిన విద్యాలయాలుగా సరస్వతి శిశు మందిరాలు - కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ లోని విద్యా భారతి విజ్ఞాన కేంద్ర సరస్వతి శిశు మందిర్ విద్యాపీఠాన్ని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భావిభారత పౌరులకు విద్యతో పాటు.. సమగ్రవికాసాన్ని బోధించే పాఠశాలలు శ్రీ సరస్వతీ శిశు మందిరాలు అని...కేవలం చదువుకే పరిమితం కాకుండా.. ఒక వ్యక్తిగా సమాజంలో మనుగడ సాధించేందుకు అవసరమైన జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని బోధిస్తున్నాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు వీర కర్ణ రెడ్డి, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, బిజెపి నాయకులు ఏనుగు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రాంరెడ్డి, భాస్కర్ రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, కుండే వెంకటేష్, తోట అరేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోరతపై బిఆర్ఎస్ కార్యకర్తల ధర్నా



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలో యూరియా కోరతపై రైతులకు బి ఆర్ ఎస్ పార్టీ మద్దతు తెలుపుతూ నిరసన చెపట్టడం జరిగింది.తెలంగాణ రైతన్నలు చాలీచాలని నీళ్లతో ఎలాగో కష్టపడి పొలం నాట్లు వేసుకున్న ఈ తరుణంలో యూరియా అందక పొలాలు వీడి యూరియా దుకాణాల్లో పొద్దంతా ఉండి సొమ్మసిల్లి సరిపోయేంత యూరియా దొరకక నానా ఇబ్బందులు పడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్దానికి సిద్ధమై మంగళవారం రోజున అన్నదాతలంతా బుగ్గారం మండలం చౌరస్తా వద్ద నిరసన తెలియజేస్తున్న ధానికి మద్దతుగా బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గాలిపెల్లి.మహేష్ అధ్వర్యంలో మండల భారాస పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అంతా వచ్చి దేశానికి అన్నం పెట్టే రైతన్న దీన అవస్థతో చేస్తున్న నిరసనకు పూర్తి మద్దతును తెలుపుదాం అన్నదాత వెంటే ఉందాం రైతును రాజును చేద్దాం అన్న మన కేసీఆర్ ఆచరణను కొనసాగిద్దాం. ఈశ్వర్ భాటన పయనిద్దాం అని కినియాడారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నడ్డివిరుస్తు యూరియా కొరత పెట్టి ,క్యూలైన్లలో నిలబెట్టి అవమాన పరిస్థితే ఊరుకునేదిలేదనీ,కలెక్టరెట్లను ముట్టడించడం ఉంటుంధని బుగ్గార%శీ% బి ఆర్ ఎస్ మండల పార్టీ ద్వారా హెచ్చరించడం జరిగింది అనంతరం బుగ్గారం మండల తాహాషిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కలిసి రైతులకు సరిపడా యూరియా అందించే విధంగా చౌరవ తీసుకోవాలని విన్నవించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# దేవరకద్రకి యూరియాను అధికంగా కేటాయించాలి

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి
- పాలమూరులో యూరియా పంపిణీకి సంబంధించి సమీక్ష సమావేశం



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 26 :** మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధికారులతో యూరియా పంపిణీకి సంబంధించి రాష్ట్ర ఎక్సైజ్ , సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో సహచర ఎమ్మెల్యేలతో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన మహబూబ్ నగర్ జిల్లాలో అత్యధికంగా దేవరకద్ర నియోజకవర్గంలో వరి సాగు అవుతుందని, దేవరకద్ర నియోజకవర్గానికి యూరియాను అదనంగా కేటాయించాలని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ..యూరియా కొరతకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ అసమర్థతే కారణమని అన్నారు. తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా యూరియా కొరత నెలకొందని, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ వంటి బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనూ యూరియా కొరత ఉందని, అక్కడ కూడా రైతులు ఆందోళన చేస్తున్నారని అన్నారు. యూరియా కొరతకు కారణమైన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన బిఆర్ఎస్ నాయకులు కేసులకు భయపడి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా, కాంగ్రెస్ ను దోషిగా చూపించే ప్రయత్నం చేస్తే ప్రజలు నమ్మరని బిఆర్ఎస్ నాయకుల తీరుపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర రెడ్డి , ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు పర్నికా రెడ్డి , కసిరెడ్డి నారాయణ రెడ్డి , రాజేష్ రెడ్డి , మేఘా రెడ్డి , డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మదర్ థెరిసా 115 వ జయంతి వేడుకలు



- సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ ఆధ్వర్యంలో.

**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా కేంద్రం లో నీ సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మదర్ థెరిసాను ప్రపంచం మొత్తం విశ్వమాత గా భావిస్తారని సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ ఉషారాణి అన్నారు. మంగళవారం నాడు దీనుల దేవత ప్రేమకు ప్రతిరూపమైన నోబెల్ బహుమతి గ్రహీత మదర్ థెరిసా 115 వ జన్మదిన వేడుకలను సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల పాఠశాల యాజమాన్యం సమక్షంలో మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి మాట్లాడుతూ శాంతి,సహనం, ప్రేమకు ప్రతిరూపం మదర్ థెరిసా అని ఉషారాణి అన్నారు. మదర్ థెరిసా దీనుల పాలిట దేవతగా నిలిచారని ఉషారాణి మదర్ థెరిసాను కొనియాడారు. జాతి, వైశ్యామ్యాలు లేకుండా దీనులకు అండగా నిలిచిన మాతృమూర్తి అని ఆమె అన్నారు. మానవసేవే మాధవ సేవ అని , సాటివారికి సహాయపడి మానవత్వం కలవారుగా నిరూపించుకున్న వారే మహనీయులవుతారని ఆమె అన్నారు. అలాంటి మహనీయుల జాబితాలలో ఒక గొప్ప స్థానాన్ని సంపాదించుకున్న వ్యక్తి మదర్ థెరిసా అన్నారు. అభాగ్యుల సేవే తన లక్ష్యమని, దీనులకు సేవ చేయాలని తన సొంత నేలను వదిలి వచ్చిందని మదర్ థెరిసా ను కొనియాడారు. కాటన్ చీర కట్టి భారతీయ పౌరసత్వం స్వీకరించి మురికి వాడలో ప్రవేశించి మోతీ జిల్ లో ఒక పాఠశాలను స్థాపించిందని ఉషారాణి తెలిపారు. నిరాశ్రయులు, కుంటివారు, కుష్టివారు, ప్రేమించబడని వారు, సమాజం నిరాకరించబడిన వారు, భారమైన వారు మొదలైన వారిందరిని జాగ్రత్తగా చూసుకోవడమే ఆమె కర్తవ్యం గా భావించిందని ఉషారాణి తెలిపారు. నేటి సమాజం మదర్ థెరిసా నుండి సేవా దృక్పథం అలవర్చుకొని ముందుకు సాగాలని, అంతేకానీ ప్రచారాలు, ప్రశంసల కోసం చేసే పనులను పుణ్య కార్యాలు అనిపించుకోవాలని ఉషారాణి అన్నారు. ఏ చిన్న సేవ అయినా నిస్వార్థంగా చేయడం చాలా ముఖ్యమని ఉషారాణి తెలిపారు. నేడు మదర్ థెరిసా జన్మదిన సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు మదర్ థెరిసాలా చక్కగా తయారై చూపరులను ఆకట్టుకున్నారు. అంతేకాక మదర్ థెరిసా చేసిన సేవలను విద్యార్థినిలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నేటి సమాజం నిస్వార్థం లేని సేవతో ముందుకు సాగాలని విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపా ధ్యాయులు, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు

# మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

### గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి : ఎమ్మెల్యే బిఎల్ఆర్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద పురపాలక సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పట్టణ ప్రజలకు, మహిళలకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ, దేశ నలుమూలల ఆది దేవుడిగా కొలుచుకునే గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో, శాంతి యుతంగా ప్రజలు నిర్వహించుకోవాలని అన్నారు. ప్రతిఒక్కరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని, పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని కోరుకుంటున్నానని అన్నారు. విగ్రహం ఎంత చిన్నగా ఉన్న వేడుక ఉత్సవం ఘనంగా ఉండాలని అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని కులాలు, మతాలు, పార్టీల ప్రజలను కలుపుకొని ఒక కమిటీగా ఏర్పాటు చేసి నియోజకవర్గ వ్యాప్తంగాస్ మట్టి విగ్రహాల వినియోగం పెంచేందుకు పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించడమే నిజమైన అభివృద్ధి

- ఎమ్మెల్యే బిఎల్ఆర్
- కేజీవిబి నూతన భవనం ప్రారంభించిన ప్రజాప్రతినిధులు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండల కేంద్రంలో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, మరియు జూనియర్ కళాశాల అదనపు భవన సముదాయమును మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూస్ మన తెలంగాణ ప్రభుత్వం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అందులో భాగంగానే గురుకులాలలో కాస్మొటిక్ ఛార్జీలు మెస్ చార్జీలు పెంచారని అన్నారు. అలాగే రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ తీసుకొని వస్తున్నారని అన్నారు. అదే విధంగా మన మిర్యాలగూడ నియోజకవర్గంలో కూడా ప్రతీ పేద విద్యార్థికి మెరుగైన విద్యను అందించే లక్ష్యంగా సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ప్రభుత్వ గురుకులాలకు పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి కూడా తెలియజేశామని అన్నారు. ప్రతీ ఒక్కరికి నాణ్యమైన విద్యలు అందించడమే నిజమైన అభివృద్ధి అని అన్నారు. ఒక విద్యార్థి చదువుకొని అభివృద్ధి చెందితే ఒక వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని, ప్రతీ విద్యార్థి మంచిగా చదువుకొని మన మిర్యాలగూడ కి మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, దామరచర్ల తహశీల్దార్, ఎంపిడిఓ, ఎంఇఓ బాలాజీ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్కైలాబ్ నాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, టీచర్స్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# టి.ఎల్.ఎమ్ మేళా విజేతలు వీరే



**నేటి సాక్షి,దేవరకద్ర ఆగస్టు 26 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం మండల స్థాయి ఎఫ్ ఎల్ ఎన్ టి ఎల్ ఎం మేళ విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా అలాగే ఏఎంవో దుంకుడు శ్రీనివాస్, ఎం పి ఓ బలరాం, తహశీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాస్ రావు, స్కూల్ కాంప్లెక్స్ బాలికల పాఠశాల హెచ్ఎం నాగేంద్రమ్మ , స్కూల్ కాంప్లెక్స్ కోయిల్ సాగర్ హెచ్ఎం రమేష్, మండలంలో ఉన్నటువంటి ప్రాథమిక మరియు ప్రాథమి కోన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన120 మెటీరి యల్స్ ను టిఎల్ఎం స్టాల్స్ ను వారు తిలకించి అభినందించారు. ఇందులో ప్రతి సబ్జెక్టులో ఉత్తమ మైన టి.ఎల్.ఎమ్ ప్రదర్శించిన వారినీ న్యాయ నిర్ణేతలు సెలెక్ట్ చేయడం జరిగింది. వీరికి ప్రథమ,ద్వితీయ మరియు తృతీయ బహుమతులను ప్రధానం చేస్తూ ఎంఈఓ, కాంప్లెక్స్ హెచ్ఎంలు సన్మానం చేయడం జరిగింది. తెలుగు సబ్జెక్టులో మొదటి బహుమతి టి. విజయలక్ష్మి యుపిఎస్ జీనుగురాల, 2వ బహుమతి మాలతి పిఎస్ కోయిల్ సాగర్ , ఇంగ్లీష్ సబ్జెక్టులో మొదటి బహుమతి నోమేశ్వర్ రెడ్డి పిఎస్ నార్లోని కుంట, 2వ బహుమతి డి.కవిత యుపిఎస్ పెద్ద రాజమూర్, గణిత సబ్జెక్టులో మొదటి బహుమతి డి. కవిత యుపిఎస్ పెద్ద రాజమూర్, 2వ బహుమతి ఆఫ్రిన్ యుపిఎస్ గుడిబండ, 3వ బహుమతి ఇక్బాల్ యుపిఎస్ ఉర్దూ మీడియం దేవరకద్ర, పరిసరాల విజ్ఞానంలో మొదటి బహుమతి స్వరూప యుపిఎస్ గుడిబండ, 2వ బహుమతి అర్శియా యుపిఎస్ నాగారం 3వ బహుమతి భాగ్యలక్ష్మి పిఎస్ చిన్న రాజమూర్ . ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు బుచ్చారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సుధాకర్ రెడ్డి,డి.కృష్ణ, శంకర్ నాయక్, వేణుగోపాల,డి.అజయ్,సృజన, రఘు వర్ధన్ రెడ్డి , శ్రీకాంత్, పవన్ కుమార్,భీంపల్లి శ్రీకాంత్, నాగరాజు, గోపి శంకర్ ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను అందజేసిన మహేశ్వరం డిసిపి సునీతరెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో.. మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి కార్యక్రమంలో పాల్గొని మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరిగింది అనంతరం డిసిపి సునీత రెడ్డికి మట్టి వినాయకుడిని మహేశ్వరం నాయకులు అందజేసి మహేశ్వరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని నాయకులు మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి ని కోరారు అలాగే... మహేశ్వరం సిఐ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని.. మాట్లాడుతూ మహేశ్వరం మండల కేంద్రంలో.. అన్ని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది నాయకులు అందరూ కలిసి డిసిపి సునీత రెడ్డికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు

# మానవత్వం చాటుకున్న యువ డాక్టర్ మనోజ్



**నేటి సాక్షి (రీపోటర్ హుజురాబాద్ నియోజకవర్గం :** జమ్మికుంట పురపాలక సంఘం పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన యువర్ డాక్టర్ పొనగంటి మనోజ్ తన మనవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే చిట్యాల మండలం నవాబుపేట గ్రామము మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని ఢీకొని ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. పెద్ద కోమటిపల్లి గ్రామానికి చెందిన గడ్డం వంశీ (24) పెద్ద కోమటిపల్లి నుండి చిట్యాల వైపుకు వస్తుండగా బంగ్లా పల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలు అంకుస్, సలీమా, బంగ్లా పల్లి కి వెళ్తుండగా నవాబుపేట గ్రామం మూలమలుపు వద్ద రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఇరువురికి గాయాలవగా చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ సర్జన్ డాక్టర్ పొనగంటి మనోజ్ విధులు ముగించుకొని జమ్మికుంటకు వస్తుండగా, గాయాలైన క్షతగాస్తులను చూసి వెంటనే నవాబ్ పేట గ్రామానికి చెందిన కాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి తన కారులో చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలు అవడంతో ఎంజీఎం ఆస్పత్రికి తన కారులో తీసుకెళ్లి మనోజ్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. విషయం తెలుసుకున్న చిట్యాల ఎస్ఐ శ్రావణ్ కుమార్, డాక్టర్ మనోజ్ ను అభినందించారు.